RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:119 హైదరాబాద్, మంగళవారం, 5 నవంబర్ 2024 పేజీలు: 12 వెల: 1.00

## జార్ఖాండ్ అభివృద్ధికి గుదిబండ జేఎంఎం

రాంచీ: జార?ండ్ లో మెరుగైన సౌకర్యాలు, రైతుల సంక్షేమం, రాష్ట్రంలో పరిశ్రమల పటిష్టతకు కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ జేఎంఎం ప్రభుత్వం మోకాలడ్డుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధి కూడా రెట్టింపు వేగంతో దూసుకుపోతుందని చెప్పారు. గఢవాలో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, జారా?ండ్ అభివృద్ధికి జేఎంఎం ప్రభుత్వం అడ్డుపడేందుకు ప్రయత్నించినప్పటికీ రాష్ట్ర మౌలిక వసతులపై పెద్దఎత్తున కేంద్రం దృష్టిసారించినట్టు చెప్పారు.

జారా?ండ్‌కు పటిష్టమైన రోడ్ల కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ పనులు సాగుతున్నాయని మోదీ చెప్పారు. జదదీశ్‌పూర్, హల్దియా, బొకారో గ్యాస్ పైప్‌లైన్లతో రాష్ట్ర ప్రజలకు తక్కువ ధరకు గ్యాస్ అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్రాన్ని బలోపేతం చేసేందుకు కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటోదన్నారు. దేశ నూరవ స్వాతంత్ర్య దినోత్సవాల నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దాలనే సంకల్పంతో యావద్దేశం ముందుకు వెళ్తున్న తరుణంలో జారా?ండ్ ఎన్నికలు జరుగుతున్నాయని మోదీ గుర్తుచేశారు. గఢవాలో ర్యాలీ అనంతరం రాంచీకి ప్రధాని వెళ్లారు. కాగా, జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా



నవంబర్ 13, నవంబర్ 20 తేదీల్లో జరుగనున్నాయి. నవంబర్ 23న ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తారు.

జారా?ండ్‌లో యూసీసీ

మరోవైపు, జారా?ండ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బీజేపీ మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే యూసీసీని అమలు చేస్తామని, అయితే, గిరిజనులను మాత్రం చట్టపరిధిలోకి తీసుకురామని భరోసా ఇచ్చారు. పరిశ్రమలు, గనులతో నిర్వాసితులైన ప్రజలకు పునరావాసం కల్పించేందుకు డిస్‌ప్లేస్‌మెంట్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారు.

## పాదయాత్రకు సిద్ధమైన తెలంగాణ సీఎం



హైదరాబాద్, నవంబర్ 4: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పాదయాత్ర చేసేందుకు సీఎం సిద్ధమయ్యారు. ఈ నెల 8న ముఖ్యమంత్రి పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు సీఎం రేవంత్. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన షురూ కానుంది. ఈ నెల 8న కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్లనున్నారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు.అనంతరం వైటీడీఏ, జిల్లా అధికారులతో ఆలయ అభివృద్ధి పనులపై రేవంత్ సమీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు సీఎం రేవంత్ మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్ర చేయనున్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయనున్నారు సీఎం. తరువాత మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యవేక్షించనున్నారు.కాగా.. ఇటీవల మూసీకి సంబంధించి బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేయడం, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్ కూడా చేశారు. అయితే ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మూసీ ప్రక్షాళనే తప్పు అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆందోళనను సీఎం తప్పుబట్టారు. మూసీ సుందరీకరణపై సూచనలు ఇవ్వాలని.. అంతేకానీ ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మూసీ మురికిలో ఉండేందుకు ప్రజలెవరూ సుముఖంగా లేరన్నారు. అక్కడనున్న వారికి న్యాయం చేసేందుకు సూచనలు ఏమన్నా ఇవ్వాలని.. అంతే కానీ ఆందోళనలు చేయడం తగదన్నారు. ప్రజలంతా మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాడపల్లి నుంచి తాను చేస్తున్న పాదయాత్రకు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకుందామని సవాల్ విసిరారు. అనట్లుగానే ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సిద్ధమయ్యారు సీఎం రేవంత్.

సీఎంను కలిసిన కృష్ణయ్య

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య కలిశారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య,ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫిషర్ మెన్ కమిషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, బీసీ సంఘం నేతలు.. ముఖ్యమంత్రిని కలిశారు. డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం నేతలు. హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం నేతలు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వ ఆదాయం పెంచాలి: డిప్యూటీ సీఎం భట్టి

%హైదరాబాద్: ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టిపెట్టాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. జాయింట్ వెంచర్లలో వివాదాలు పరిష్కరించి ఆదాయం పెంచాలన్నారు. దీని కోసం ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. డిప్యూటీ సీఎం అధ్యక్షతన ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం సమావేశమైంది. మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్థిక, పురపాలక, రెవెన్యూ, పరిశ్రమలు, గృహనిర్మాణ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన పురపాలక, గృహనిర్మాణ, న్యాయశాఖల కార్యదర్శులతో కమిటీ ఏర్పాటు చేయాలని భట్టి సూచించారు. సమస్యకు పరిష్కారం చూపేలా వారం రోజుల్లోగా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. తమకు ప్రోత్సాహకాలు అందిస్తే నగరం విడిచి ఔటర్ రింగ్ రోడ్డు బయటకు వెళ్తామని కాలుష్యకారక పరిశ్రమల



నిర్వాహకులు మంత్రివర్గ ఉపసంఘానికి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో.. ఈ విజ్ఞప్తులు పరిశీలించి వారు ఓఆర్ఆర్ బయట పరిశ్రమలు స్థాపించుకునేలా సహకరించి, ప్రోత్సహించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరంలో జీరో కాలుష్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## 2028లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయం: బండి సంజయ్

హైదరాబాద్: తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. యూఎస్‌కు చెందిన 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భాజపా' ఎన్ఆర్ఐ నేతలతో ఆయన దృశ్యమాధ్యమం ద్వారా సమావేశమయ్యారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రాష్ట్రంలో సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందన్నారు. దక్షిణాదికి అన్యాయం పేరుతో ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. భారాస పనైపోయిందని, ఆ పార్టీలో క్యాడర్ లేరన్నారు. ఆ పార్టీలో కొంతమంది నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలందిస్తామని, హిందూ ధర్మం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కనీసం ఐదుగురు విదేశీయులను భారత్‌లో పర్యటించేలా కృషి చేయాలని ఎన్నారైలకు ఆయన సూచించారు. దేశాభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్టు దుర్మార్గం

రాష్ట్రంలో మాజీ సర్పంచ్‌ల అరెస్టు దుర్మార్గమని బండి



సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు అప్పుల పాలవడానికి కారకులు భారాస, కాంగ్రెస్ పార్టీలేనన్నారు. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్.. మాట తప్పిందని విమర్శించారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని విన్నవించినా చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూస్తారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్, భారాస పార్టీలకు మాజీ సర్పంచ్ కుటుంబాల ఉసురు తగులుతుందన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మహారాష్ట్ర ఎన్నికల వేళ.. డీజీపీపై ఈసీ బదిలీ వేటు..

%ముంబయి: మరికొన్ని రోజుల్లో మహారాష్ట్ర లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలోనే రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. డీజీపీ (%ణ+ూ%)పై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. గత ప్రభుత్వ హయాంలో తమ ఫోన్లను ఆమె ట్యాప్ చేసి సమాచారాన్ని భాజపాకు చేరవేశారంటూ ప్రతిపక్షాలు ఈసీకి ఫిర్యాదు చేయడమే అందుకు కారణం. ఈమేరకు సంబంధిత వర్గాలు సమాచారం వెల్లడించాయి.

మహాయతి కూటమి, మహా వికాస్ అఘాడీలపై డీజీపీ రష్మీ శుక్లా పక్షపాతం వహిస్తున్నారని ప్రతిపక్షాలు తీవ్ర వ్యాఖ్యలు చేశాయి. గత ప్రభుత్వ హయాంలో నేతల ఫోన్లను ట్యాప్ చేశారని.. నేతలు ఏం చేయబోతున్నారనేది తెలుసుకొని ఆ సమాచారాన్ని ప్రస్తుత డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు చేరవేశారంటూ శివసేన (యూబీటీ) నేత సంజయ్‌రౌత్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆమెను 'భాజపా డీజీపీ'గా పేర్కొన్నారు. ఆమె కాషాయ పార్టీతో కలిసి పనిచేస్తున్నారని.. ఇలాంటి పోలీసులు ఉంటే త్వరలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు సరిగ్గా నిర్వహించలేమని ఆరోపించారు.

ఈ విషయంపై ఎంవీఏలోని పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయి. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ప్రతిపక్షాలపై రాజకీయ హింస పెరిగిందని.. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించాయి. ఆమెను తొలగించాలని లేఖలో కోరాయి. దీనిపై




ఈసీ స్పందించింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, న్యాయంగా వ్యవహరించాలని ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ సూచించారు. తమ విధులను నిర్వహించడంలో పార్టీలకతీతంగా భావించేలా చూడాలన్నారు.

"జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో రసాభాస"

కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి ఫిర్యాదుల మేరకు డీజీపీని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆమె తదుపరి అర్హత కలిగిన ముగ్గురు ఐపీఎస్ అధికారుల పేర్లను పంపించాలని సీఎస్‌ను ఆదేశించినట్లు తెలుస్తోంది. కాగా.. 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో నవంబరు 20న ఓటింగ్ జరగనుంది. 23న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర డీజీపై ఈసీ బదిలీ వేటువేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## భారతీయుల భద్రతపై ఆందోళన చెందుతున్నాం: కెనడాలో ఆలయ దాడి ఘటనపై కేంద్రం

దిల్లీ: కెనడా లో మరోసారి రెచ్చిపోయిన ఖలిస్థానీలు.. అక్కడి బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకొని భక్తులపై దాడులు చేశారు. దీనిపై భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడారు.

"ఉగ్రవాదులు, వేర్పాటువాదుల హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ తరహా దాడుల నుంచి అన్ని ప్రార్థనాస్థలాలను సంరక్షించాలని మేం కెనడా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. హింసకు కారకులైన వారిని శిక్షిస్తారని మేం ఆశిస్తున్నాం. కెనడాలో మా దేశీయుల భద్రత గురించి భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతోంది. భారతీయులకు కాన్సులర్ సేవలు అందించే దౌత్యవేత్తలు ఈ తరహా బెదిరింపులకు తలొగ్గరు" అని జైస్వాల్ అన్నారు.

బ్రాంప్టన్‌లోని ఆలయ కాంప్లెక్స్‌లో కొందరు ఖలిస్థానీలు భక్తులపై దాడులు చేస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఈనేపథ్యంలో ఆలయం వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. దీనిని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్రంగా పరిగణించారు. అక్కడి ప్రజలు అన్ని మతాలను పాటించే హక్కును కాపాడతామని పేర్కొన్నారు. మరోవైపు కెనడా ఎంపీ చంద్ర ఆర్య స్పందిస్తూ కెనడాలో ఎంత తీవ్రస్థాయిలో హింసాత్మక తీవ్రవాదం



పెరిగిపోయిందో ఈ ఘటన చెబుతోందన్నారు. కెనడా హిందువులు ముందుకొచ్చి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు.

బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయం వెలుపల నిర్వహిస్తోన్న కాన్సులర్ క్యాంప్‌పై ఖలిస్థానీ మద్దతుదారులు దాడి చేయడం తీవ్ర నిరాశపరిచిందని ఒట్టావాలోని ఇండియన్ హై కమిషన్ వ్యాఖ్యానించింది. "భారత వ్యతిరేక శక్తుల దాడితో మా క్యాంపు కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. ఇలాంటి చర్యలు తీవ్ర నిరాశకు గురిచేశాయి" అని పేర్కొంది. గత కొన్ని నెలలుగా కెనడాలోని ఆలయాలపై వరుసగా దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. అక్కడి ఆలయ గోడలపై భారత వ్యతిరేక నినాదాలను రాసిన ఘటనలు చోటుచేసుకున్నాయి.

## సర్పంచ్‌లకు మార్చిలోగా బకాయిలు చెల్లిస్తాం: మంత్రి పొన్నం

హైదరాబాద్: తెలంగాణలో సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సర్పంచ్‌ల బకాయిలకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని, రాజకీయ పార్టీల ట్రాప్‌లో పడవద్దన్నారు. గాంధీభవన్‌లో మంత్రి పొన్నం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్ఠి (చిట్‌చాట్)లో మాట్లాడారు. సర్పంచులకు మార్చిలోపు బకాయిలు చెల్లిస్తామన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా భారాస నేతలు సర్పంచ్‌ల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమైన వారే.. ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారు? అని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో వరదలు సంభవించినప్పుడు రూ.10 వేల కోట్ల నష్టం వాటిల్లితే.. కేంద్రం కేవలం రూ.400 కోట్లే ఇచ్చిందని మండిపడ్డారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## గ్యారెంటీ పే చర్చ...

ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతి ఇంటికి కోటి రూపాయలు. ఒక్కసారి కాదు ప్రతి ఏటా కోటి రూపాయలు. ప్రతి ఇంటికి ఓ హెలికాప్టర్. కొత్త జంటకు బంగారు నగలు, మూడంతస్తుల బిల్డింగ్. ఆడవాళ్లకు వంటింటి పనిభారం తగ్గించేందుకు రోబోలు, కాల్వల్లో ఈదడానికి ప్రతి కుటుంబానికి ఓ పడవ. తమిళనాడు ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీచేసిన ఓ జర్నలిస్ట్ ఇచ్చిన హామీలు ఇవి. ఆపరేషన్ దుర్యోధన సినిమాలో.. హైదరాబాద్‌కు సముద్రాన్ని తెస్తానని హీరో ప్రామిస్ చేస్తే అంతా నవ్వుకున్నాం గానీ.. తమిళనాడులో నిజంగానే హామీలిచ్చాడు. ఇందులో.. ఎదుటివాళ్లు హామీలు ఇస్తున్నారు కదా అని ఓటు వేయొద్దని చెప్పడం ఒక ఉద్దేశం అయితే.. పార్టీల హామీలపై సెటైర్లు వేయడం మరో ఉద్దేశం. కలర్ టీవీలు, ఫ్యాన్లు, మిక్సీలు, ల్యాప్‌టాప్‌లు.. ఇలా ఎన్ని హామీలు ఇచ్చారో తమిళనాడులో. ఆ రాష్ట్రం సంగతేమో గానీ.. దేశవ్యాప్తంగా ఎన్నికల హామీలపై ఓ చర్చ అయితే జరుగుతోందిప్పుడు. కాంగ్రెస్ హామీలపై మోదీ చేసిన కామెంట్.. 'కాస్త చూసుకుని హామీలు ఇవ్వండంటూ' ఖర్గే చెప్పడం చూశాక.. 'గ్యారెంటీ పే చర్చ' నడుస్తోంది. గెలవడానికి హామీలు ఇవ్వడం, గెలిచాక చతికిలపడడం, ప్రజల్లో నమ్మకం కోల్పోవడం.. కొన్ని పార్టీలకు ఇప్పుడిప్పుడే తెలిసొస్తోంది అసలు విషయం. ఇంతకీ.. మోదీ ఎందుకని పర్టిక్యులర్‌గా తెలంగాణ, కర్నాటకను ఎగ్జాంపుల్‌గా చూపించారు? ఖర్గే ఎందుకని జాగ్రత్తపడ్డారు? బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై మరోసారి ఆలోచించుకుంటామని కర్నాటక ప్రభుత్వం ఎందుకంది? ఉచితాలపై ఇస్తున్న హామీల విషయంలో కాంగ్రెస్ మారాలి అంటున్నారాయన. సూపర్-5, సూపర్-6, సూపర్-10.. ఇలాంటి హామీలపై పునరాలోచించుకుందాం అన్నారు. ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సహా మేధావులు, ఆర్థిక నిపుణులు మొత్తుకుంటున్నది, హెచ్చరిస్తున్నది దీని గురించే. ఇంతకీ మల్లికార్జున ఖర్గే ఏమన్నారు? ఒక హామీ ఇచ్చే ముందు.. 'అది సాధ్యమా కాదా, ఖజానాలో డబ్బులు ఉన్నాయా లేవా, ఐదేళ్ల పాటు నడిపించగలమా లేదా' అనేది చూసుకోమంటున్నారు. మరో మాటలో చెప్పాలంటే అప్పులు చేసి మరీ పథకాలు అమలు చేయాల్సినంత అవసరం రాకూడదు అంటున్నారు. గల్లా పెట్టెలో డబ్బుల్లేకపోయినా పథకాలు అమలుచేస్తే.. అది భవిష్యత్ తరాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఈ స్టేట్‌మెంట్‌లో ప్రతి అక్షరమూ నిజమే. మరో మాట కూడా అన్నారు మల్లికార్జున ఖర్గే. కనీసం రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే.. ఇక పథకాలు అమలు చేసి ఏం లాభం అని. పథకాలు ఇచ్చుకుంటూ పోయి అభివృద్ధి చేయలేకపోతే ప్రజలు తిరగబడతారన్నారు. అదే జరిగితే.. భవిష్యత్ తరానికి చెడ్డపేరు తప్ప మరొకటి మిగలదంటూ హెచ్చరికలు చేశారు.కొందరు కామెంట్ చేయొచ్చు. 'ఏం.. హామీలు ఇచ్చే ముందు తెలియలేదా ఆ విషయం' అని. ఇప్పటికైనా ఆ మేల్కొలుపు మాటలు అంటున్నందుకు సంతోషించాలి గానీ కామెంట్ చేయనక్కర్లేదు. అంతా బాగానే ఉంది గానీ.. ఈ జ్ఞానోదయం వెనక కారణం ఏంటి? ఓవైపు మహారాష్ట్ర ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న వేళ.. పథకాల విషయంలో ఈ వెనకడుగు ఏంటి? ఎందుకంటే.. కర్నాటకలో మహిళలకు కల్పిస్తున్న ఉచిత ప్రయాణం పథకాన్ని ఆపేయడమో లేదా పరిమితులు విధించడమో చేయబోతున్నారని ఓ ప్రచారం నడుస్తోంది. అది నిజమే అన్నట్టుగా.. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. 'ఎస్.. ఉచిత బస్సుపై పునరాలోచనలో ఉన్నాం' అంటూ మాట్లాడారు. ఈ పథకాన్ని పూర్తిగా తీసేయకపోవచ్చు గానీ.. ప్రభుత్వంపై భారం తగ్గించుకునే ప్రయత్నం అయితే చేయొచ్చని చెబుతున్నారు. దీనిపై మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. 'ముందుగా హామీ ఇవ్వడం ఎందుకు, ఇప్పుడు వెనక్కి తగ్గడం ఎందుకు' అని ఖర్గే కామెంట్ చేసినట్టుగా చెబుతున్నారు.కాంగ్రెస్ చీఫ్ నుంచి ఈ మాట వచ్చిందో లేదో.. వెంటనే ఖర్గే వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు ప్రధాని మోదీ. 'అమలుచేయలేని హామీలు ఇవ్వడం సులభమే.. వాటిని అమలు చేయడం ఎంత కష్టమో ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ గుర్తిస్తోంది' అంటూ ఎక్స్ వేదికగా కామెంట్ చేశారు. అక్కడితో ఆగలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో ఆర్థిక పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో, అభివృద్ధి ఎలా కుంటుపడిందో చూడాలంటూ కామెంట్ చేశారు. వెంటనే.. మాజీ మంత్రి కేటీఆర్ కూడా అందుకున్నారు. గాలిమాటల గ్యారెంటీలతో మొదటికే మోసం వస్తుందన్న విషయం కాంగ్రెస్‌కు ఇప్పుడు అర్థమయిందా అంటూ విమర్శించారు. గ్యారెంటీల పేరుతో చేసిన మోసం క్షమించలేనిదంటూ ఫైర్ అయ్యారు. కర్నాటకలో ఐదు గ్యారెంటీలు ప్రకటించినప్పుడు, తెలంగాణలో ఆరు గ్యారెంటీలతో వల వేసినప్పుడు బడ్జెట్ గురించి తెలియదా అంటూ నిలదీశారు కేటీఆర్. అఫ్‌కోర్స్ ఈ కామెంట్లకు కాంగ్రెస్ కౌంటర్ ఇచ్చిందనుకోండి. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రధాని మోదీని ప్రశ్నించారు ఖర్గే. ప్రధాని మోదీ తెలంగాణ టాపిక్ తీసుకురావడంతో.. ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి కూడా రియాక్ట్ అయ్యారు. ఉచిత బస్సు ప్రయాణంతో తెలంగాణ మహిళలకు 3,433 కోట్ల రూపాయలు ఆదా అయిందన్నారు. 18వేల కోట్ల రూపాయలతో దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ అమలు చేశామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 50వేలకు పైగా ఉద్యోగ నియామకాలు, హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలు 40 శాతం పెంపు.. ఇలా ఏ బీజేపీ పాలిత రాష్ట్రాన్ని తీసుకున్నా.. తెలంగాణదే రికార్డ్ అంటూ కౌంటర్ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్.. ఇలా సంక్షేమంతో పాటు అభివృద్ధిలోనూ దూసుకుపోతున్నామని బదులు ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. 13 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందంటూ ఓ వైపు టీడీపీ విమర్శించినా సరే..గత జగన్ ప్రభుత్వం మాత్రం పథకాలు పంచుతూనే వెళ్లింది. ఐదేళ్లలో 2 లక్షల 74 వేల కోట్ల రూపాయలు అక్కచెల్లెమ్మలకు నేరుగా పంచామని చెప్పుకున్నారు మాజీ ముఖ్యమంత్రి జగన్. కాని, అన్ని సంక్షేమ పథకాలు ఇచ్చినా.. పోయిన ఎన్నికల్లో ఓట్లు వేయలేదు ఏపీ ప్రజలు. తెలంగాణలోనూ అదే జరిగింది.

# జనవరి నుంచి కొత్త రేషన్ కార్డులు

విజయవాడ, నవంబర్ 4, )కొత్త రేషన్ కార్డులపై ఏపీ సర్కార్ అప్డేట్ ఇచ్చింది. జనవరి నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి కసరత్తు చేస్తుంది. అలాగే పాత కార్డుల స్థానంలో కొత్త డిజైన్ తో కార్డులు జారీ చేయనున్నారు. వినియోగంలో లేని కార్డులను తొలగించి కొత్త కార్డులు జారీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తుంది.కొత్త రేషన్ కార్డుల జారీపై ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. జనవరి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనుంది. కొత్తగా పెళ్లైన వారితో పాటు అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ప్రస్తుత కార్డుల రీడిజైన్ తో పాటు కొత్త లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు కసరత్తు మొదలుపెట్టింది.ఏపీలో ప్రభుత్వం 1 కోటి 48 లక్షల వైట్ రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిల్లో 90 లక్షల కార్డులు జాతీయ ఆహార భద్రత చట్టం కింద కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ కార్డులకు మాత్రమే కేంద్రం ఉచితంగా బియ్యం, తక్కువ ధరకు కందిపప్పు, పంచదార ఇతర సరుకులు అందిస్తుంది. మిగిలిన కార్డులకు అందిస్తున్న ఉచిత బియ్యంతో పాటు కందిపప్పు, పంచదార, ఇతర సరుకులకు అయ్యే రాయితీలను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. ఈ కార్డులను కూడా జాతీయ ఆహార భద్రత చట్టం పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని



చాలా కాలంగా కోరుతుంది. అయితే కేంద్రం నుంచి స్పందనలేదు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత... రాష్ట్రానికి ఆర్థికభారం కాకుండా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసేందుకు పౌరసరఫరాల శాఖ కసరత్తు చేస్తుంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల వినియోగంపై సమీక్షలు చేస్తుంది. పౌరసరఫరాల శాఖ డేటా ఆధారంగా రాష్ట్రంలోని 17,941 అంత్యోదయ అన్న యోజన కార్డుదారులు, మరో 1,36,420 వీ హెచ్ హెచ్ కార్డుదారులు... గత ఆరు నెలలుగా రేషన్ సరుకులు తీసుకోవడం లేదని అధికారులు గుర్తించారు. ఈ కార్డులు తొలగిస్తే ఏడాదికి రూ.90 కోట్ల వరకు ఆదా అవుతుందని ప్రభుత్వం భావిస్తుంది. వీటి స్థానంలో అర్హులైనవారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయవచ్చని ప్రభుత్వం ఆలోచన చేస్తుందిప్రభుత్వంపై అదనపు భారం పడకుండా 1.5 లక్షలకు పైగా పేద కుటుంబాలకు వచ్చే ఏడాది జనవరిలో కొత్త రేషన్‌కార్డులు జారీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ ప్రణాళికలు వేస్తుంది. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదించాల్సి ఉంది. అలాగే వైసీపీ ప్రభుత్వ హయాంలో... రేషన్ కార్డుల రూపురేఖలు మార్చారు. బియ్యం కార్డులు సైతం జారీ చేశారు. రేషన్ కార్డులపై వైఎస్ జగన్, రాజశేఖర్ రెడ్డి ఫొటోలు ఉండేవి. రాష్ట్రంలో కూటమి పార్టీ అధికారంలోకి రావడంతో...రేషన్ కార్డుల డిజైన్లు మారనున్నాయి. లేత పసుపు రంగు కార్డుపై ప్రభుత్వ అధికారిక చిహ్నం ఉన్న రేషన్ కార్డు నమూనాను పౌరసరఫరాల శాఖ ప్రభుత్వ ఆమోదం కోసం పంపింది.ప్రభుత్వం వద్ద కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు సహా మార్పు చేర్పులు కోసం భారీగా కార్డులు పెండింగ్ లో ఉన్నాయి. కొత్త రేషన్ కార్డుల కోసం 30,611 దరఖాస్తులు, కార్డుల స్ప్లిట్ కోసం 46,918 దరఖాస్తులు, సభ్యులను యాడ్ చేసేందుకు 2,13,007 దరఖాస్తులు, తొలగింపు కోసం 36,588, అడ్రస్ మార్పు కోసం 8,263, సరెండర్ కోసం 685 దరఖాస్తులు... మొత్తంగా 3.36 లక్షలకు పైగా దరఖాస్తులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.

# 11 నుంచి ఏపీ బడ్జెట్ భేటీ

విజయవాడ, నవంబర్ 4, (న్యూస్ పల్స్)

ఈ నెల 11 నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అదే రోజు పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఆర్థిక పద్దుతో పాటు పలు కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం కసరత్తు చేసింది.అసెంబ్లీ సమావేశాలు నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైంది. నవంబర్ 11వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటివరకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నే ప్రవేశపెట్టిన సర్కార్? ఇక పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తోంది.తాజాగా ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో భాగంగా? పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. నవంబర్ 11వ తేదీన లేదా మరునాడు వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ సారి అసెంబ్లీ సమావేశాలు పది రోజులకుపైగా జరిగే అవకాశం ఉంది.ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టడంతో పాటు కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇక ఇప్పటివరకూ ఉన్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నవంబర్ నెలాఖరుతో ముగియనుంది. ఈ క్రమంలోనే? పూర్తిస్థాయి బడ్జెట్ కు సర్కార్ సిద్ధమైంది.నిజానికి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఒకే ఏడాదిలో రెండు సార్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తప్పనిసరి పరిస్థితుల్లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు వెళుతున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి.ఆర్థిక పరిస్థితి పై స్పష్టత వచ్చేందుకు గడువు తీసుకోవాల్సి వచ్చిందని వివరించాయి. అందుకు అనుగుణంగానే రెండోసారి కూడా ఏపీ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టింది.చివరిసారిగా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితితో పాటు పలు కీలక అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేసింది. ఆర్థిక పరిస్థితి, మద్యం, శాంతి భద్రతలపై వివరాలను సభ ముందుకు ఉంచింది. గత సమావేశాల్లోనే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతారని భావించినప్పటికీ? ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌నే కొనసాగించింది. ఈ గడువు ఈనెల చివరితో పూర్తి అవుతుంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం జరగబోయే సమావేశల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టాలని సర్కార్ నిర్ణయించింది.ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ తో పాటు కీలక అంశాలు సభలో చర్చకు అవకాశం ఉంది. సూపర్ సిక్స్ లోని స్కీమ్ ల అమలు, నూతన మద్యం పాలసీ, ఉచిత ఇసుక సరఫరాపై చర్చ జరగనుంది. అంతేకాకుండా? మరికొన్ని కొత్త స్కీమ్ ల అమలుపై కూడా సభలో కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది.అసెంబ్లీ సమావేశాల నిర్వహణ నేపథ్యంలో నవంబర్ 6వ తేదీన ఏపీ కేబినెట్ భేటీ కానుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు భేటీ కానున్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. సమావేశాల నిర్వహణతో పాటు బడ్జెట్ పై లోతుగా చర్చించే అవకాశం ఉంది. అంతేకాకుండా? సభ ముందుకు తీసుకురావాల్సిన అంశాలు చర్చకు రానున్నాయి.

సూపర్ సిక్స్ కు బడ్జెట్ కేటాయింపులు

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పటయి ఐదు నెలలుకావస్తుంది. ఇప్పటి వరకూ ఎన్నికలసమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో కొన్నింటిని మాత్రమే అమలు చేసింది. ప్రధానంగా పింఛను నాలుగు వేల రూపాయలకు పెంచడంతో పాటు తాజాగా ఉచిత గ్యాస్ సిలిండ్ పథకాన్ని దీపావళి రోజు నుంచి లాంచ్ చేసింది. ఉచిత ఇసుక, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేయడం, మెగా డీఎస్సీ వంటి వాటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన తొలి రోజునే సంతకాలు చేశారు. కానీ సూపర్ సిక్స్ హామీలలో ఒకటి రెండు మాత్రమే అమలు చేయడంతో ఇటు ప్రజల్లో కొంత అసంతృప్తి అయితే ఉంది. అదే సమయంలో విపక్షాలకు విమర్శలు చేయడానికి ఒక దారి దొరికినట్లయింది.అయితే వీటన్నింటికీ చెక్ పెట్టేలా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల గురించి తేల్చేసే సమయం దగ్గర పడింది. బడ్జెట్ సమావేశాల్లో వీటిపై స్పష్టత రానుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇన్నాళ్లయినా పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టలేదు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పైనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. దీనివల్ల సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టత రాకుండా ఉంది. తల్లికి వందనం లాంటి ప్రాజెక్టును వచ్చే ఏడాది జనవరి నెల నుంచి అమలు చేయడానికి సిద్ధమని మంత్రల ప్రకటనతో తెలిసినా, దానికి ఎంత నిధులు కేటాయిస్తారన్నది మాత్రం ఇంకా తేలలేదు. ఇక మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం




కూడా అంతే. త్వరలో అంటూ మంత్రులు ఊరించడం మినహా నిధుల కేటాయింపు, అమలు తేదీపై స్పష్టత రాకపోవడంతో దానిపై విపక్షాలు నిలదీస్తున్నాయి.నవంబరు 12వ తేదీన రాష్ట్ర పూర్తిస్థాయిబడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. ఇందుకు సంబంధించి అధికారులు కసరత్తులు కూడా ప్రారంభించారు. దాదాపు బడ్జెట్ పై అంకెలు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. గత ప్రభుత్వం చేసిన అప్పులతో పాటు సంక్షేమపథకాలను అమలు చేయాలంటే ఎక్కువ నిధులు అవసరం. అందుకు అవసరమైన నిధుల సమీకరణ పై అనేక రకాలుగా అధికారులు ప్రయత్నాలు చేశారు. కొంత మేరకు సఫలమయ్యారు. ంశ్రీబనీ ఖీవజీట – సీక్కోలు వాసులకు కేంద్ర మంత్రి ఒకేసారి రెండు గుడ్ న్యూస్ లు దేనికి ఎంత నిధులు... కానీ సూపర్ సిక్స్ హామీలన్ని అమలు చేయాలంటే రాష్ట్ర బడ్జెట్ సరిపోదన్నది అధికారుల వాదన. ఇప్పటికే ఐదు నెలల్లోనే కొత్త ప్రభుత్వం నలభై ఏడు వేల కోట్ల రూపాయలను రుణాలుగా సేకరించింది. ఇంకా తేవాల్సిన అప్పులు చాలా ఉన్నాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సానుకూలత ఉండటంతో భవిష్యత్ లో పరిస్థి?తి మెరుగు పడుతుందని భావిస్తున్నారు. ప్రతిపద్దుకూ ఖచ్చితంగా లెక్కలు బడ్జెట్ లో చూపించాలి. అందుకే సూపర్ సిక్స్ హామీలకు ఏ మేరకు నిధులను కేటాయించనుందన్నది నవంబరు 12వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేపెట్టే బడ్జెట్ లో తేలనుంది. అప్పటికి గాని హామీల అమలుపై కొంత మేరకు స్పష్టతరానుంది. అప్పటి వరకూ వెయిట్ చేయాల్సిందే.

# స్మార్ట్ కార్డుల్లో ఆర్సీలు, డ్రైవింగ్ లైసెన్సులు

రాజమండ్రి, నవంబర్ 4,

కొత్త వెహికల్స్ కొనేవారికి, లైసెన్స్‌లు తీసుకునేవారికి రాష్ట్రం ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీలు స్మార్ట్ కార్డుల్లో ఇవ్వనున్నట్లు రవాణా శాఖ తెలిపింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పనుంది. రాష్ట్రంలో ఇక నుంచి డ్రైవింగ్ లైసెన్స్ లు స్మార్ట్‌కార్డుల్లో రానున్నాయి. కొత్త వెహికల్స్ కొనేవారికి, లైసెన్స్‌లు తీసుకునేవారికి రాష్ట్రం ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని రవాణా శాఖలో స్మార్ట్ కార్డులను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం అయింది. స్మార్ట్ కార్డుల సరఫరాకు టెండర్ల




పిలిచేందుకు ప్రక్రియ మొదల పెట్టింది.కొత్త వాహనం కొనుక్కుని, రవాణా శాఖలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక ఇచ్చే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్సీ), డ్రైవింగ్ లైసెన్స్ పొందినప్పుడు అందజేసే డీఎల్ కార్డుల జారీకి ప్రక్రియ ప్రారంభం అయింది. నవంబర్ నెల నుంచే కార్డులు జారీ చేయనున్నారు. రాష్ట్రంలో రోజుకు సగటున 10-12 వేల ఆర్సీ, డీఎల్ కార్డుల చొప్పున నెలకు మూడు లక్షలు, ఏడాదికి దాదాపు 36 లక్షల కార్డులు అవసరం అవుతాయి. గతంలో జిల్లా రవాణా శాఖ, ఆర్టీవో కార్యాలయాల్లో వాటిపై వివరాలు ముద్రించి, వాహనదారుల ఇళ్లకు స్పీడ్ పోస్టులో పంపేవారు. దీనికోసం రూ.200 ఫీజు, స్పీడ్ పోస్టు ఖర్చు కూడా వసూలు చేసేవారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్మార్ట్ కార్డుల జారీకి రవాణా శాఖను ఆదేశించింది. నవంబర్ మొదటి వారం నుంచి వాహన్, సారథి పోర్టల్‌లో ఈ కార్డుల కోసం ఆప్షన్ ఇవ్వనున్నారు. దీనికి రూ.200 ఫీజుతో పాటు, స్పీడ్‌పోస్టు ఛార్జి రూ.35 ఆన్‌లైన్‌లోనే తీసుకుంటారు. స్మార్ట్ కార్డుల సరఫరాకు టెండర్లు పిలిచేందుకు రవాణా శాఖ దస్త్రం సిద్ధం చేసింది. దానిని ప్రభుత్వానికి పంపింది. అక్కడి నుంచి క్లియరెన్స్ రాగానే టెండర్లు పిలిచి, సరఫరాదారును ఎంపిక చేస్తారు.జూలై నుంచి ఈ విధానాన్ని ప్రభుత్వం నిలిపివేసింది. ఆర్సీతో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌ను ఆన్‌లైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని జెరాక్స్ కాపీ వాహనదారుల వెంట ఉంచుకుంటే సరిపోతుందని ఆదేశాలు ఇచ్చింది. కాకపోతే వాహనదారులు ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు అక్కడ తనిఖీల సమయంలో ఆర్సీ, డీఎల్ కార్డులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం మళ్లీ స్మార్ట్ కార్డులను జారీ చేసేందుకు సిద్ధమైంది.దీంతో వాహనదారుల జేబుల్లో మరోకార్డు పెరగనుంది. వర్షాలు వచ్చే సమయంలో ఇబ్బందులు పడనక్కరలేదు. ఇది వరకు కాగితపు ధ్రువీకరణ పత్రం వర్షాలు పడితే తడిచిపోయేది. స్మార్ట్ కార్డులు వస్తే, వర్షం భయం నుంచి వాహనదారులు బయటపడతారు. దీంతో వాహనదారులకు అదనంగా కొంత ఖర్చు అవుతుంది. దాదాపు 250 వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఖర్చు అయినప్పటికీ స్మార్ట్ కార్డుతో ఉపయోగాలు ఎక్కువని వాహనదారులు భావిస్తోన్నారు.

# రామచేప రేటే వేరప్పా...

కాకినాడ, నవంబర్ 4,

పులస చేప తెలుగు రాష్ట్రాల్లో ఎంత ఫేమసో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గోదావరికి వరదనీరు వచ్చినప్పుడు జాలర్లకు చిక్కే ఈ చేపలు.. వారి దండిగా కాసులను అందిస్తాయి. జులై నుంచి అక్టోబర్ వరకు పులసలు చిక్కుతూ ఉంటాయి. రుచితో పాటు ఎన్నో పోషక విలువలు ఈ చేప సొంతం. పల్లెటూర్లలో ఎవరైనా పులస.. కొని వండుకున్నారంటే.. ఊరంతా ఆ విషయాన్ని ఆ రోజు గొప్పగా చెబుతుంటారు. అది పులస రేంజ్. ఇక పులస మాదిరిగానే.. గోదావరి జిల్లాల్లో 'రామ చేప' కూడా చాలా పాపులర్. వీటికి కూడా మంచి డిమాండ్ ఉంటుంది. రామ చేపలు చూడటానికి బొమ్మిడాయిలు మాదిరిగానే ఉంటాయి. టేస్ట్ అయితే పులసల లాగానే ఉంటుందట.

ఈ చేపలు 5 నుంచి 7 అంగుళాలు ఉంటాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో ఉప్పుటేరు పరివాహక ప్రాంతాల్లో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ఈ చేపల లభ్యత ఉంటుందిరామల చేపలు.. కిలోకు 40 వరకు తూగుతాయి. కానీ వీటిని పీస్‌ల లెక్క అమ్ముతూ ఉంటారు. సాధారణంగా రామలు ధర ఒక్కోటి రూ.25 వరకు ఉంటుంది. కానీ ప్రారంభ సీజన్‌లో ఒక్కోటి రూ.30కు పైనే పలుకుతుంది. డిమాండ్‌ను బట్టి ఒక్కోసారి రూ.40 నుంచి రూ.50 పలుకుతుంది. ఈ చేపలను మన దగ్గర తినడమే కాకుండా.. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేస్తారు. మసాలా దట్టించి ఇగురు పెట్టినా.. ఇదే సీజన్‌లో కాసే లేత చింతకాయలతో కలిపి పులుసు పెట్టినా.. ఆ రుచి అమోఘం అంటున్నారు మాంసాహార ప్రియులు. చింతకాయలతో కలిపి వీటిని కూర వండితే ఆ వాసన ఊరి పొలిమేర దాటాల్సిందేనట.

## నర్సిపురంలో ఏనుగుల భీబత్సవం

పార్వతీపురం , నవంబర్ 4,

పార్వతీపురంలో ఏనుగుల గుంపు హల్ చల్ చేస్తూ. కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. పార్వతీపురం మండలం,



నర్సిపురం సమీపంలో కొబ్బరి తోటను ఏనుగుల గుంపు పూర్తిగా ధ్వంసం చేసింది. దాదాపు రెండు వందల కొబ్బరి చెట్లను పూర్తిగా లాగి విసిరేసాయి. ఏనుగుల సంచారంతో సమీపంలో ఉన్న పంట పొలాలు ధ్వంసమయ్యాయి. దీంతో రైతులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని, ఎలాగైనా నష్టపరిహారం అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగుల గుంపు నుంచి తమను రక్షించాలని వారు కోరుతున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై ఎంపి డికె అరుణ ఫైర్

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ పై ఎంపి డికె అరుణ మండిపడ్డారు. సోనియా గాంధీ పుట్టిన రోజే అన్ని హామీలు అమలు చేస్తాం అన్నారు. ఏడాది కావస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు చేయలేదు. ఒక్క ఇల్లు మొదలు పెట్టలేదు. కేంద్రం నిధులు లేకుండా వీళ్ళు ఇళ్లు కడతారా..? రైతు రుణమాఫీ సగం మందికి కాలేదు. సిగ్గులేకుండా రేవంత్ అబద్ధాలు చెప్తున్నారు. పక్క రాష్ట్రం కర్నాటకలో డికె శివకుమార్ ఫ్రీ బస్



ఎత్తేస్తాం అంటున్నారు. గ్రామాలకు బస్సులు బంద్ చేసి ఫ్రీ బస్ అంటున్నారు . అన్ని అమలు చేస్తున్నాం అనడానికి సీఎం రేవంత్ కు సిగ్గు ఉండాలి. ప్రధాని మోడీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల వైఫల్యాలు ఎత్తి చూపారని అన్నారు. 500 రూపాయలకే సిలిండర్ లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ 375 , మరి మిగిలేది ఎంత..? ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లు అన్ని కేంద్రానివే కదా. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను భ్రమలో ఉంచుతున్నారు. కానీ ప్రజలు మేల్కొన్నారు . అన్ని అర్దం చేసుకుంటారు. రైతు భరోసా లేదు, కౌలు రైతులకు , కూలీలకు సాయం దిక్కు లేదు . కాలేజీ చదివే అమ్మాయిలకు స్కూటీ లు ఎటు పాయే. 11 నెలలో 50 వేల ఉద్యోగాల భర్తీ మాట పెద్ద బోగస్. 10 లక్షల రూపాయల వైద్యం ఈ పది నెలల్లో ఎంతమందికి, ఎక్కడెక్కడ చేయించారో బయట పెట్టండి. చెప్పిన మాట నిలబెట్టు కోకుండా దబాయించాలని చూస్తున్నారు. కొత్తగా ఒక ఫించను దరఖాస్తు కూడా తీసుకోలేదు. కొత్త వితంతు ఫించన్లు రాక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు

## 17, 18 తేదీల్లో గ్రూప్ 3 ఎగ్జామ్స్...

హైదరాబాద్, నవంబర్ 4

లంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (గ్రూప్-ఎఎ సర్వీసెస్ పరీక్షకు సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొత్తం 1,365 గ్రూప్ ఎఎ ఖాళీలను భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అధికారిక నోటిఫికేషన్ ప్రకారం.. " పరీక్ష రోజున ఉదయం 08.30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతిస్తారు. ఉదయం 09.30 గంటలకు గేటు మూసివేస్తారు. అదే రోజు మధ్యాహ్నం సెషన్‌కు 1:30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు.అదే సెషన్‌కు మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేసిన తర్వాత ఏ అభ్యర్థిని లోపలికి అనుమతించరు. గ్రూపు 3 పరీక్ష నవంబర్ 17, నవంబర్ 18 తేదీలలో నిర్వహించనున్నారు. నవంబర్ 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లు ఉంటాయి. నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒక సెషన్ ఉంటుంది. నవంబర్ 10, 2024 నుంచి టీఎస్‌పీఎస్‌సీ వెబ్‌సైట్ నుంచి హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్ 3 2024 అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోండిలా అడ్మిట్ కార్డ్ రిలీజ్ తర్వాత అధికారిక టీఎస్‌పీఎస్‌సీ వెబ్‌సైట్ వెళ్లండిహోమ్‌పేజీలో గ్రూప్ 3 అడ్మిట్ కార్డ్ 2024 కోసం లింక్‌పై క్లిక్ చేయండి.మీ లాగిన్ వివరాలను ఎంటర్ చేసి, దశను సమర్పించండి.టీఎస్‌పీఎస్‌సీ అడ్మిట్ కార్డ్‌ని రివ్యూ చేసి డౌన్‌లోడ్ చేసుకోండి.ఫ్యూచర్ రిఫరెన్స్ కోసం అడ్మిట్ కార్డ్ హార్డ్ కాపీని ప్రింట్ చేయండి.తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టికెట్, ప్రశ్నాపత్రాలను అన్ని సెషన్ల నుంచి తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలి. అవసరమైతే వాటిని చూపించవలసి ఉంటుంది. డూప్లికేట్ హాల్ టికెట్ తరువాత జారీ చేయరని గమనించాలి.

# దెందులూరులో టీడీపీ వర్సెస్ జనసేన

ఏలూరు, నవంబర్ 4,

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక నియోజకవర్గాల్లో మిత్ర పక్షాల మధ్య విభేదాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆధిపత్య పోరు నడుస్తుంది. మద్యం దుకాణాల కేటాయింపు, ఇసుక సిండికేట్లు, నామినేటెడ్ పదవుల విషయంలో ఇలా ప్రతి విషయంలో ఒకరినొకరిపై విమర్శలు చేసుకుంటున్నారు. ప్రధానంగా కూటమి పార్టీలు స్వీప్ చేసిన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోనే ఈ ఆధిపత్య పోరు ఎక్కువగా కనపడుతుంది. ఇటు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, అటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు వెళుతున్నప్పటికీ కూటమి నేతల మధ్య విభేదాలు పార్టీ అధినేతలకు తలనొప్పిగా మారాయి.. ప్రధానంగా పింఛన్ల పంపిణీ విషయంలో కూడా ఈరోజు అనేక నియోజకవర్గాల్లో కూటమి పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. తాము పింఛను పంపిణీ చేయాలని ఒకరంటే.. తాము కూడా భాగస్వామ్యులవుతామని జనసేన నేతలు కూడా రెడీ అవుతుండటంతోనే ఈ పరిస్థితులు తలెత్తాయి. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి మీరెవ్వరంటూ టీడీపీ నేతలు జనసేన నేతలను ప్రశ్నిస్తున్నారు. గత ఎన్నికల్లో కలసి పోటీ చేసి, అభ్యర్థి విజయానికి ఇద్దరూ కృషి చేసినప్పటికీ, తర్వాత మాత్రం అనేక అంశాలు విభేదాలకు కారణమవుతున్నాయని చెబుతున్నారు. ఇప్పటికే ఈ విభేదాలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చినట్లు తెలిసింది.పశ్చిమ గోదావరి జిల్లాలోని దెందులూరు, చింతలపూడి నియోజకవర్గంలో టీడీపీ, జనసేన నేతల మధ్య విభేదాలు తలెత్తాయి. వీరు ఒకరినొకరు వీధుల్లోకి వచ్చి తిట్టుకుంటున్నారు. కొట్టుకుంటున్నారు. ఇది పెద్ద పంచాయతీగా మారింది. అయితే దెందులూరులో విభేదాలపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్పందించారు.కొన్ని అరాచక శక్తులు ఇటీవలే జనసేనలో చేరారని,పబ్బం గడుపుకోవడానికే వాళ్లు పార్టీలో చేరారని చింతమనేని అన్నారు.చేరినవాళ్లు చేరినట్టు ఉంటే మంచిదని,పెన్షన్ల పంపిణీతో వాళ్లకు సంబంధమేంటని ఆయన ప్రశ్నించారు.గ్రామాల్లో గొడవలు పెట్టే సంస్కృతి మానుకోవాలని కోరారు.ఆ రోజు కూటమి ఓటమికి ప్రయత్నించింది వీళ్లేనని, ఇప్పుడుపార్టీలో చేరి అధికారం చెలాయిస్తామంటే కుదరదని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. జనసేన అధినాయకత్వంతో తాను మాట్లాడతానని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

విజయనగరం నెల్లిమర్లలోనూ....

వైసీపీ హయాంలో జనమంతా విసిగిపోయారు. ప్రభుత్వం మారాలనే ఉద్దేశంతో ఏపీలో కూటమి నేతలు ఒక్కటై పనిచేశారు. ఊహించిన దానికంటే అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్నారు. కలసి పనిచేస్తామని హామీ ఇచ్చిన కూటమి నేతలు..



రానురాను మితిమీరుతున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో అయితే.. నువ్వా-నేనా అన్నట్లుగా పరిస్థితి ఉందని.. సొంత పార్టీల్లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. నెల్లిమర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే లోకం మాధవి వర్సెస్ టీడీపీ ఇన్‌ఛార్జ్ బంగార్రాజుగా మారిందట. ఇప్పటివరకూ లోలోపలే తన్నులాడుకున్న వారు.. ప్రస్తుతం రోడ్డెక్కారనే టాక్ బలంగా వినిపిస్తోంది.విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం కూటమిలో కుమ్ములాటలు బహిర్గతం అవుతున్నాయట. మొన్నటి వరకూ లోలోపలే కత్తులు దూసుకున్న నాయకులు నేడు బహిరంగంగానే బాహాబాహీకి దిగుతున్నారు. నువ్వెంత అంటే నువ్వెంత అనే స్థాయికి విభేదాలు చేరుకున్నాయట. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ అనికూడా చూడకుండా బంగార్రాజును లోకం మాధవి అవమానించారట. యాఎని పిలిచి? ఇతనిని బయటకి పంపించాలంటూ హుకుం జారీ చేయటంతో నగర పంచాయతీ సమావేశంలో ఆయన కంగుతున్నారట. తర్వాత కుదుటపడి. బంగార్రాజు కూడా ఎమ్మెల్యేకి అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారట. తాను ఆహ్వానం మేరకే సమావేశానికి వచ్చానని.. దానిపై తనకు క్లారిటీ ఉందని బదులు ఇవ్వటంతో

సమావేశం కాస్తా హీట్‌గా మారిందట.నియోజకవర్గంలో ఇలాంటి గొడవలు కొత్తేమీ కాదట. ఇటీవల చింతలవలస రోడ్డు శంకుస్థాపన అంశంలోనూ ఇలాంటి సీన్ జరిగిందట. శంకుస్థాపన కార్యక్రమానికి తమకెందుకు ఆహ్వానం ఇవ్వలేదని తెలుగు తమ్ముళు .. జనసేన ఎంపీపీని అడ్డుకున్నారు. కూటమిలో అందరం కలసి పనిచేస్తేనే గెలుపు సాధ్యమైందని అలాంటపుడు తమను ఎలా పక్కన పెడతారనేది టీడీపీ వాదనగా తెలుస్తోంది. మమ్మల్ని పిలవకుండానే.. మీరే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారా అని ప్రశ్నించటంతో కాస్త ఉద్రిక్తత వాతావరణం నెలకొందట. దీంతో సదరు ఎంపీపీ వెనక్కి వెళ్లిపోయారు. ఈ పంచాయితీ అక్కడితో ఆగలేదు. ఇదే విషయాన్ని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లారు. ఆమె కూడా చేసేదేం లేక.. విభేదాలు లేకుండా పని చేయాలని సూచనలు మాత్రమే చేశారట.మరోవైపు.. తెలుగుదేశం కూడా జనసేకు షాకులిస్తూనే ఉందట. మార్క్ ఫెడ్ ఛైర్మన్ అయ్యాక ఏర్పాటు చేసిన సభకి ఎమ్మెల్యే లోకం మాధవికి ఆహ్వానం లేదట. కేవలం టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలను మాత్రమే ఆహ్వానించారు . ఇలా ఎప్పటికప్పుడే కూటమిలో కుమ్ములాటలు బహిర్గతం అవుతున్నాయనే వార్తలు గుప్పుమంటున్నాయి. మరోవైపు.. కర్రోతు బంగార్రాజును కూడా ఎక్కడా తగ్గవద్దని.. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, విశాఖ ఎంపీ భరత్.. హింట్ ఇచ్చారని గుసగుసలు వినిపిస్తున్నాయి. కనీసం ఓటు బ్యాంక్ లేని వాళ్లని ఎమ్మెల్యేగా చేస్తే? రివర్స్ అవ్వటం ఏంటని టీడీపీ సీనియర్లు సైతం గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది.ఇలాంటి పరిస్థితి వస్తుందని ముందే ఊహించిన మాధవి.. కేడర్‌ను పెంచుకునే పనిలో పడ్డారట. వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తున్నారనే టాక్ బలంగా వినిపిస్తుంది . తనకి నియోజకవర్గంలో తగిన బలం ఉండాలనే తపనలో ఆమె ఉన్నారని తెలుస్తోంది. నెల్లిమర్లలో టీడీపీని తట్టుకొని నిలబడాలంటే.. సీనియర్ నాయకుల అవసరం ఉందని గ్రహించిన మాధవి.. వైసీపీ సీనియర్లకు గాలమేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. జనసేనాని అండదండలు కూడా మాధవికి.. బలంగానే ఉన్నాయనే టాక్ ఉంది. జనసేన పార్టీకి మాధవి ఫండింగ్ చేస్తుండడం వల్లే ఆమెకు అంత ప్రాధాన్యత అనే విమర్శించిన వాళ్లూ నియోజకవర్గంలో ఉన్నారట.బంగార్రాజు– మాధవి వ్యవహార శైలితో.. లోకల్ లీడర్లు ఏం చేయాలనే ఆలోచనలో పడ్డారట. ప్రభుత్వంలో కంటే ప్రతిపక్షమే బెటర్ అనే ఫీలింగ్‌తో కొందరు ఉన్నారంటే.. నెల్లిమర్లలో పరిస్థితి ఏంటనేది తెలుస్తోంది. టీడీపీ నాయకులకు ఎలాంటి పనులు చేయవద్దని మాధవి ఇప్పటికే అధికారులకు హుకుం జారీ చేశారన్న టాక్ వినిపిస్తోంది. తాను చెప్పిన నాయకులు వస్తేనే పనులు చేయాలంటూ ఎమ్మెల్యే చెప్పటంతో వివాదం కాస్తా ఎక్కువ అవుతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. గొడవలు ముదరకముందే.. రెండు పార్టీల అధినేతలూ పిలిపించి మాట్లాడితే తప్ప పరిస్థితిలో మార్పు రాదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

## అచ్చెన్నాయుడి కొడుకు పొలిటికల్ ఎంట్రీ...!

శ్రీకాకుళం, నవంబర్ 4

తెలుగుదేశం పార్టీలో పరిస్థితులు క్రమంగా సీనియర్ నేతలకు అర్థమవుతున్నాయి. ఒకవైపు జరుగుతున్న పరిణామాలతో ముందు జాగ్రత్తలు పడుతున్నారు. ఇప్పటికే అనేక మంది సీనియర్లు పార్టీలో ఫేడ్ అవుట్ అయ్యారు. కేబినెట్ కూర్పులోనే ఈ విషయం స్పష్టమయింది. ఎందుకంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నప్పటికీ.. చినబాబు నారా లోకేష్ నిర్ణయాలే అమలవుతున్నట్లు స్పష్టమైన సంకేతాలు వెలువడుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ల పంపిణీ దగ్గర నుంచి మంత్రి వర్గం విస్తరణ, నామినేటెడ్ పోస్టులు ఏది చూసినా లోకేష్ ముద్ర కనిపిస్తుంది. సీనియర్లు నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టేందుకు ఏ మాత్రం వెనకాడటం లేదు. కుటుంబ నేపథ్యం, పార్టీలో వారికున్న ట్రాక్ రికార్డును కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదు. సీనియర్ నేతలు అనే ముద్రతో పంపించి వేస్తున్నారు. కొందరు వారంతట వారే స్వచ్ఛందంగా తప్పుకుంటుండగా, మరికొందరు నేతలు మాత్రం ఇంకొంత కాలం వెయిట్ చేద్దామని ఆలోచనలో ఉన్నారు. మరికొందరు మాత్రం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా తాము రాజకీయాల్లో నుంచి స్వచ్ఛందంగా తప్పుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటకే కేఈ కృష్ణమూర్తి పూర్తిగా రాజకీయాల నుంచి తప్పుకుని ఆయన తన వారసుడైన శ్యాంబాబుకు బాధ్యతలను అప్పగించారు. ?ఇప్పుడు అదే బాటలో ఉత్తరాంధ్రలో సీనియర్ నేత అచ్చెన్నాయుడు కూడా అదే పనిలో ఉన్నారని అర్థమవుతుంది. ఆయనకూడా పార్టీలో జరుగుతున్న పరిణామ క్రమాలు అర్థమవుతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి తనకు టిక్కెట్ దొరకకపోయినా ఆశ్చర్యం లేనంతగా పరిస్థితులు మారిపోయాయి. నవ నాయకత్వం ప్రతి నియోజకవర్గంలో తయారవుతుంది. వారిని ప్రోత్సహించడానికి, వారికి సీట్లు, మంత్రివర్గంలో స్థానం కల్పించేందుకే సైకిల్ పార్టీ సిద్ధమవుతున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. ఈనేపథ్యంలో అచ్చెన్నాయుడు కూడా తన వారసుడిని రంగంలోకి దించుతున్నారు. ముందుగా రాజకీయాల్లో కాకుండా పార్టీ అధినేత చంద్రబాబుకు పరిచయ కార్యక్రమంతో ఆయన తన వారసుడిని రాజకీయంగా అందలం ఎక్కించేందుకు సిద్ధపడినట్లే కనిపిస్తుంది. దీంతో అచ్చెన్నాయుడు కూడా వచ్చే ఎన్నికల నాటికి



ఎన్నికల బరి నుంచి తప్పుకునేందుకు సిద్ధమవుతున్నారన్న సిగ్నల్స్ ఒకరకంగా నియోజకవర్గ ప్రజలకు, మరొక వైపు అధినాయకత్వానికి ఇచ్చినట్లయింద.?ఇటీవల అచ్చెన్నాయుడు తన కుమారుడు కృష్ణమోహన్ ను చంద్రబాబుకు పరిచయం చేశారు. శ్రీకాకుళంజిల్లాలో రాజకీయంగా బలమైన కుటుంబం కింజారపు కుటుంబం. ఆ కటుంబం నుంచి ఇప్పటికే యువనేత రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఆయునను రాష్ట్ర రాజకీయాల్లోకి తీసుకు రావాలన్నది చంద్రబాబు, లోకేష్ బలమైన ఆకాంక్ష. వచ్చే ఎన్నికల నాటికి రామ్మోహన్ నాయుడు తన కుటుంబం నుంచే తనకు పార్టీలో ప్రత్యర్థి అయ్యే అవకాశాలున్నాయి. తనను పక్కన పెట్టినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదన్నది అచ్చెన్న అభిప్రాయం. అందుకే ఆయన తాను తప్పుకుని తన కుమారుడు ఎంపీ టిక్కెట్ అయినా పరవాలేదు.. ఏదో ఒక రాజకీయ పదవి ఉంటే చాలునన్న ఉద్దేశ్యంతో కుమారుడు కృష్ణమోహన్ ను రాజకీయ అరంగేట్రం చేయించే పనిలో ఉన్నారు. ఇప్పటికే టెక్కలి బాధ్యతలను చూస్తున్న కృష్ణమోహన్ వచ్చే ఎన్నికల నాటికి పార్టీ ఆదేశిస్తే టెక్కలి నుంచి అసెంబ్లీకి, లేదంటే శ్రీకాకుళం ఎంపీ పదవికి పోటీ చేసే వీలుంది.

## ఐదు రోజులు కావస్తున్నా కోలుకోని ఆశ్రమ పాఠశాల విద్యార్థులు.

కొమురం భీంవాంకిడి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. వాంతులు విరోచనాలతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరుతూ విద్యార్థినిల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఐదు రోజులు గడుస్తున్నా ఇంకా విద్యార్థుల ఆరోగ్యం కుదుట పడలేదు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 13 మంది, ఆసిఫాబాద్ సర్కార్ , ప్రైవేటు దవాఖానాల్లో 15 మంది, మంచిర్యాల లో 6గురు చికిత్స పొందుతుండగా రాత్రి జ్యోతిక, మహాలక్ష్మి అనే ఇద్దరు విద్యార్థినులను హైదరాబాద్ నిమ్స్ కు రెఫెర్ చేశారు. విద్యార్థుల అనారోగ్యానికి గల కారణాలు, వారి ఆరోగ్యం పరిస్థితుల పై హాస్టల్ సిబ్బంది క్లారిటీ ఇవ్వకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జీహెచ్ఎంసి ప్రజావాణికి తరలివచ్చిన నగరవాసులు

హైదరాబాద్

జీహెచ్ంఎసి ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కి నగరవాసులు క్యూ కట్టారు. సర్కిల్, జోనల్ ఆఫీస్ లలో పరిష్కారం కానీ తమ సమస్యలకు హెడ్ ఆఫీస్ లో నైనా పరిష్కారం దొరుకుతుందని... ప్రజావాణికి తరలి వచ్చారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, బల్దియా అధికారులు నగరవాసుల నుంచి పిర్యాదులు స్వీకరించారు. గత వారం ప్రజావాణి లో ఒక వ్యక్తి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేయడం తో అలర్ట్ అయినఅధికారులు, ఈ సారి ప్రజావాణి కార్యక్రమం కు ఆంక్షలు విధించారు. ప్రజావాణి కార్యక్రమం లో పిర్యాదులు ఇచ్చే వారిని పోలీసులు తనిఖీ చేసి లోపలికి పంపారు. ఫోన్లను కుడా లోపలికి అనుమతించలేదు.

## 28మున్నూరు కాపులు సమాజానికి దిక్సూచిగా నిలవాలి

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

పెద్దపల్లి : మున్నూరు కాపులు సమాజానికి దిక్సూచిగా నిలబడాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి జిల్లా బందంపల్లిలో ఆదివారం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపుల్లో విభేదాలు ఉన్నా పార్టీలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మున్నూరు కాపులు మరింత బలోపేతం చెందాలని ఆకాంక్షించారు. కాపు కులాన్ని పటిష్ఠం చేస్తూ ఇతర కులాల ఆదరణ పొందడం ద్వారా రాజకీయంగా పరింత రానించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.



ఇతర కులాలతో కలిసి నడిస్తే బిసిలకు రాజ్యాధికారం సరియైన వాటా దక్కుతుందన్నారు. రాష్ట్రంలో కులాల లెక్క తేల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది ఎన్యుమరేటర్లతో సర్వే చేపడుతున్నామని, 50 ప్రశ్నలతో 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ సర్వే చేస్తారని, సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కులగణన తర్వాత బిసిలకు 52 శాతం రిజర్వేషన్లు దక్కే చాన్సు ఉందన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1పరీక్షల్లో 519 పోస్టులకు 33 వేల మంది అభ్యర్థులు హాజరు కాగా 57.11 శాతం బీసీలు ఎంపికయ్యారని గుర్తు చేశారు. ఓసీలు కేవలం 8.9శాతం మాత్రమే ఎంపికయ్యారు అన్నారు. గ్రూప్ 1 పరీక్షలపై జరిగిన రాద్ధాంతం ఒత్తిదేనని తేలిందన్నారు. ఎక్కువ శాతం బీసీలు ఎంపికవ్వడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. బీసీలకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు అనుమాల మహేష్, యువత రాష్ట్ర అద్యక్షులు బండి సంజీవ్, జిల్లా అధ్యక్షులు తొగరి సురేష్, నాయకులు ఎడ్ల రవి, డాక్టర్ రాజ్ కుమార్, అనిల్, కిషన్, బాలకృష్ణ, రాజేందర్, తోట కాంతయ్య, పూదరి కిషన్, దాసరి రాజేశం, కాపు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భారత శక్తి

మంగళవారం, 5 నవంబర్ 2024

# విమర్శలు మానండి.. అభివృద్ధికి సహకరించండి ఎంపి అనిల్ యాదవ్

హైదరాబాద్ ..నవంబర్ 4, (న్యూస్ పల్స్)

నరేంద్ర మోడీ తన అధికారిక ట్వీట్ నుంచి తెలంగాణ పైన చేసిన కామెంట్స్ ను డిలీట్ చేస్కోవడం తో తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ఆయన అంగీకరించినట్టు అయ్యిందని ఎంపి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ రాష్ట్రాల్లో ఎన్నికలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, కామెంట్స్ చేస్తూ ట్వీట్ చేశారు.. అందుకు బదులు ఇస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత 10 నెలల కాలంలో తెలంగాణ లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ రీ ట్వీట్ చేశారు. దీంతో రేవంత్ రెడ్డి ట్వీట్ ను చూసిన మోడీ తెలంగాణ లో జరుగుతున్న కార్యక్రమాలను వెరిఫై చేసుకొని ట్వీట్ ను డిలీట్ చేశారు. ఇప్పటికైనా మోడీ భజన బృందం తెలంగాణ అభివృద్ధిని చూసి విమర్శలు మానుకొని సహకరించాలని అన్నారు.

====================

# ఫ్లెక్సీలు కడుతూ విద్యుత్ షాక్ - నలుగురి మృతి ఉండ్రాజవరం

ఫ్లెక్సీలు కడుతూ విద్యుత్ షాక్ తో నలుగురు మృతి. వివాదాస్పదమైన విగ్రహావిష్కరణ, విగ్రహావిష్కరణ రోజునే విషాదం మిగిల్చింది. విద్యుత్ షాక్ నలుగురిని విగత జీవులుగా మార్చింది. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు



గ్రామంలో సోమవారం తెల్లవారుజాము చోటుచేసుకున్న విషాద సంఘటన వివరాలు. గ్రామంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ఆది నుండి వివాదాల మయమైంది. ఇరు వర్గాల మధ్య ఘర్షణను లేవ దీసింది. చివరికి జిల్లా కలెక్టర్, ఆర్డిఓ వంటి ఉన్నతాధికారుల చొరవతో సమస్య తీరింది. ఎట్టకేలకు సోమవారం విగ్రహావిష్కరణ, అన్న సమారాధన కు ఏర్పాటు చేసుకున్నారు నిర్వాహకులు. ఈ ఏర్పాట్లే నలుగురి ప్రాణాలను బలిగొంది. భారీ ఏర్పాట్ల నేపథ్యంలో ఫ్లెక్సీలు కడుతున్న నలుగురు యువకులకు కరెంట్ షాక్ తగిలి, బొల్లా వీర్రాజు (25), కాశగాని కృష్ణ (23), పామర్తి నాగేంద్ర (25), మారిశెట్టి మణికంఠ పెద్దయ్య(29) సంఘటన స్థలం లోనే మరణించారు. మరో వ్యక్తి కోమటి అనంత రావు తీవ్రంగా గాయపడ్డాడు. వీరి ఇరువురిని హుటాహుటిన తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవారం తెల్లవారుజాము మూడు గంటలకు జరిగిన ఈ దుస్సంఘటన తో గ్రామంతో పాటు యావత్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

# మాజీ సర్పంచ్ ల అరెస్టులను, ఖండించిన మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మాజీ సర్పంచుల అరెస్టులను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్ లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముఖ్యమంత్రి ని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్ కు వస్తే వారిని అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికం. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తున్నది. ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచులను అరెస్టులు చేయడమేనా అని ప్రశ్నించారను. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచులకు మాత్రం బిల్లులు చెల్లించకపోవడంలో ఆంతర్యం ఏమిటి? అక్రమంగా నిర్బంధించిన, అరెస్టులు చేసిన మాజీ సర్పంచులు వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు

# తాటిపర్రు ఘటనపై మంత్రి నిమ్మలగ్భ్రాంతి

విజయవాడ

తూ.గో. జిల్లా ఉండ్రాజవరం మండలం, తాడిపర్రు ఘటనపై జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు గ్భ్రాంతి వ్యక్తం చేసారు. విద్యుదాఘాత మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. మృతుల కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# వైసీపీ సైలెంట్ ప్లానింగ్....

విశాఖపట్టణం, నవంబర్ 4,

మొన్నటి వరకు సైలెంట్ గా ఉన్న వైసీపీ నేతలు ఒక్కొక్కరుగా నేడు కూటమిపై విమర్శల జోరు సాగిస్తున్నారు. ఎన్నికల ఫలితాల షాక్ నుండి ఇప్పుడిప్పుడే వైసీపీ నేతలు కోలుకుంటున్నారని చెప్పవచ్చు. కేవలం 11 సీట్లకే వైసీపీ పరిమితం కాగా, మాజీ సీఎం జగన్ ఇటీవల నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ పాలన కాలంలో అంతా తానై ముందుండి నడిపించిన సజ్జల రామకృష్ణారెడ్డి కొద్దిరోజులు సైలెంట్ అయ్యారు. ఇటీవల టీడీపీ కార్యాలయంపై దాడికి సంబంధించి పోలీసుల విచారణకు సజ్జల హాజరయ్యారు. అప్పుడు కనిపించిన సజ్జల, తాజాగా కూటమి ప్రభుత్వం లక్ష్యంగా విమర్శల స్పీడ్ పెంచారని చెప్పవచ్చు. ఆదివారం తిరుపతిలో జరిగిన వైసీపీ కార్యక్రమంలో పాల్గొన్న సజ్జల మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కనిపించడం లేదని, వాటి బదులుగా నిత్యం ఏదో ఒక అరాచక ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కక్షపూరిత రాజకీయాలకు ఊతమిచ్చే విధంగా వైసీపీ నేతలపై ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుందన్నారు. ఇసుక, మద్యం మాఫియాలకు అడ్డు లేకుండా పోయిందని, ఎవరికి తోచినంత వారు దోచుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ఊదరగొట్టిన కూటమి నేతలు, ప్రస్తుతం సైలెంట్ అయ్యారన్నారు. ఒకటో, రెండో పథకాలు అమలు చేసి తాము హామీలను నెరవేర్చాం అంటూ కూటమి నేతలు జోరుగా ప్రచారం సాగిస్తున్నారన్నారు. కేవలం 5 నెలల్లో ప్రభుత్వం రూ.53 వేల కోట్ల అప్పు చేసిందని, కానీ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదన్నారు. త్వరలోనే ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, పార్టీ కార్యకర్తలు అందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధిస్తుందని సజ్జల అన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని మాత్రం ఈసారి కూటమిపై ఘాటుగా కామెంట్స్ చేసి, విరుచుకుపడ్డారనే చెప్పవచ్చు. ముగ్గురు కాదు ముప్పై మంది వచ్చినా వైసీపీకి వచ్చే నష్టం లేదని, తమ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా పార్టీ కోసం శ్రమించి, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయాన్ని అందిస్తారన్నారు. ఎప్పుడూ ప్రధాని మోదీ లక్ష్యంగా విమర్శలు చేయని నాని ఈసారి మోదీ కూడా చంద్రబాబు, పవన్ లతో కలిసి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం



అధికారంలో ఉందని, చాలా వరకు నేతలు, అధికారులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారని, అటువంటి వారిని తమ పార్టీ అధికారంలోకి వస్తే, వదిలిపెట్టేది లేదని ఓ రేంజ్ లో నాని హెచ్చరించారు. అధికారంలో ఉన్నాం.. వైసీపీని అణచివేద్దాం అనుకుంటూ కూటమి నేతలు అడుగులు వేస్తున్నారని, అణచివేస్తే తలొగ్గే పార్టీ తమది కాదన్నారు. అలాగే చిత్తూరు సభలో వైసీపీ ఎంపీ విజయసాయి మాట్లాడుతూ.. జమిలీ ఎన్నికల గురించి జోస్యం చెప్పారు. 2027 చివరిలో ఎన్నికలు రాబోతున్నాయని, ఎన్నికల కోసం ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చిత్తూరులోని 14 నియోజకవర్గాల గెలుపు బాధ్యత భూమన కరుణాకర్ రెడ్డికే అప్పగిస్తున్నట్లు, కార్యకర్తలను ప్రాణంగా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక నేతలదే అంటూ విజయసాయి సూచించారు. ఇలా జమిలీ ఎన్నికల వార్తల నేపథ్యంలో వైసీపీ స్పీడ్ పెంచి అన్ని జిల్లాల క్యాడర్ ను బలోపేతం చేస్తుండగా, కూటమి మాత్రం పరిపాలనపై పూర్తి దృష్టి సారించి ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేర్చే పనిలో నిమగ్నమైంది. ఇప్పటికే దీపావళి కానుక కింద ఉచితంగా మూడు సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, త్వరలోనే మహిళలకు ఫ్రీ బస్ స్కీమ్ కూడా అమలులోకి తెచ్చే కార్యాచరణలో ప్రభుత్వం నిమగ్నమైనట్లు సమాచారం.

# గోదావరి పుష్కర ఏర్పాట్లు షురూ...

రాజమండ్రి, నవంబర్ 4, (న్యూస్ పల్స్)

కోట్లాది మంది పవిత్రంగా భావించే గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారైంది. దేశ విదేశాల నుంచి గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు. గోదావరి పుష్కరాలకు అంతా సిద్ధమవుతుంది. ఇంకా రెండేళ్లకు పైగానే సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే ప్రభుత్వం పుష్కరాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం ప్రారంభిస్తుంది. భక్తులకు ఏమాత్రం అసౌకర్యం కలగకుండా ఉండేలా అన్ని సౌకర్యాలతో పాటు భక్తులకు అన్ని రకాలుగా ఏర్పాట్లను చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. చేపట్టాల్సిన పనుల పైన నిర్ణయానికి వచ్చారు. ఈ సారి గోదావరి పుష్కరాలు2027 జూలై 23 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి పుష్కరాలు జరుగుతాయి. నదీ పుష్కరాలు పన్నెండేళ్లకు ఒకసారి అన్ని నదులను పూజించడం మన సంప్రదాయంగా వస్తుంది. అందులో భాగంగానే నదులకు హారతులివ్వడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పుష్కరాల సమయంలో అందులో స్నానమాచరిస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అందుకే పుష్కరాల కోసం భక్తులు కళ్లకు వత్తులు వేసుకుని మరీ ఎదురు చూస్తుంటారు. ఈ సారి పుష్కరాల కోసం ఎనిమిది కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తుంది. అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తుంది. గోదావరి జిల్లాల్లో పుష్కర ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో ప్రతిపాదలు అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. సుమారు రెండున్నరేళ్ల కంటే ఎక్కువ సమయం ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటి నుంచే పనులను ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. పుష్కర ఏర్పాట్ల పైన కీలక కసరత్తు చేశారు. పుష్కరాలకు వచ్చే భక్తులు అందరూ ఒకే ఘాట్‌లో



స్నానాలు చేసే అవసరం లేకుండా గోదావరి నదిలో ఎక్కడైనా స్నానాలు చేయొచ్చని ప్రచారం చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న 17 ఘాట్లకు రోజుకు 75,11,616 మంది వస్తారని అంచనా వేస్తున్నారు. మరో నాలుగు కొత్త ఘాట్లు అవసరమని అధికారులు గుర్తించారు. అలాగే వచ్చిన భక్తుల కోసం వసతి సదుపాయాలను కూడా గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానంగా ఎక్కువ మంది భక్తులు గోదావరి పుష్కరాలు అంటే రాజమండ్రికి ఎక్కువ మంది వస్తా?రు. అందుకోసం రాజమండ్రి నగర పరిధిలో గోదావరి ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించారు. కార్పొరేషన్ రోడ్ల అభివృద్ధికి రూ.456.5 కోట్లు, ఆర్అండ్‌బీ రోడ్లు, బ్రిడ్జిల అభివృద్ధికి రూ.678.76 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. సిటీ బ్యూటిఫికేషన్, ఐకానిక్ టూరిజం సైట్ ప్రాజెక్టు కోసం రూ.75 కోట్లతో ప్రతిపాదించారు. ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి గోదావరి పుష్కరాలకు జిల్లాను యూనిట్‌గా తీసుకుని శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని నిర్ణయించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేస్తామని ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది.

# తాడిపర్రు ఘటన మృతుల కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్ గ్రేషియ

విజయవాడ

తాటిపర్రు ఘటనపై మంత్రి కందుల దుర్గేష్‌గ్భ్రాంతి చేసారు. మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణ సందర్భంగా ఫ్లెక్సీలు కడుతుండగా కరెంట్ షాక్ కు గురై మృతి చెందిన మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.జ క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు అధైర్య పడవద్దని, ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ధైర్యం చెప్పారు.

====================

# కేదార్‌నాధ్ కు అఘోరీ...

అదిలాబాద్, నవంబర్ 4, కొన్ని రోజులుగా రాష్ట్రంలో హల్ చల్ చేస్తున్న మహిళా ఆఘోరీ రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయింది. స్వస్థలంలోనే ఆత్మార్పణ చేసుకుంటానంటూ కొన్ని రోజులుగా హడావిడి చేస్తున్న మహిళా అఘోరీ.. వివిధ కారణాలతో ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. ఇత ఈ రాష్ట్రంలో ఉండనంటూ కేథార్ నాథ్ వెళ్లిపోయింది. బెల్లంపల్లి మీదుగా కేథార్ నాథ్ వెళ్లిపోగా.. ఆమె



వాహనాన్ని సరిహద్దుల వరకు అనుసరించిన పోలీసులు.. అఘోరీ వెళ్లిపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

ఎక్కడి నుంచి వచ్చిందో తెలియకుండానే ఒక్కసారిగా కొండగట్టులో ప్రత్యక్షం అయ్యింది. అప్పటి వరకు అఘోరాలు మాత్రమే తెలిసిన జనానికి.. తాను మహిళా అఘోరీని అంటూ హడావిడి చేసింది. అంజన్నకు ప్రత్యేక పూజలు చేసిన ఆమె.. అక్కడి నుంచి సికింద్రాబాద్ లో కలకలం సృష్టించిన ముత్యాలమ్మ ఆలయం వద్ద ప్రత్యక్షమైంది. అక్కడ ప్రత్యేక పూజలు చేసి.. రాష్ట్ర వ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. రాష్ట్రంలోన దాదాపు అన్ని.. వార్త మాధ్యమాలతో పాటుగా సోషల్ మీడియాలో ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇస్తూ.. హల్ చల్ చేసింది. అనంతరం సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి దగ్గర ఆత్మార్పణ చేసుకుంటానంటూ ప్రకటించింది. దాంతో అప్రమత్తమైన పోలీసులు.. కేదార్ నాథ్ నుంచి తిరిగి వస్తున్న సమయంలో సిద్దిపేట దగ్గర అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ఆమె సొంత గ్రామమైన మంచిర్యాల జిల్లా కుశ్నపల్లిలోని ఇంటికి తరలించి గృహనిర్బంధం చేశారు. ఇలా వరుస ఘటనల తర్వాత.. పోలీసుల హెచ్చరికలు, భక్తులం అంటూ కొంత మంది అఘోరీ ఆత్మార్పణ చేసుకోవద్దని కోరారు. దాంతో.. ఆమె చేసిన శపథం నుంచి వెనక్కి తగ్గారు. తాను ఇక కనిపించనంటూ.. కేథార్ నాథ్ వెళ్లిపోయారు.

# సామర్లకోట భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

సామర్లకోట

కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో పంచారామాలో ఒకటైన కాకినాడ జిల్లా సామర్లకోట శ్రీ.కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# జనవరిలో పంచాయితీ ఎన్నికలు

హైదరాబాద్, నవంబర్ 4, (న్యూస్ పల్స్)

అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారం మారిపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరి సత్తా ఏంటో తేలిపోయింది. తెలంగాణలో ప్రధాన పార్టీలు ఇప్పుడు మరో అగ్నిపరీక్షకు సిద్ధమవుతున్నాయి. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల జాతరకు.. త్వరలోనే తెరలేవబోతోంది. కొత్త సంవత్సరంలోపే ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. సర్పంచ్ ఎన్నికలకు డిసెంబర్ నెలలోనే ముహూర్తం ఫిక్స్ చేసినట్లు స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. 2025 జనవరి నెలలో గ్రామాలకు కొత్త సర్పంచ్‌లు వస్తారంటూ మీడియా చిట్‌చాట్‌లో స్పష్టం చేశారు. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంకావాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశించారు. ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని ఎస్‌ఈసీ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 12 వేల 751 గ్రామ పంచాయతీల పదవీకాలం ఈ ఏడాది జనవరిలోనే ముగిసింది. అప్పటి నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోంది. పంచాయతీ ఎలక్షన్లు నిర్వహించకపోవటంతో రాష్ట్రానికి రావాల్సిన రూ.1,800 కోట్ల నిధులు కేంద్రవద్దే ఉండిపోయాయి. దీంతో సత్వరమే ఎన్నికలను నిర్వహించి, ఆ నిధులను తెచ్చుకోవాలని భావిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ. 2025లో నిర్వహించబోయే అన్ని ఎన్నికలకు ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే రూపొందించింది. మరోవైపు ఈనెల ఆరు నుంచి సమగ్ర కుల గణన ప్రారంభం కానుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను త్వరలోనే ఎంపిక చేస్తామని ప్రకటించారు మంత్రి పొంగులేటి. దీన్నిబట్టి పంచాయతీ నగరాకు అధికార పార్టీ ఇప్పటికే సన్నద్ధమయినట్టు కనిపిస్తోంది. రాష్ట్రంలో బీసీల లెక్క తేలాల్సిందే.. వాళ్లకు దక్కాల్సిన




వాటా దక్కాల్సిందే అని ఎన్నికలకు ముందునుంచీ చెబుతూ వస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఆ దిశగానే సమగ్ర కులగణన చేపట్టింది. ప్రభుత్వం చేపట్టిన కులగణన నవంబర్ 30తో ముగియనుంది. ఆ రిపోర్ట్ ఆధారంగా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేసి స్థానిక ఎన్నికలను నిర్వహించనుంది రేవంత్ రెడ్డి సర్కార్. అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవే కావడంతో వీటిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది కాంగ్రెస్ పార్టీ. ఎన్నికలకు ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్న అధికార పార్టీ..భారీ సంఖ్యలో తన మద్దతుదారులను గెలిపించుకునే వ్యూహంలో ఉంది. రుణమాఫీ కార్యక్రమంతో పాటు సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పంచాయతీ ఎన్నికల్లో కలిసొస్తాయన్న ధీమాతో ఉంది అధికారపార్టీ. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటిన బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లోనూ పట్టు నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్‌లో సత్తాచాటిన కారుపార్టీ.. పంచాయతీ ఎన్నికల్లో విజయంతో గ్రామీణ ప్రాంతాల్లోనూ తమ బలం తగ్గలేదని నిరూపించుకోవాలనుకుంటోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భారాన్ని ఈ ఎన్నికల్లో దించుకోవాలన్న వ్యూహంతో ఉంది ప్రతిపక్ష బీఆర్ఎస్. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలం పుంజుకున్న బీజేపీకి కూడా పంచాయతీ, స్థానిక సంస్థలు సవాలుగా మారబోతున్నాయి. క్షేత్రస్థాయిలోనూ బలం ఉందని నిరూపించుకోవాలంటే స్థానిక సంస్థల్లో కూడా సత్తా చాటాల్సి ఉంటుంది. ఒకరికిద్దరు కేంద్రమంత్రులున్నా పార్టీ రాష్ట్ర సారథిపై నాయకత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలు కావటంతో త్వరగా కొత్త అధ్యక్షుడెవరో తేలిస్తే ఎన్నికలకు సిద్ధంకావచ్చంటోంది ఆ పార్టీ కేడర్. మొత్తానికి 11 నెలల గ్యాప్ తర్వాత మళ్లీ తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలుకాబోతోంది. గల్లీదాకా పార్టీజెండా ఎగిరే ఎన్నికలు కావటంతో మూడు ప్రధానపార్టీలకూ అత్యంత కీలకం కాబోతున్నాయి.

# యోగి ఆదిత్యనాథ్ కు రాజీనామా చేయాలని వార్నింగ్

లక్నో, నవంబర్ 4, (న్యూస్ పల్స్)

దేశంలో ఇటీవల బెదిరింపు ఫోన్‌కాల్స్, మెయిల్స్ పెరుగుతున్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో విమానాలకు బాంబు బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయి. ఇక మహారాష్ట్రలో ఎన్‌సీపీ నాయకుడు మాజీ మంత్రి, ఎన్సీపీ(అజిత్ పవార్) నాయకుడు బాబా సిద్దిక్ బాంద్రాలో కాల్చి చంపబడ్డారు. నటుడు సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపులు వచ్చాయి. తాజాగా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రికి



ముప్పు కూడా వచ్చింది. ముంబై ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూమ్ యొక్క వాట్సాప్ హెల్ప్‌లైన్ నంబర్‌కు శనివారం(నవంబర్ 2న) సాయంత్రం గుర్తు తెలియని నంబర్ నుంచి మెస్సేజ్ వచ్చింది. యోగి ఆదిత్యనాథ్ పది రోజుల్లో రాజీనామా చేయకపోతే 'బాబా సిద్దిక్ లాగా హతమారుస్తామని అందులో ఉంది. ఉలిక్కిపడిన ముంబై పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. మెస్సేజ్ పంపిన వ్యక్తిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ముంబై పోలీసులకు కొన్ని వారాలుగా బెదిరింపు ఫోన్స్, మెస్సేజ్‌లు వస్తున్నాయి. మొన్నటి వరకు విమానాలకు బాంబు బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా యూపీ సీఎంను చంపుతామన్న మెస్సేజ్ వచ్చింది. అంతకు ముందు బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ తమకు డబ్బులు చెల్లించకపోతే చంపుతామని మెస్సేజ్ పంపారు. ఈ సంవత్సరం ప్రారంభంలో నటుడి ఇంటి ఆవరణలో కాల్పులు కూడా జరిగాయి. ఈ క్రమంలో పోలీసులు బెదిరింపు మెస్సేజ్ పంపిన వ్యక్తిని ముంబై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు జంషెడ్‌పూర్‌లో కూరగాయల అమ్మకందారుడు, నోయిడాకు చెందిన పచ్చబొట్టు కళాకారుడుగా గుర్తించారు. తర్వాత ఒక మెస్సేజ్ జీషాన్ జిద్దిక్, తర్వాత బాబా సిద్దిక్ కుమారుడు బాంద్రా ఎమ్మెల్యేకు కూడా బెదిరింపు మెస్సేజ్ వచ్చింది. అక్టోబర్ 12న మాజీ మంత్రి కొడుక కార్యాలయానికి సమీపంలో కాల్చి చంపారు. దీని వెనుక జైల్లో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా హస్తం ఉందని గుర్తించారు. ఎన్‌సీపీ నేత సిద్దికి హత్యకు ప్రధాన కారణం అతను సల్మాన్‌ఖాన్‌కు దగ్గరగా ఉండడమే కారణమని బిష్ణోయ్ ముఠా నుంచి మెస్సేజ్ వచ్చింది. తర్వాత సల్మాన్‌ఖాన్‌కు కూడా బెదిరింపు మెస్సేజ్‌లు వచ్చాయి. హమ్ సాత్ సత్ హైన్ కాల్పులు జరిపిన సందర్భంగా రాజస్థాన్‌లో జరిగిన బ్లాక్‌బక్ వేట కేసులో ఆయన పాల్గొనడంతో లారెన్స్ బిష్ణోయి ముఠా కూడా ఏప్రిల్‌లో సల్మాన్ ఖాన్ ఇంటి వెలుపల కాల్పుల వెనుక ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# సదర్ సమ్మేళనాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు కృతజ్ఞతలు - మేకల మారుతి యాదవ్

కమాన్ పూర్‌తెలంగాణలో యాదవుల అతి ముఖ్యమైన జీవనాధారం అయినా పాడి పరిశ్రమ, ఆ జీవాలతో యాదవుల జీవితంలో విడదీయరాని అనుబంధం ఉంటుంది దానికి గుర్తుగా దీపావళి పండుగ తర్వాత రెండో రోజు జరుపుకొనే పాడి పరిశ్రమకు సంబంధించిన జీవాలను అలంకరించి వాటిని పూజించే సంప్రదాయం స్వాతంత్రం రాకముందు నిజాం కాలం నుంచి కొనసాగుతుంది. అట్టహాసంగా జరుపుకునే యాదవుల సదర్ సమ్మేళనాన్ని పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు శనివారం నవంబర్ 02న రోజున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సదర్ సమ్మేళనాన్ని ప్రతి ఏడాది రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను శాంతి కుమారి ఆదేశించారు. ఇట్టి గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గారికి యాదవ సమాజం పక్షాన మేకల మారుతి యాదవ్ శనర్ధులు తెలియజేశారు. యాదవులందరూ ఐక్యతతో ఉండి సదర్ సమ్మేళనాన్ని ప్రతి గ్రామ గ్రామాన పండగల నిర్వహించాలని కోరారు.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో వరిధాన్యం కొనుగోలు ప్రారంభం...

జమ్మికుంటజమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం సోమవారం ఉదయం ప్రారంభించారు.. జమ్మికుంట లోని పాత వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్, ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు తీసుకువచ్చే వడ్లని ఆరబెట్టుకుని తీసుకురావాలని తేమశాతం 17% లోపు ఉన్నట్లయితేనే కొనుగోలు చేయడం జరుగుతుందని గ్రేడ్ ఏ రకం క్వింటాల్ 2320 రూపాయలు, సాధారణ రకం 2300 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తామని తెలిపారు..

# తెలంగాణ ప్రజల కన్నీళ్లను 'అగ్నిధార'గా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య -నేడు ఆయన వర్ధంతి

మహాకవి దాశరథి కృష్ణమాచార్య దాశరథిగా ఆయన సుప్రసిద్ధుడు. పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన దాశరథి ప్రాతఃస్మరణీయుడు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి ఇప్పటి ఉద్యమానికీ ప్రేరణనందిస్తున్న కవి దాశరథి. దాశరథి కృష్ణమాచార్య 1925 జూలై 22న వరంగల్ జిల్లా గూడూరు గ్రామంలో జన్మించాడు. ప్రస్తుతం ఈ గ్రామం ఖమ్మం జిల్లాలో ఉంది. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బిఎ చదివాడు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. ఉపాధ్యాయుడిగా, పంచాయితీ ఇన్స్పెక్టరుగా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేసాడు. సాహిత్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేసాడు. కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు రాసాడు. నిజాం పాలనలో రకరకాల హింసలనుభవిస్తున్న తెలంగాణాను చూసి చలించిపోయాడు. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడు. రైతుదే తెలంగాణము రైతుదే. ముసలి నక్కకు రాచరికంబు దక్కునే అని గర్జించాడు. దగాకోరు బటాచోరు రజాకారు పోషకుడవు, దిగిపొమ్మని జగత్తంత నగారాలు కొడుతున్నది, దిగిపోవోయ్, తెగిపోవోయ్ అని నిజామును సూటిగా గద్దిస్తూ రచనలు చేసాడు. నిరంకుశ నిజాము పాలన గురించి.. ఓ నిజాము పిశాచమా, కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని తీగలను తెంపి అగ్నిలో దింపినావు నా తెలంగాణ కోటి రతనాల వీణ ఎముకల్ మసిచేసి పొలాలు దున్ని భోషాణములన్ నవాబునకు స్వర్ణము నింపిన రైతుదే తెలంగాణము రైతుదే. ఆంధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాదులోని ఇందూరు కోటలో ఆయన్ని మరో 150 మందితో ఖైదు చేసి ఉంచింది నిజాము ప్రభుత్వం. ఆయనతోపాటు ఖైదులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నాడు. పళ్ళు తోముకోవడానికిచ్చే బొగ్గుతో జైలు గోడల మీద పద్యాలు రాసి దెబ్బలు తిన్నాడు. మంచి ఉపన్యాసకుడు. భావప్రేరిత ప్రసంగాలతో ఊరూరా సాంస్కృతిక చైతన్యం రగిలించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్మాతల్లో ఒకడు. 1953లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడుగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నిర్మించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా 1977 ఆగష్టు 15 నుండి 1983 వరకు పనిచేసాడు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెల్చుకున్నాడు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నాడు. మిర్జాగాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేర అనువదించాడు. తల్లి మీద, తల్లి తెలంగాణ మీద ఆయన రచించిన పద్యాలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి. 1987 నవంబరు 5 న దాశరథి మరణించాడు. చిత్ర పరిశ్రమకు దాశరథి ఆగమనం'ఇద్దరు మిత్రులు' చిత్రం ద్వారా సుప్రసిద్ధ గేయ రచయిత చిత్రపరిశ్రమకు పరిచయం అయ్యారు. ఆయనే దాశరథి. ఈ పరిచయానికి పూర్వం దాశరథి తాను తెలుగులోకి అనువదించిన గాలిబ్ గేయాలను అక్కినేని నాగేశ్వరరావుకు అంకితం చేశారు. ఆ సభకు బూర్గుల రామకృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. ఆ గేయ సంపుటిని మధుసూదనరావు చదివారు. ఆ శైలి ఆయనకు బాగా నచ్చింది.



మీరు సినిమాలకు పాటలు వ్రాయకూడదా? అన్నారు మధుసూదనరావు. అందుకు సమాధానంగా "నాకు సంగీత పరిజ్ఞానం లేదు కదా ఎలా?" అన్నారు దాశరథి. "అదంతా మేం చూసుకుంటాం. మీరు వ్రాస్తారా ?" అన్నారు మధుసూదనరావు. ఒ.కె. అన్నారు దాశరథి. ఆ మర్నాడు మద్రాసు ప్రయాణమయ్యారు. తొలిసారిగా సంగీత దర్శకుడు ఎస్.రాజేశ్వరరావుతో మ్యూజిక్ సిట్టింగ్‌లో పాల్గొన్నారు దాశరథి. ట్యూన్‌కు రాస్తారా ? లేక మీరు రాస్తే నేను ట్యూన్ కట్టుకోవాలా? అనడిగారు రాజేశ్వరరావు. ట్యూన్‌కు రాయటమంటే ఏమిటి? ఆశ్చర్యంగా అడిగారు దాశరథి. అంటే 'నేను 'సరిగమలు' వ్రాసి ఇస్తే దాని ప్రకారం మీరు పదాలు వేయటం ఒక పద్ధతి. మీరు వ్రాస్తే దానికి నేను ట్యూన్ కట్టుకోవటం రెండవ పద్ధతి. ఈ రెంటిలో ఏది మీకు ఈజీ చెప్పండి' – అన్నారు రాజేశ్వరరావు. సరే మీరే ట్యూన్ ఇవ్వండి. రాస్తాను. ఛాయిస్ రాజేశ్వరరావు గారికే ఇచ్చారు దాశరథి. ట్యూన్ ఇచ్చి అలా తమలపాకు బిగిద్దామని వెళ్లారు రాజేశ్వరరావు. పది నిముషాల్లో తిరిగి వచ్చేసరికి 'రెడీ' అన్నారు దాశరథి. అప్పుడేనా? అని ఆశ్యర్యపోతూనే హార్మోనియంలో రాగాలాపన చేసి సరిచూసుకున్నారు రాజేశ్వరరావు. ఆయన ఆశ్చర్యానికి అంతులేదు. వెంటనే చరణాలకు ట్యూన్ ఇచ్చి ఇలా పక్కకు వెళ్లి మధుసూదనరావు చెవులో గుసగుసగా చెప్పారు. "అమ్మో ! ఈయన అఖండుడండీ. నేను ఇచ్చింది చాలా కష్టమైన ట్యూన్. పది నిముషాల్లో రాసి పడేసారంటే నమ్మండి" అంటూ తెగ మెచ్చుకున్నారు రాజేశ్వరరావు. ఈవిధంగా దాశరథి కలం నుండి జాలువారిన తొలి సినిమా పాట 'ఖుషీఖుషీగా నవ్వుతూ చెలాకి మాటలు రువ్వుతూ', 'పాడవేల రాధికా' అంటూ సాగింది. "ఖుషీ ఖుషీగా నవ్వుతూ" పాట ట్యూన్ ఒక ఇంగ్లీషు ఆల్బమ్ నుండి తీసుకున్నారు రాజేశ్వరరావు గారు. హైదరాబాద్‌లో ఉంటూ ఇక్కడి 'ఖవ్వాలి' పాటల తీరుతెన్నులు తెలిసిన వారు కావటంతో చిత్రంలోని ఒక ఖవ్వాలి పాటను కూడా ఆయనతో వ్రాయించారు. "నవ్వాలి నవ్వాలి నీ నవ్వులు నాకే ఇవ్వాలి" అన్న ఈ పాట "ఇద్దరు మిత్రులు" చిత్రంలోని తొలి పాట. అలా ఆయన వెండితెరపై గీతాలను శ్రోతలకు రుచి చూపించారు.

# తెలుగు రాష్ట్రాలకు పెరిగిన జీఎస్టీ ఆదాయం

న్యూఢిల్లీ, నవంబర్ 4 (న్యూస్ పల్స్)

ఆంధ్రప్రదేశ్‌లో రూ. 3,815 కోట్లు, తెలంగాణలో రూ. 5,211 కోట్లు జీఎస్టీ వసూలు అయినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2024 అక్టోబర్ వరకు ఎస్‌జీఎస్‌టీ నిధులు ఆంధ్రప్రదేశ్‌కు రూ. 19,171 కోట్లు ఇచ్చినట్లు, తెలంగాణకు రూ. 25,306 కోట్లు ఇచ్చినట్లు తెలిపింది. అక్టోబర్- 2024 కు సంబంధించిన జీఎస్టీ వసూలు దేశవ్యాప్తంగా రూ. 1,42,251 కోట్లు వసూలు అయ్యాయని, గతేడాది అక్టోబర్‌లో రూ. 1,28,582 కోట్లు వసూలు అయ్యాయని కేంద్రం తెలిపింది. ఈ ఏడాది ఏకంగా




10.63 శాతం వసూళ్లు పెరిగాయని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో గతేడాది అక్టోబర్ రూ. 3,493 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది అక్టోబర్‌లో రూ. 3,815 కోట్లు పెరిగిందని, పెరుగుదల 12 శాతం నమోదు అయిందని కేంద్రం తెలిపింది. తెలంగాణలో గతేడాది అక్టోబర్‌లో రూ. 4,868 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది అక్టోబర్‌లో రూ. 5,211 కోట్లు వసూలు అయిందని, పెరుగుదల 7 శాతం నమోదు అయిందని పేర్కొంది. ఈ ఏడాదిలో అక్టోబర్ వరకు ఎస్‌జీఎస్‌టీ నిధులు ఆంధ్రప్రదేశ్‌కు రూ. 19,171 కోట్లు ఇచ్చినట్లు, తెలంగాణకు రూ. 25,306 కోట్లు ఇచ్చినట్లు పేర్కొంది. ఏపీకి గతేడాది అక్టోబర్ వరకు రూ. 18,488 కోట్లు ఎస్‌జీఎస్‌టీ నిధులు ఇవ్వగా, ఈ ఏడాది నాలుగు శాతం నిధులు పెరిగాయి. తెలంగాణలకు గతేడాది అక్టోబర్ వరకు రూ. 23,478 కోట్లు ఇవ్వగా, ఈ ఏడాది ఎనిమిది శాతం నిధులు పెరిగాయి. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ ఏడాది అక్టోబర్ వరకు రూ. 5,555,227 కోట్లు సీజీఎస్‌టీ నిధులను విడుదల చేసింది. గత ఏడాది అక్టోబర్ వరకు రూ. 4,97,562 కోట్లను విడుదల చేసింది. అంటే గతేడాది కంటే, ఈ ఏడాది 12 శాతం సీజీఎన్‌టీ నిధులను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు సెంట్రల్ పూల్ కింద 1,76,254 జీఎస్‌టీ ఖాతాల నుంచి సీజీఎస్‌టీ రూ. 3,478 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ. 4,449 కోట్లు, ఐజీఎస్‌టీ రూ. 5,421 కోట్లు, సెస్ రూ. 1,631 కోట్లు, మొత్తం రూ. 14,980 కోట్లు వసూలు అయింది. స్టేట్ పూల్ కింద 2,44,326 జీఎస్‌టీ ఖాతాల నుంచి సీజీఎస్‌టీ రూ. 3,122 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ. 3,967 కోట్లు, ఐజీఎస్‌టీ రూ. 4,165 కోట్లు, సెస్ రూ. 124 కోట్లు, మొత్తం రూ. 11,377 కోట్లు వసూలు అయింది. మొత్తం సెంట్రల్, స్టేట్ పూల్ కింద సీజీఎస్‌టీ రూ. 6,600 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ. 8,416 కోట్లు, ఐజీఎస్‌టీ రూ. 9,586 కోట్లు, సెస్ రూ. 1,755 కోట్లు, మొత్తం రూ. 26,357 కోట్లు వసూలు అయింది. ఏపీలో సెంట్రల్ పూల్ కింద 3.5 శాతం, స్టేట్ పూల్ కింద 4.9 శాతం, మొత్తంగా 4.1 శాతంగా జీఎస్‌టీ వసూళ్లు పెరిగాయి. తెలంగాణలో 2024 ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు సెంట్రల్ పూల్ కింద 2,23,832 జీఎన్‌టీ ఖాతాల నుంచి సీజీఎస్‌టీ రూ. 4,571 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ. 5,599 కోట్లు, ఐజీఎస్‌టీ రూ. 4,896 కోట్లు, సెస్ రూ. 2,662 కోట్లు, మొత్తం రూ. 17,729 కోట్లు వసూలు అయింది. స్టేట్ పూల్ కింద 3,09,097 జీఎస్‌టీ ఖాతాల నుంచి సీజీఎస్‌టీ రూ. 5,051 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ. 6,490 కోట్లు, ఐజీఎస్‌టీ రూ. 5,743 కోట్లు, సెస్ రూ. 952 కోట్లు, మొత్తం రూ. 18,195 కోట్లు వసూలు అయింది. మొత్తం సెంట్రల్, స్టేట్ పూల్ కింద సీజీఎస్‌టీ రూ. 9,581 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ. 12,089 కోట్లు, ఐజీఎస్‌టీ రూ. 10,639 కోట్లు, సెస్ రూ. 3,615 కోట్లు, మొత్తం రూ. 35,924 కోట్లు వసూలు అయింది. ఏపీలో సెంట్రల్ పూల్ కింద 7.3 శాతం, స్టేట్ పూల్ కింద 3.2 శాతం, మొత్తంగా 5.2 శాతంగా జీఎస్‌టీ వసూళ్లు పెరిగాయి

# రష్యాకు మద్దతుగా ఉత్తరకొరియా

మాస్కో, నవంబర్ 4, (న్యూస్ పల్స్)

ప్రపంచంలో ప్రమాదకరమైన దేశాధినేతల్లో ఇద్దరు అయిన రష్యా ప్రెసిడెంట్ పుతిన్, ఉత్తర కొరియా నియంత కిమ్ యుద్ధంలో చేతులు తలిపారు. ఉక్రెయిన్ పై రష్యా చేస్తున్న పోరాటానికి ఉత్తర కొరియా తరపున పదివేల మంది వరకూ సైనికుల్ని పంపాలని నిర్ణయించింది. ఉక్రెయిన్‌తో రెండున్నరేళ్లుగా రష్యా యుద్ధం చేస్తోంది. ఈ యుద్ధంలో రష్యా కొన్ని వేల మంది సైనికుల్ని కోల్పోయినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో సైనికుల కొరత ఏర్పడిందేమో కానీ తానున్నానంటూ మిత్రుడు కిమ్ స్నేహ హస్తం అందించారు. కిమ్ జోంగ్ ఉన్ క్రూరమైన ఉత్తరకొరియా నియంతగా పేరు పొందారు. ఆయనకు చైనా, రష్యాతో తప్ప ఏ దేశంతోనూ సంబంధాలు ఉండవు. ఆ రెండు దేశాల అధినేతలో ఫ్రెండ్ షిప్ కొనసాగిస్తారు. వెళ్తే ఆయన పర్యటనలు ఆ రెండు దేశాలకే ఉంటాయి. ఆ దేశాల అధ్యక్షులే ఉత్తరకొరియాకు వెళ్తారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు గా ఉన్నప్పుడు ఆయనతో చర్చలు జరిపారు కానీ ఏ మాత్రం వర్కవుట్ కాలేదు. ఇద్దరూ విచిత్రంగా తిట్టుకునేవారు. ఆ ఎపిసోడ్ అలాగే ఉండగానే రష్యా కోసం ఉత్తర కొరియా సైనికుల్ని పంపాలని నిర్ణయించుకున్నారు. ఓ వైపు దక్షిణ కొరియా తమ దేశంపై యుద్ధం చేస్తుందేమోనని.. తమ నాయకుడిపై హత్యాయత్నం చేస్తున్నారే?మోనని ఉత్తర కొరియా సైన్యం అనుమానిస్తోంది. అందుకే తమ దేశ సరిహద్దుల్ని రోడ్డు, రైలు మార్గాల్ని తవ్వేశారు. దక్షిణ కొరి?యా తమ దేశంపై దండెత్తాలని చూస్తే అణుబాంబులు వేస్తామని హెచ్చరికలు చేస్తూ ఉంటారు. మరో వైపు పుతిన్ కూడా అదే చెబుతున్నారు. ఉక్రెయిన్ కు అతి పెద్ద ఆయుధాలు ఇవ్వాలని ఇటీవల నాటో కూటమి నిర్ణయించింది. ఈ నిర్ణయంపై పుతిన్ ఫైర్ అవుతున్నారు. తమ దేశంపై దాడి చేయడానికి ఆయుధాలిచ్చే దేశాలు కూడా తమకు శత్రువులేనని వాటిపై అణుబాంబులు వేయడం తమ విధానంలో భాగమేనని కూడా ప్రకటించుకున్నారు. అలా చేయడమే కాదు.. అణుబాంబులు వేసేందుకు ప్రాక్టీస్ కూడా చేస్తున్నారు. ఈ క్రమంలో ఉత్తర కొరియా కూడా రష్యాతో చేతులు కలుపుతోంది. ఓ వైపు మధ్య ప్రాచ్యంలో అల్లకల్లోలం కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో అన్ని దేశాలు ఒకే సారి ఉద్రిక్త పరిస్థితులు తీసుకు వస్తే అది మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుంది. అణు అస్త్రాలు ఉన్న ఉత్తరకొరియా, రష్యా అధ్యక్షులు తర్వాత ఏం జరుగుతుందా అన్న అంశాలను పట్టించుకోరు. అందుకే ప్రపంచం అంతా ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళనలో ఉంది.

# మూలపాడు క్రికెట్ స్టేడియం కు త్వరలో మంచి రోజులు ఎంపీ కేసినేని శివనాద్ చిన్ని

ఇబ్రహీంపట్నం

మూలపాడు గ్రామంలో గల గోకరాజు లైలా గంగరాజు క్రికెట్ స్టేడియాన్ని ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని సోమవారం ఉదయం సందర్శించారు. క్రికెట్ స్టేడియంలో గల అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. స్విమ్మింగ్ పూల్, యు స్టోర్ రూముల శుభ్రత గా ఉండాలని స్టేడియం మేనేజర్ల పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

తరువాత మీడియాతో మాట్లాడిన కేసినేని శివనాద్ మూలపాడు క్రికెట్ స్టేడియం కు త్వరలో మంచి రోజులు రానున్నాయని ప్రస్తుతం ఉన్న రెండు క్రికెట్ స్టేడియం లే కాకుండా అదనంగా మరొక పిచ్ ను కూడా ఏర్పాటు చేయటానికి అధికారులతో సంప్రదింపులు చేశామన్నారు. మూలపాడు వాసులకు మరో శుభవార్త చెప్పిన ఎంపీ కేసినేని శివనాథ్ త్వరలో మూలపాడు గ్రామానికి మరో క్రొత్త క్రీడను తీసుకురాబోతున్నామని అదే గోల్ఫ్ కోర్టు అన్నారు దీనివల్ల ఇబ్రహీంపట్నం మండలంలోని దాదాపు 400 ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందిఅన్నారు. స్టేడియం కు వచ్చే రోడ్లను విస్తృతపరచాలని అందుకు కావాల్సిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులకు ఆదేశించారు ఈ మేరకు స్థానిక నాయకులు మూలపాడు క్రికెట్ స్టేడియం కి రావడానికి సుమారు మూడు దారులు ఉన్నాయని వాటిని అధికారులు ఆదేశిస్తే త్వరలో పూర్తిచేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా క్రీడాకారులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయనున్నామన్నారు

# ద్రాక్షారామ ఆలయానికి పోటెత్తిన భక్తులు

రామచంద్రపురంకార్తీక మాసం మొదటి సోమవారం కావడం తో ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునే ఇక్కడ కు విచ్చేసి సప్తగోదావరిలో పుణ్య స్నానాలు చేసి, ఆలయం లో శ్రీ అమ్మ వారిని శ్రీ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల పంచాక్షరీ నామం తో ఆలయం మారు మోగింది. మహిళలు అరటి డొప్పలు పై దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేసారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.

# కాలువలోకి దూసుకెళ్లిన బస్సు ప్రయాణికులకు గాయాలు

అనపర్తితూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పులగుర్త దగ్గర ఆర్టీసీ బస్సు అదుపుతప్పి కాలువలోకి దుసుకెళ్లింది. బస్సు కాకినాడ నుండి రావులపాలెం వెళ్తున్న సమయంలో ఘటన జరిగింది. ఆ సమయంలో 24 మంది ప్రయాణికులు వున్నారు. ముగ్గురికి గాయాలు అయ్యాయి. వారిని రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వైద్యులు సమయపాలన పాటించాలి : డిఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు



వెంకటాపూర్/ములుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ 4 (భారత శక్తి) : ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయాలని ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. ములుగు జిల్లావెంకటాపూర్ (రామప్ప) మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు సందర్శించి వార్డుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలని మాతా శిశు ఆరోగ్యం లో గర్భిణీ స్త్రీల నమోదు వంద శాతం చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అయ్యేటట్టు చూడాలని, సి. సెక్షన్ రేటును తగ్గించాలని తెలిపారు. అదేవిధంగా ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లోని రోజువారి ఓ.పి సేవలు, ఈ సంజీవని సేవలు పెంచాలని, హెల్త్ మేళా కార్యక్రమాలను రెగ్యులర్ గా నిర్వహించాలని ,అసంక్రమిక వ్యాధులు హైపర్ టెన్షన్, మధుమేహ పరీక్షలను చేసి ఆశా కార్యకర్తల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసే మందులు ప్రజలకు అందించాలని సిబ్బందికి సూచించారు .అదేవిధంగా వ్యాధి కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగు,చికెన్ గున్యా లాంటి వ్యాధులపై నిరంతర నిఘాట్ కార్యక్రమాలైనా ఆంటీ లార్వా మేజర్స్ ను చేయాలని, సిబ్బందికి తెలిపారు. టీబి నియంత్రణ కార్యక్రమాలలో తెమడ పరీక్షలు, కేసుల నమోదు, కేసులను ఆన్లైన్ చేయడము మొదలగు కార్యక్రమాలను నిర్వహించాలని డి ఎం ఎన్ హెచ్ ఓ గోపాల్ రావు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ఫార్మసిస్టు, ఆరోగ్య కార్యకర్తలు ,ఎన్సిడి స్టాప్ నర్సు,ఆశా కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.



బూర్గంపాడు, నవంబర్ 04 (భారతశక్తి): మండల పరిధిలోని లక్ష్మీపురం వ్యవసాయ మార్కెట్లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే పత్తిని ఎక్కువగా పండించి దిగుబడి ఇచ్చేది మన బూర్గంపాడు మండలమని గుర్తుచేశారు. సీసీఐ కేంద్రాన్ని మీ అందరి సమక్షంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని రైతు సోదరులకు 2024-25 సంవత్సరానికి సంబంధించి ప్రకటించిన మద్దతు ధర కింటాకు రూ. 7581 కేటాయించడం జరిగిందన్నారు. ఆ మద్దతు ధర పొందాలంటే సిసిఐ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా రైతులను ఇబ్బంది పెట్టకుండా తీసుకువచ్చిన పత్తికి కొర్రీలు పెట్టకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గంపూడి కృష్ణా రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పీసీసీ సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, మైనార్టీ జిల్లా చైర్మన్ మొహ్మద్ ఖాన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ, లక్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బెల్లంకొండ వాసుదేవరావు, బెల్లంకొండ రామారావు, కణితి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉనికిచర్ల వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు కనిపించని సీఈవో,ఇంచార్జి,ఏఈవో



భారతశక్తి ప్రతినిధి, హనుమకొండ, నవంబర్ 4:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు రైతులకు అందుబాటులో ఉండటం లేదని తెలిసింది.ఆరుకాలం రైతులు శ్రమకోర్చి పంటలను సాగు చేసిన తర్వాత వరిపంటని కోసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వస్తే అక్కడ పనిచేస్తున్న సంబంధిత అధికారులు ధర్మసాగర్ మండలం ఉనికిచెర్ల ప్రాథమిక వ్యవసాయ కేంద్రంకు చెందిన సీఈఓ రాజిరెడ్డి,కొనుగోలు కేంద్రం ఇంచార్జి ప్రవీణ్ కుమార్,ఏఈవో దివ్య,ఉనికిచెర్ల గ్రామానికి చెందిన హమాలీ ఇంచార్జి సంపత్ అందుబాటులో లేరని రైతులు తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలైన మంచినీటి వసతి,టార్పాలిన్స్,గోనె సంచులు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తంచేశారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,వ్యవసాయ శాఖ అధికారులు ఉనికిచెర్ల దాన్యం కొనుగోలు కేంద్రంలో సోమవారం అందుబాటులో లేని సీఈవో,ఏపీఎం,ఏఈవో లపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# స్విమ్మింగ్ రాష్ట్రస్థాయి పోటీలో మూడో స్థానంలో నిలిచిన శ్లోకాస్ శ్రీవాణి విద్యార్థి

## -అభినందించిన అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## -విద్యార్థికి నగదు బహుమానం అందజేసిన టిఎన్జీఎస్ జిల్లా నాయకులు

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 4:సంగారెడ్డి పట్టణానికి చెందిన శ్లోకాస్ శ్రీవాణి హై స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థి మహమ్మద్ అబ్దుర్ రహిమాన్ సిద్ధిఖ్ హైదరాబాదులో నిర్వహించిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఈతల పోటీలో మూడో స్థానంలో నిలిచిన మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ ను, అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అభినందించారు. ఇలాంటి పోటీల్లో రాష్ట్ర దేశస్థాయిలో మరింత ప్రతిభ కనబరిచి మంచి పేరు గావించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశిస్తున్నానని తెలిపారు.

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎండి జావిద్ అలీ 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఈతల పోటీలో మూడో స్థానంలో నిలిచిన మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ గెలవడం జిల్లాకే ఎంతో గర్వకారణం అని ఇప్పటివరకు స్విమ్మింగ్ లో సంగారెడ్డి జిల్లా నుండి ఏ ఒక్కరు కూడా పోటీలో నిగ్గలేదని రానున్న రోజుల్లో మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ రాష్ట్రస్థాయి దేశస్థాయిలో మరింత కృషిచేసి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరుకుంటున్నామని అందుకు విద్యార్థిని అభినందిస్తూ టీఎన్జీవోస్ పక్షాన అదనపు కలెక్టర్ చేతుల మీదుగా నగదు పురస్కారం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.



విద్యార్థులకు మానసిక ఒత్తిడిని అదిగమొంచడానికి క్రీడలు అత్యంత అవసరమని క్రీడల్లో ముందుకు రాణించేందుకు పాఠశాల తరపున విద్యార్థులకు పూర్తి మద్దతు ఉంటుందని ప్రిన్సిపల్ హసన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజ, డివైస్ ఓ కాసిం బేగ్, టిఎన్జిఎస్ కార్యదర్శి బి రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని తోళ్ల పరిశ్రమను వెంటనే ప్రారంభించాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి



మందమర్రి టౌన్, నవంబర్ 04,(భారత శక్తి): మందమర్రి పట్టణంలో సిపిఎం మంచిర్యాల జిల్లా 3వ మహాసభలు నవంబర్ 8,9 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి,పాలడుగు భాస్కర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,పైళ్ళ ఆశయ్య రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు జిల్లాలోని 18 మండలాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను వేలంపాటలు పెట్టి సింగరేణి ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం జరుగుతుంది.వేలం పాఠం రద్దుచేసి బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా మందమర్రి పట్టణం పరిధిలో తోళ్ల పరిశ్రమను నిర్మాణం చేసి, ప్రారంభం చేసి మళ్లీ దాన్ని మూసి వేయడం జరిగింది. వెంటనే తొళ్ళ పరిశ్రమను తెరిపించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకురావడం కోసం మహాసభలు వేదికగా నిర్వహించడం జరుగుతుంది.అదేవిధంగా మంచిర్యాల జిల్లా అభివృద్ధి కోసం,ప్రజలేఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో బలమైన పోరాటాలు నిర్వహించడానికి కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుంది. ఈ సమావేశంలో సంకె రవి సీపీఎం జిల్లా కార్యదర్శి, దూలం శ్రీనివాస్,గుల్లా బాలాజీ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో పలువురిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, నవంబర్ 04: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సోమవారం హైదరాబాద్ లోని ఎల్లారెడ్డి మండలానికి చెందిన పలువురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. అలాగే వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ కుమారుడు హైదరాబాదులోని బంజారాహిల్స్ స్టార్ ఆసుపత్రిలో హార్ట్ ప్రాబ్లమ్ తో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మహేందర్ కుటుంబాన్ని పరామర్శించి 5,000/- ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అదేవిధంగా సాతెల్లి గ్రామానికి చెందినా పుట్ట నాగయ్య చిన్న కుమారుడు కరెంట్ షాక్ తగలడంతో ఉస్మానియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి 5,000/- ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. పుట్ట నాగయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకొని వైద్య ఖర్చులకు మరింత ఆర్థిక సాయం అందిస్తాన హామీ ఇవ్వడం జరిగింది.అలాగే ఎల్లారెడ్డి పట్టణంలోని నాలుగో వార్డ్ అయినటువంటి దేవుని పల్లి గ్రామానికి చెందిన



మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగం శంకరయ్య వాళ్ల కోడలు యశోద హాస్పిటల్ లో అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొని వారికి 5,000/- ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించి మనోధైర్యం కల్పించడం జరిగింది.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 4:జిల్లా వ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు . సోమవారం ప్రజావాణి ఐసీసీ జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డి ఆర్ ఓ పద్మజా రాణి ,లకు విన్నవించారు . తమ సమస్యల పై తక్షణ పరిష్కారాలు చూపాలని అర్జీలు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదుదారులు హాజరైయ్యారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడారు . తమ సమస్యలను వివరంగా వినిపించిన ప్రతి ఫిర్యాదుదారుని, వారి అర్జీలను ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఫిర్యాదులు అన్లైన్ లో నమోదు చేయడం, వాటిని పర్యవేక్షించడం , సకాలంలో పరిష్కరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను ప్రతి శాఖల పరంగా ,వారికి చెందిన ప్రతినిధులైన అధికారులు తప్పనిసరిగా అప్డేట్ చేయాలని, పెండింగ్ ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో ముఖ్యంగా, ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు, అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఏ శాఖ అయినా తమకు సంబంధించిన సమస్యలపై సత్వరమే స్పందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సూచించారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 4: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడినన్ని తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. టార్పలీన్, ధాన్యపు బస్తాలను కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని సూచించారు. తూనికలు కొలతల శాఖ తూకపు యంత్రాలకు స్టాంపింగ్ చేసి సంబంధిత సర్టిఫికెట్లను అందజేయలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గర్గుల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, నవంబర్ 04: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అదనంగా హమాలీలను నియమించు కోవాలని అన్నారు. వరి ధాన్యం లో చెత్త లేకుండా జల్లెడ (ప్యాడి క్లీనర్) పెట్టాలని తెలిపారు. కొనుగోలు చేసే ముందు ధాన్యం తేమశాతం కొలవాలని తెలిపారు. ధాన్యం తూకంలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా ప్రతీ బస్తా 40.600 కిలోలు తూకం వేయాలని అన్నారు. తూకం వేసిన బస్తాలను లారీల్లో నింపి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, తహసీల్దార్ జనార్ధన్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# సి సి ఐ పత్తి కొనుగోళ్ల ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 4: నిర్మల్ జిల్లా బైంసా సి సి ఐ పత్తి కొనుగోళ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ను మార్కెట్ కమిటి పాలక వర్గం ఆహ్వానించడం తో కార్యాలయం లో కాసేపు పాలక వర్గంతో సమావేశం అయ్యారు. నూతనంగా నియామకమైన చైర్మన్, సిందే ఆనంద్ రావు పటేల్. వైస్ చైర్మన్, డైరెక్టర్ లను అభినందించారు.సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను మార్కెట్ కమిటి చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ తో పాటు డైరెక్టర్ లు శాలువా తో సత్కరించారు.కార్యక్రమంలో పలువురు రైతులు నాయకులు పాల్గొన్నారు..



# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, నవంబర్ 04: సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కలిశారు. ఈ సందర్భంగా, ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పెండింగ్ బిల్స్‌ను త్వరగా విడుదల చేయాలని డిప్యూటీ సీఎం ని కోరుతూ వినతి పత్రం అందచేయడం జరిగింది.అంతేకాక, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. అలాగే లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన భూమిని సిద్ధం చేశామని తెలిపారు.ఇట్టి విషయాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు.

# ప్రజల నుండి వచ్చిన దరఖాస్తును పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ దివాకర



ములుగుజిల్లా ప్రతినిధి, నవంబర్ 4 (భారత శక్తి) : ప్రజల నుండి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇంచార్జి సంపత్ రావు, ఆర్డీఓ ఎన్. వెంకటేష్ లతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు రెవిన్యూ శాఖ - 17,పెన్షన్లు - 20,ఇందిరమ్మ ఇళ్ల - 3ఉద్యోగ ఉపాధి కొరకు - 7,ఇతర శాఖలకు సంబంధించినవి - 15, మొత్తం 62 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి శాఖలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఈ విద్యుత్ శాఖ నాగేశ్వరరావు, డి ఎ ఓ తేజోవతి, డి డబ్లుఓ ఇంచార్జీ శిరీష, డిఎండిసి ఎస్ ఓ రాం పతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఆర్జీయూకేటీలో కృత్రిమ మేధస్సు పై అవగాహన సదస్సు

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 4: బాసర ట్రిపుల్ ఐటీ ఆర్జీయూకేటీ బాసర ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసర్చ్ చండీగఢ్ సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజులపాటు ఇంజనీరింగ్ విద్యలో కృత్రిమ మేధస్సు అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నారు. వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ గారి సహకారంతో అధ్యాపకులు విద్యార్థులకు కృత్రిమ మేధస్సు పై సదస్సును నిర్వహించడం గొప్ప పరిణామమని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ సాగి తెలిపారు. కృత్రిమ మేధస్సు ఇంజనీరింగ్ రంగాలలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, ప్రాజెక్టు నిర్వహణ వనరుల కేటాయింపులో కృత్రిమ మేధస్సును వాడటం. భద్రతా వ్యవస్థలు, డిజైన్ టూల్స్ తయారీ, ఆటోమేషన్ ఇంజనీరింగ్ రోబోటిక్స్ లో ఏఐ పాత్ర, పర్యావరణ అనుకూల పద్ధతులు ప్రోత్సహించడంలో ఏఐ స్థానం తదితర అంశాల గూర్చి సదస్సులో ఆచార్యులు, ప్రత్యేక నిపుణుల ద్వారా చర్చ జరుగుతుందని సమన్వయకర్త డాక్టర్ రాకేష్ నామాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# కామారెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాల్లోని గ్రంథాలయాలను సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, నవంబర్ 4: కామారెడ్డి నియోజకవర్గంలోని కామారెడ్డి,బిబిపేట్, దోమకొండ,మాచారెడ్డి, భిక్నూర్ మండల కేంద్రాల్లోని గ్రంథాలయాలను సందర్శించిన నూతనంగా ఎన్నికైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ, నూతన గ్రంథాలయ భవనాలకుఆధునికరించడానికి ప్రభుత్వంతో త్వరలో నిధులు మంజూరు చేయిస్తామన్నారు.ప్రతి గ్రంథాలయంలో అవసరమైన మేరకు స్టడీ మెటీరియల్స్ అందించే ప్రయత్నం చేస్తామన్నారు. చాలామంది దాతలు ముందుకు వస్తున్నారు వారి ద్వారా గ్రంథాలయాలకు ఎలాంటి లోటు రాకుండా చూస్తానని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా యూత్ అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ, తన సొంత నిధులతో కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రంథాలయానికి ఇంటర్నెట్ కలెక్షన్ తో పాటు వైఫై ని ఏర్పాటు చేస్తానన్నారు.ప్రతి గ్రంథాలయానికి తన వంతు విరాళంగా పదివేల రూపాయల చొప్పున అందించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు, సాహితీ వేత్తలకు గ్రంథాలయాలు అన్ని విధాలుగా ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు.రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ, రిటైర్డ్ ఉద్యోగులు, రచయితలు, మేధావులు గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ప్రతి గ్రంథాలయంలో మరుగుదొడ్లు, తాత్కాలిక మౌలిక వసతులు వెంటనే షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా సమకూర్చుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం యువత భవిష్యత్తు కోసం స్కిల్ యూనివర్సిటీలు స్పోర్ట్స్ యూనివర్సిటీలు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్. ఏర్పాటు చేస్తుందన్నారు. రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లాలోనీ అన్ని గ్రంథాలయాలను రోల్ మోడల్ గా తీర్చిదిద్ది నిరుద్యోగ యువతకు అవసరమయ్యే అన్ని స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉండేలా ప్రయత్నం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి, రైతులకు అందుబాటులో ప్యాడి క్లీనర్స్, తదితర ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, నవంబర్ 04: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులకు అందుబాటులో ప్యాడి క్లీనర్స్, తదితర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున తన క్యాంప్ కార్యాలయంలో పౌరసరఫరాలు, వ్యవసాయం, మార్కెటింగ్, గ్రామీణాభవృద్ధి, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 423 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని కేంద్రాల్లో రైతుల కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రతీ కేంద్రంలో ప్యాడి క్లీనర్స్, టార్పాలిన్స్, తూకం మిషన్లు, తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సన్నవడ్లు, దొడ్డు వడ్లు విడివిడిగా కొనుగోళ్లు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ను లారీల్లో టాగింగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. సి.ఎం.ఆర్. చేయని రైస్ మిల్లర్ల పై చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఉన్న హార్వెస్టర్స్ తో పంటలు కోత చేసే సమయంలో డ్రైవర్స్ కు పలు జాగ్రత్తలు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆర్. తిరుమల ప్రసాద్, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# లెదర్ పార్కుకు సంబంధించిన భూమిలో చెట్లను తొలగించి భూమిని చదును చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.



మందమర్రి టౌన్, నవంబర్ 04,( భారత శక్తి ): మందమర్రి పట్టణంలోని లెదర్ పార్కు సంబంధించిన భూమిలోని చెట్లను తొలగించి భూమిని చదును చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని మందమర్రి తహసిల్దార్ సతీష్ కు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ మాదిగ, లెదర్ పార్క్ కమిటీ అధ్యక్షులు కొలుగూరు విజయ్ కుమార్,అంబేద్కర్ సేన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పసుపునుటి రమేష్వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సర్వే నంబర్ 148/1లో 25 ఎకరాల భూమిని లెదర్ ఇండస్ట్రీ కొరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించినది. ఇట్టి భూమిలో లెదర్ పార్కు సంబంధించిన భవనము కూడా నిర్మాణం జరుపుకుంది. దీనిలో చాలామంది వృత్తి శిక్షణ కూడా తీసుకున్నారు. చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కొద్ది రోజుల క్రితం లెదర్ పార్కు 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని కూడా హామీ ఇచ్చారు. కానీ లెదర్ పార్కు సంబంధించిన భూమిలో ఒక కాంట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా లెదర్ పార్క్ ఆవరణలోని చెట్లను తొలగించి భూమిని చదును చేశాడు. ఆ స్థలం నుండి మట్టిని తోడి రోడ్లు వేయడం జరిగింది. ఈ లెదర్ ఇండస్ట్రీ ద్వారా చాలామందికి ఉద్యోగ అవకాశాలు కలిగి నిరుపేద జీవితాల్లో వెలుగులు నింపే పరిశ్రమ. ఎలాంటి సమాచారం లేకుండా లెదర్ పార్క్ లోకి కాంట్రాక్టర్ తన జెసిబి, చదును చేసే ట్రాక్టర్లతో ఈ విధంగా చేయడం చాలా అన్యాయం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే ఆ కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారు తుంగపిండి రాము, జిల్లా కోఆర్డినేటర్ గోర్కాటి సురేష్, మందమరి మండల అధ్యక్షులు జూల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొలిపాక సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి దూడపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరుని సన్నిధిలో మొక్కలు తీర్చుకున్న బండి సదానందం యాదవ్.






మంచిర్యాల, నవంబర్ 04,( భారత శక్తి): వేములవాడ రాజరాజేశ్వరి సన్నిధిలో సోమవారం అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి సదానందం మొక్కులు తీర్చుకున్నారు. దైవ సన్నిధిలో బండి సదానందం దంపతులు జోడు కోడెలను స్తంభాన్ని కట్టేసి... నిలువెత్తు బంగారం పంచిపెట్టి తమ మొక్కు తీర్చుకున్నారు . ప్రతి సంవత్సరం రాజరాజేశ్వరస్వామి సన్నిధికి వచ్చి మొక్కలు తీర్చుకోవడం అనావాయితీగా వస్తుందని, దేవుని సన్నిధిలో అన్ని మర్చిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుందని, రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు అందరికీ ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 4: నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. గోదాం నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు : సిద్ధిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



భారత శక్తి ప్రతినిధి, సిద్దిపేట, నవంబర్ 04:రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ తెలిపారు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. బావి దగ్గర,ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలని , నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు అని తెలిపారు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు ధాన్యం కుప్పకు తగిలి చనిపోవడం జరుగుతుందని తెలిపారు. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ కపిలేశ్వరాలయంలో విశేషపూజ హోమ మహోత్సవాలు ప్రారంభం



తిరుపతి జిల్లా ప్రతినిధి, నవంబర్ 4 (భారత శక్తి): తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం గణపతి హోమంతో విశేషపూజహోమ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హోమ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. గణపతి హోమం చేయడం వల్ల జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగుతాయని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం పంచమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, విభూదితో విశేషంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం గణపతిపూజ, పుణ్యహవచనం, వాస్తుపూజ, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, గణపతి హోమం, లఘుపూర్ణాహుతి నిర్వహించనున్నారు. నవంబరు 3, 4వ తేదీలలో కూడా గణపతి హోమం జరుగనుంది. నవంబరు 5వ తేదీ నుంచి శ్రీ సుబ్రమణ్యస్వామివారి హోమం :నవంబరు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్య స్వామివారి హోమం మూడు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. నవంబరు 7న సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం నిర్వహిస్తారు. అదేవిధంగా నవంబరు 8న శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం, నవంబరు 9న శ్రీ నవగ్రహ హోమం జరుగనున్నాయి. నవంబరు 10 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారిహోమం(చండీహోమం), నవంబరు 19 నుంచి 29వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హోమం(రుద్రహోమం) నిర్వహించనున్నారు. నవంబరు 29న శ్రీ శివపార్వతుల కల్యాణం చేపడతారు. నవంబరు 30న శ్రీకాలభైరవ స్వామివారి హోమం, డిసెంబరు 1న శ్రీచండికేశ్వరస్వామివారి హోమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. పవిత్రమైన కపిలతీర్థంలోని శ్రీకపిలేశ్వరస్వామివారి క్షేత్రంలో హోమాల్లో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమని అర్చకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ దేవేంద్రబాబు, ఏఈవో శ్రీ సుబ్బరాజు, సూపరింటెండెంట్లు శ్రీ కృష్ణవర్మ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాలక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని చదువులో ముందుండాలి: ఎస్ ఐ వి.హైమ, (షీ టీం)



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 4, (భారతశక్తి).రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మహిళల రక్షణ భద్రతకి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అది మా బాధ్యత అని షి టీమ్ యస్.ఐ. వి.హైమ అన్నారు. మంచిర్యాల లోని మిమ్స్ డిగ్రి కళాశాల విద్యార్తిని,విద్యార్థులకు సైబర్ క్రైమ్ / ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టాలు, భద్రత, ఆత్మహత్య లపైఈవ్ టీజింగ్, ర్యాగింగ్,అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా షి టీమ్ యస్ .ఐ. మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి చదువు తప్ప వేరు మార్గం లేదన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి వృత్తిలో నైపుణ్యత సంపాదించుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. అమ్మాయిల ని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే రామగుండం షి టీమ్ నంబర్ 6303923700 (లేదా )డయల్ 100, స్థానిక పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఎటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. కావున విద్యార్థినిలు విద్యార్థి దశలో సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకుని చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి, చదువుతూనే ఏదైనా సాధించవచ్చు అని ఉద్యోగాల్లో ఉన్నత స్థితిలో ఉంటారని తెలిపారు,ఉన్నత ఆశయాలు చదువులో ముందంజ సమాజంలో రేపు గొప్ప పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు యుక్త వయస్సు లో తాత్కాలిక ఆనందాల కోసం ఆకర్షణలకు ప్రలోభాలకు గుర్రై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, చిన్న చిన్న విషయాలకు ఆవేదనకు గుర్రై, కృంగి పోయి, ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు. క్రమశిక్షణ, పట్టుదల తో సామర్థ్యం, బాధ్యతతో పనులు నిర్వహించుకోవడం,పెద్దలను తల్లితండ్రులను గౌరవించడం మొదలగు విషయాలను అలవర్చుకోవాలన్నారు బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ యస్.ఐ వి.హైమ,షి టీం సిబ్బంది సతీష్,జ్యోతి మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పు చేయాలంటే భయపడేటట్లు పోలీసులు పని చేయాలి.

## ఆడపిల్లల కేసు విషయంలో చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలి.

## రాష్ట్ర హోం మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత





తిరుపతి ప్రతి నిధి, నవంబర్, 04 (భారత శక్తి ):- పద్మావతి మహిళా యూనివర్సిటీ సావేరి సెమినార్ హాల్ లో తిరుపతి, చిత్తూరు జిల్లాల పోలీస్ అధికారులతో ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలపై రాష్ట్ర గౌరవ హోం మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత సమీక్ష సమావేశం నిర్వహించి, అనుసరించవలసిన కార్యాచరణ పై దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర శాంతి భద్రతల ఐజి శ్రీ సి.హెచ్. శ్రీకాంత్ ఐపీఎస్., గారు, అనంతపురం రేంజ్ డీఐజీ డాక్టర్ షేముషి ఐపీఎస్., గారు, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారు మరియు చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు ఐపీఎస్., వారు పాల్గొని, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలు అమలవుతున్న విధివిధానాల గురించి రాష్ట్ర గౌరవ హోం మంత్రి గారికి వివరించారు. అనంతరం మంత్రి గారు మీడియాతో మాట్లాడుతూ,ఆడపిల్లలు, మహిళలపై అఘాయిత్యాల నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించాం. గంజాయి, ఎర్రచందనం వంటి స్మగ్లింగ్ నియంత్రణకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తాం. పోలీసు వ్యవస్థను సాంకేతికంగా బలోపేతం చేసి, నేరస్తులను కట్టడి చేస్తాం.ముఖ్యంగా పిల్లలపై అఘాయిత్యాలు నిర్మూలన ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తున్నది.అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉ పయోగించి నేరాలకు పాల్పడుతున్న వారిని కట్టడి చేస్తాము.అత్యాధునిక సీసీ కెమెరాలతో నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం.. వీటి ద్వారా దేవాలయాలు, ఆసుపత్రులు, మసీదులు, పాఠశాలలు, కళాశాలలు మొదలగు చోట్ల ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం.చెక్పోస్టుల వద్ద డ్రోన్స్, సీసీ కెమెరాలు తో నిరంతర నిఘా పెట్టి గంజాయి ఇసుక ఎర్రచందనం వంటివి స్మగ్లింగ్ జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటాం.ప్రతి సబ్ డివిజన్ కు బేసిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ తో కూడిన నైట్ విజన్ డ్రోన్స్ ను అందుబాటులో ఉంచుతున్నాం. మహిళల సంబంధిత నేరస్తులపై చాలా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ప్రజలకు జవాబుదారుతనంగా పోలీస్ వ్యవస్థ మరియు ప్రభుత్వం పని చేస్తున్నది. క్షేత్రస్థాయిలో పోలీసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సవాళ్లు గురించి, టెక్నాలజీ బలోపేతం చేసే విధానం గురించి, నేర నియంత్రణ కోసం అనుసరించాల్సిన కార్యాచరణ గురించి పోలీసు అధికారుల నుండి సూచనలను తీసుకున్నాం. వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం తరఫున ముందుకు వెళ్తాం. నేర నియంత్రణ చేయడంలో గాని, మహిళలు/ పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారి పట్ల గాని, హత్యలు ఆత్మహత్యలు ప్రేరేపించే వారి పట్ల కఠినంగా వ్యవహరించి..వారు నేరం చేయాలంటే భయపడే విధంగా క్రియాశీలకంగా సమర్థవంతంగా పనిచేసే విధంగా కార్యాచరణను చర్చించాం, అని రాష్ట్ర గౌరవ హోం మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారు తెలిపారు.

# హనుమకొండ జిల్లా టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ కన్వినర్ గా కేతిడి దీపక్ రెడ్డి నియామకం



భారతశక్తి ప్రతినిధి, హనుమకొండ, నవంబర్ 4:హన్మకొండ 59 వ డివిజన్ కు చెందిన కేతిడి దీపక్ రెడ్డిని హనుమకొండ జిల్లా టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ కన్వినర్ గా నియమిస్తూ టిపిసిసి మీడియా %డ% కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ చైర్మన్ సామ రాంమోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అట్టి నియామకపు పత్రాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా కేతిడి దీపక్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా కేతిడి దీపక్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీలో చురుకుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తున్న నన్ను నా సేవలు గుర్తించి నన్ను టిపిసిసి మీడియా %డ% కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ హన్మకొండ జిల్లా కన్వినర్ గా నియమించడం జరిగిందని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,టిపిసిసి మీడియా%డ%కమ్యూనికేషన్ సెక్రెటరీ గీత,పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడంలో నా వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి: కలెక్టర్ అభిలాష అభినవ్

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 4: కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ



ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని, శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని, పరిష్కారానికి సంబంధించిన వివరాలను సంబంధిత దరఖాస్తుదారులకి అందజేయాలన్నారు. అలాగే జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, గన్ని బ్యాగ్స్, టార్ప లీన్, వేయింగ్ మిషన్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ హాస్టలను నిరంతరం పర్యవేక్షించి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈనెల 6న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్ల నమోదు ప్రక్రియ గడువు ముగుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, నవంబర్ 04: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలు వారి సమస్యలపై ప్రజావాణిలో సమర్పించే అర్జీలను పరిశీలించి వారి పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని, తన పరిధిలో లేని సమస్యలపై ఉన్నతాధికారులకు విన్నవించాలని సూచించారు. ఈ రోజు వివిధ శాఖలకు చెందిన (67) అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఇంటింటి సర్వే ఈ నెల 6 నుండి ప్రారంభించడం జరుగుతుందని, ఎన్యుమరేటర్ లకు పవార్ పాయింట్ ద్వారా మండల స్థాయిల్లో శిక్షణ నిర్వహించాలని అన్నారు. 10 శాతం మందిని అదనంగా ఎన్యుమరేటర్ లను నియమించుకోవాలని తెలిపారు.

సర్వే చేసేందుకు కావలసిన స్టేషనరీ సామాగ్రి సమకూర్చాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ప్రతీ మండలంలో మాడల్ ఇళ్లు నిర్మించాలని తెలిపారు. వరి ధాన్యం సేకరణలో భాగంగా మండల, డివిజన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. తహసీల్దార్ , నాయబ్ తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ధాన్యం కొనుగులు కేంద్రాలను తనిఖీ చేయాలని తెలిపారు. ధాన్యం తేమ శాతం, తూకం, ధాన్యం రవాణా తదితర అంశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. వివిధ పత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలకు సంబంధిత అధికారులు రిజాయిన్డర్స్ సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారత శక్తి
మంగళవారం, 5 నవంబర్ 2024

# ఐపీఎల్ 2025 మెగా వేలం.. వేదిక, డేట్లు ఇవేనా?




: ఇండియన్ ప్రీమియర్ లీగ్ రిటెన్షన్ ఇప్పటికే ముగిసింది. ఫ్రాంచైజీలు గరిష్ఠంగా ఆరుగురిని రిటైన్ చేసుకున్నాయి. అలాంటి జట్లకు రైట్ టు మ్యాచ్ ఆప్షన్ ఉండదు. మిగిలిన జట్టు సభ్యులను మెగా వేలంలో కొనుగోలు చేయనున్నాయి. వచ్చే మూడేళ్ల కాలానికి ఆటగాళ్లను దక్కించుకుంటాయి. అయితే, ఈ మెగా వేలం ఎప్పుడు? ఎక్కడ? నిర్వహిస్తారనేది ఆసక్తికరంగా మారింది. దుబాయ్ వేదికగా క్రితం సారి వేలం పాట జరిగింది. ఈసారి మాత్రం సౌదీ అరేబియా రాజధాని రియాద్ వేదికగా నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆక్షన్‌ను నవంబర్ 24, 25 తేదీల్లో నిర్వహించే ఛాన్స్ ఉందని ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. అయితే, అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

నవంబర్ 22 నుంచి భారత్ – ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ టెస్టు మధ్యలోనే ఐపీఎల్ వేలం నిర్వహిస్తారని తెలుస్తోంది. డిస్నీ హాట్‌స్టార్ వేదికగా ఆక్షన్‌ను ప్రత్యక్షప్రసారం కానుంది. ఆసీస్ టైమింగ్‌కు ఎలాంటి ఇబ్బంది రాకుండా... రియాద్‌లో మధ్యాహ్నం సమయంలో వేలం నిర్వహిస్తారని సమాచారం. ఈసారి ఐపీఎల్ మెగా వేలంపై ఆసక్తి పెరిగిపోవడానికి కారణం భారత స్టార్లు ఉండటమే. రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, అర్షదీప్ సింగ్, ఇషాన్ కిషన్, సిరాజ్ తదితరులు తమ లక్‌ను పరీక్షించుకోనున్నారు. దూకుడు మీదున్న రిషభ్‌ను ఎవరు సొంతం చేసుకుంటారనే దానిపైనే అభిమానుల దృష్టి ఉంది. వేలంలో భారీ మొత్తం అతడే సొంతం చేసుకుంటాడనే అంచనాలు ఉన్నాయి. కనీసం రూ. 25 కోట్లు దక్కించుకుంటాడని భావిస్తున్నారు. పాక్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ ఓ అడుగు ముందుకేసి రూ. 50 కోట్లు అతడికే ఇవ్వాలని చెప్పడం గమనార్హం. కేఎల్ రాహుల్ కూడా రూ. 20 నుంచి రూ. 25 కోట్లు సొంతం చేసుకుంటాడని భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు.

# క్రికెట్‌కు సాహా వీడ్కోలు.. ఐపీఎల్‌లో ఆడటమూ కష్టమే




భారత వెటరన్ వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా అంతర్జాతీయ సహా అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 40 ఏళ్ల సాహా భారత్ తరఫున 40 టెస్టులు, 9 వన్డేలు ఆడాడు. మొత్తం 1300లకు పైగా పరుగులు చేశాడు. 2010లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన అతడు చివరిసారిగా 2021లో కివీస్ పైనే వాంఖడే వేదికగా టెస్టు ఆడాడు. ధోనీ, పంత్ తర్వాత అత్యధిక టెస్టు సెంచరీలు చేసిన భారత బ్యాటర్‌గా సాహా (3) నిలిచాడు. దేశవాళీలో భారీగా పరుగులు చేసే సాహా.. 14 సెంచరీలు బాదాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 7వేలకు పైగా పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో 170 మ్యాచ్‌లు ఆడిన సాహా 1 సెంచరీ, 13 అర్ధశతకాలతో 2,934 పరుగులు చేశాడు.

వచ్చే సీజన్ కోసం జరగనున్న మెగా వేలంలో సాహా తన పేరు నమోదు చేసుకోకపోవచ్చని తెలుస్తోంది. దీంతో ఐపీఎల్‌కూ దూరం కావడం ఖాయమేనని సమాచారం. "అద్భుత క్రికెట్ ప్రయాణం ముగింపుదశకు చేరుకుంది. ఈ రంజీ సీజన్ నాకు చివరిది. బెంగాల్ తరఫున ఆఖరిసారి ప్రాతినిధ్యం వహించడం సంతోషంగా ఉంది. ఈ సీజన్ గుర్తుండిపోయేలా చేసుకుంటానని భావిస్తున్నా'' అని వెల్లడించాడు.

# బాధ్యత నాదే



స్వదేశంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ టెస్టుల సిరీస్‌లో భారత్ వైట్‌వాష్ కావడం ఇదే తొలిసారి. ఓవరాల్‌గా చూస్తే గతంలో రెండు సార్లు మాత్రమే సొంతగడ్డపై భారత్ (2000లో దక్షిణాఫ్రికా చేతిలో 0–2, 1980లో ఇంగ్లాండ్ చేతిలో 1–0) వైట్‌వాష్‌కు గురైంది. అలాగే 1983 తర్వాత ఓ సిరీస్‌లో భారత్ వరుసగా మూడు టెస్టులు ఓడటం ఇదే తొలిసారి.

స్వదేశంలో రోహిత్ సారథ్యంలో భారత్ ఓడిన టెస్టులు. సొంతగడ్డపై అత్యధిక టెస్టులు ఓడిన కెప్టెన్‌గా మన్సూర్ అలీఖాన్ పటౌడీ (9) తర్వాత రోహిత్ రెండో స్థానంలో ఉన్నాడు.

"నా కెరీర్‌లో ఇదే అధమ దశ. ఈ ఓటమికి సారథిగా పూర్తి బాధ్యత నాదే. సొంతగడ్డపై సిరీస్ ఓటమిని జీర్ణించుకోవడం చాలా కష్టం. గెలుస్తామనుకున్న ఇలాంటి మ్యాచ్‌ను కోల్పోవడం మరింత తీవ్రంగా బాధిస్తోంది. మా అత్యుత్తమ క్రికెట్ ఆడలేదు. ఎన్నో పొరపాట్లు చేశాం. సమష్టిగా విఫలమయ్యాం. నాయకత్వంలో, బ్యాటింగ్‌లో నేను అత్యుత్తమంగా లేను. జట్టును సరైన విధంగా నడిపించలేకపోయా. ఇలాంటి పిచ్‌పై ఎలా ఆడాలన్నది పంత్, సుందర్ చూపించారు. సిరీస్‌ను కోల్పోయినా కొన్ని సానుకూలతలు ఉన్నాయి. మా బౌలర్లు మంచి బంతులేశారు. బ్యాటర్లు పరుగులు రాబట్టలేపోతుండటం ఆందోళన కలిగించేదే. ఈ సిరీస్ ఓటమి నేపథ్యంలో ఆస్ట్రేలియా పర్యటన అతిపెద్ద సవాలే"

# మా నాన్న నుంచి అలాంటి ప్రశంసలు ఎప్పుడూ రాలేదు : రచిన్ రవీంద్ర




భారత్ ను టెస్టుల్లో స్వదేశంలోనే మట్టి కరిపించి న్యూజిలాండ్ షాకిచ్చింది. తొలిసారిగా టీమ్ఇండియాపై 3–0 తేడాతో సిరీస్ ను గెలిచి కివీస్ చరిత్ర సృష్టించింది. ఈనేపథ్యంలో ఆ జట్టు ఆటగాళ్లు సంబరాల్లో మునిగి తేలుతున్నారు.

కివీస్ ఆల్‌రౌండర్, భారత మూలాలున్న రచిన్ రవీంద్ర (.. ఈ చారిత్రక విజయంపై స్పందించాడు. ఈసందర్భంగా తన తండ్రి పంపిన ఓ టెక్ట్ మెసేజ్‌ను పంచుకున్నాడు. టీమ్ఇండియాను వైట్‌వాష్ చేయగానే.. "నిన్ను చూస్తే గర్వంగా ఉంది" అంటూ మెచ్చుకున్నాడని తెలిపాడు. అయితే.. ఇలాంటి ప్రశంసలు తన తండ్రి నుంచి రావడం చాలా అరుదని పేర్కొన్నాడు. తాను క్రికెటర్‌గా ఎదగడానికి తన తల్లిదండ్రులు ఎంత కష్టపడ్డారో ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు.

"నీ పట్ల చాలా గర్వంగా ఉంది' అని మా నాన్న ప్రశంసించడాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. మేం భారత్‌పై గెలవగానే ఇలాంటి మెసేజ్ రావడం ఎంతో ఆనందంగా అనిపించింది. నా కెరీర్ ఎదుగుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. నా కోసం ఉదయాన్నే మా నాన్న లేచి స్కూల్‌కు వెళ్లే ముందు రెండు గంటల పాటు నాకు బంతులు వేసేవాడు. ఇక మా అమ్మ స్కూల్‌కు రెడీ చేయడంతోపాటు ట్రైనింగ్‌కు వెళ్లేందుకు నన్ను సిద్ధం చేసేది. షరతులు లేని అలాంటి ప్రేమను నేను ఎప్పటికీ మరిచిపోను'' అంటూ రచిన్ పేర్కొన్నాడు.

చివరి టెస్టులో విజయం సాధించిన వెంటనే ముంబయిలోని వాంఖడే స్టేడియంలో తమ సంబరాలు ఎంతో ప్రత్యేకమైనవని రచిన్ పేర్కొన్నాడు. గతంలో ఎప్పుడూ తాను ఇలాంటి అనుభూతి చెందలేదని వివరించాడు.

ఈ సిరీస్ విజయంలో రచిన్ కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. మూడు టెస్టుల్లో కలిపి ఆ జట్టు తరఫున అత్యధిక పరుగులు (256) చేశాడు. ఇందులో అతడి అత్యుత్తమ స్కోరు 134. ఇక 2021లో రచిన్ పోరాటంతోనే కాన్పూర్‌లో భారత్‌తో జరిగిన టెస్టు డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే.

# ఆ బ్యాటింగ్ ఆర్డర్‌లో నేనున్నా.. కంగారు పడేవాడినే: డేవిడ్ వార్నర్




భారత్ స్వదేశంలో మూడు టెస్టుల సిరీస్‌ను కోల్పోయి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ సందర్భంగా ఆసీస్‌తోఐదు టెస్టులు ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకొనేందుకు ఇరు జట్లకూ ఈ సిరీస్ అత్యంత కీలకం. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో ఆసీస్, భారత్ ఉన్నాయి. గత రెండుసార్లు ఆస్ట్రేలియాను టీమ్ఇండియా ఓడించిన సంగతి తెలిసిందే. హ్యాట్రిక్ కొట్టేందుకు వస్తోన్న భారత్‌కు అడ్డుకట్ట వేస్తామని ఇప్పటికే ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ వ్యాఖ్యానించాడు. తాజాగా ఆసీస్ మాజీ ఆటగాడు డేవిడ్ వార్నర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పెద్దగా ఫామ్‌లో లేని భారత బ్యాటర్లను ఆస్ట్రేలియా బౌలింగ్ తీవ్రంగా ఇబ్బందిపెట్టడం ఖాయమని పేర్కొన్నాడు. ఒకవేళ తాను కూడా టీమ్ఇండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉండి ఉంటే తప్పకుండా కంగారుపడేవాడినని వ్యాఖ్యానించాడు. తొలి టెస్టులో భారత్‌ను 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్‌ను వార్నర్ ప్రశంసించాడు. అద్భుతమైన బౌలింగ్‌తోపాటు కీలక క్యాచ్‌లను అందుకొన్నారని కొనియాడాడు.

"శ్రీలంకతో సిరీస్ ఓడిన న్యూజిలాండ్ నుంచి ఇలాంటి ప్రదర్శన ఊహించలేదు. భారత్‌తో తొలి టెస్టులో మంచి క్యాచ్‌లను అందుకొని వారి ఉద్దేశం ఏంటో చెప్పకనే చెప్పింది. క్లిష్టమైన క్యాచ్‌లను పట్టుకోవడం వల్ల మ్యాచ్‌లో పైచేయి సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. కివీస్ చివరి టెస్టు వరకూ ఇదే దూకుడు కొనసాగించింది. భారత్‌లో గెలవడం చాలా కష్టమని తెలుసు. ఇప్పుడు అదే ఆస్ట్రేలియా క్రికెటర్లకూ హెల్ప్ అవుతుంది. స్వదేశంలో మూడు టెస్టుల సిరీస్‌ను ఓడిన భారత జట్టు ఆసీస్‌కు రానుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ పేస్ ఎటాక్ కలిగిన ఆస్ట్రేలియాను ఎదుర్కోవడం భారత్‌కు కష్టమే. అదే సమయంలో వరల్డ్ క్లాస్ స్పిన్నర్ మాకు ఉన్నాడు. ఒకవేళ నేను కూడా భారత్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉండుంటే.. ఆసీస్ బౌలింగ్ దళాన్ని చూసి కంగారుపడేవాడినే.

భారత్‌పై ఆధిపత్యం ప్రదర్శించాలంటే మా టాప్ ఆర్డర్ భారీగా పరుగులు చేయాల్సిందే. షమీ (ఇప్పుడు స్క్వాడ్‌లో లేడు) వేగంగా కోలుకొని ఆసీస్ వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. అతడిని ఎదుర్కోవడం చాలా కష్టం. ఇక బుమ్రా (%దీబఎత్తీఖుష్త్ర%) గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అతడితోపాటు సిరాజ్ ఆసీస్ పిచ్‌లపై చెలరేగుతాడు. వారిద్దరిని తట్టుకొని ఆసీస్ బ్యాటర్లు నిలదొక్కుకుంటే పరుగుల వరద పారించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గత రికార్డులను పట్టించుకోకుండా ఆడాలి. ఆసీస్ గడ్డపైనే వారు విజేతలుగా నిలిచి ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. ఇక్కడ ఆ జట్టు చాలా బాగా క్రికెట్ ఆడిన సందర్భాలూ ఉన్నాయి" అని వార్నర్ వెల్లడించాడు.

# టెస్టు సిరీస్ ఓటమి.. కివీస్ మీడియాలో ఇద్దరు భారత క్రికెటర్లే హైలైట్

భారత్‌పై చరిత్రాత్మక టెస్టు సిరీస్ గెలిచిన న్యూజిలాండ్ ( జట్టును ఆ దేశ మీడియా ఆకాశానికెత్తేసింది. అదే సమయంలో భారత్‌కు చెందిన ఇద్దరు క్రికెట్లరను హైలైట్ చేసింది. అందులో ఒకరు భారత కెప్టెన్ రోహిత్ శర్మ కాగా.. మరొకరు రిషభ్ పంత్. రోహిత్ నాయకత్వం, ఫామ్‌పై విమర్శలు వచ్చాయి. జట్టును సరిగ్గా నడపడంలో విఫలమైన రోహిత్ బ్యాటింగ్‌లోనూ తడబాటుకు గురికావడం అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. ఇదేవిషయాన్ని కివీస్ మీడియా వేలెత్తి చూపింది. కీలక సమయంలో అనవసర షాట్లకు వెళ్లి వికెట్‌ను సమర్పించాడని ఆక్షేపించింది. ప్రత్యర్థిని తక్కువగా అంచనా వేయడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని కొన్ని మీడియా సైట్లు పేర్కొన్నాయి.

మూడో టెస్టులో బ్యాటర్లంతా విఫలమైన సమయంలో రిషభ్ పంత్ దూకుడుగా ఆడి జట్టును గెలిపించేందుకు ప్రయత్నించాడు. దీంతో పంత్‌పై న్యూజిలాండ్ మీడియా ప్రశంసల వర్షం కురిపిస్తోంది. కేవలం 57 బంతుల్లోనే 64 పరుగులు చేసిన పంత్ ఆట అద్భుతంగా ఉందని అభినందించాయి. న్యూజిలాండ్ హెరాల్డ్, స్టఫ్.కో.ఎన్‌జడ్, వన్‌న్యూస్.కో.ఎన్‌జడ్, ఆర్ఎన్‌జడ్ తదితర మీడియా సంస్థల్లో రోహిత్, పంత్‌పై విశ్లేషణలు వచ్చాయి. శ్రీలంక చేతిలో ఓటమిపాలైన కివీస్.. నేరుగా భారత్‌తోనే మూడు టెస్టుల సిరీస్‌ను కైవసం చేసుకోవడం గమనార్హం. న్యూజిలాండ్ కేన్ విలియమ్సన్ లేకుండానే బరిలోకి దిగింది. మాట్ హెన్రీ, మిచెల్ శాంట్నర్‌కు సిరీస్ మధ్యలోనే గాయాలయ్యాయి. అయినా, నాలుగు వేలకు పైగా రోజుల తర్వాత స్వదేశంలో భారత్‌కు టెస్టు సిరీస్ ఓటమిని రుచి చూపించింది. దాదాపు 18 సిరీస్‌ల తర్వాత టీమ్ఇండియా పరాజయం చవిచూసింది. కేవలం ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు మాత్రమే భారత్‌లో టీమ్ఇండియాను ఓడించాయి. ఇప్పుడు ఆ జాబితాలో న్యూజిలాండ్ చేరింది.



# అమెరికా ఎన్నికల ఎఫెక్ట్:
## భారీ నష్టాల్లో మార్కెట్ సూచీలు..

అమెరికా ఎన్నికల ఎఫెక్ట్ మన మార్కెట్ సూచీలపైనా పడింది. అక్కడ పోలింగ్‌కు మరికొన్ని గంటల సమయం ఉండటంతో దలాల్ స్ట్రీట్‌లో సూచీలు పడిపోయాయి. ఉదయం 11.08 సమయంలో సెన్సెక్స్ 1,373 పాయింట్లు పతనమై 78,354 వద్ద, సెన్సెక్స్ 449 పాయింట్లు పడిపోయి 23,854 వద్ద కొనసాగుతున్నాయి. దాదాపు రూ.5లక్షల కోట్లకుపైగా ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అత్యధికంగా పీవీఆర్ ఐనాక్స్, పాలీ మెడిక్యూర్, విల్టావ్ ట్రాన్స్‌ఫార్మర్స్, ఇమామీ షేర్లు నష్టపోయాయి. సూచీల పతనం వెనక పలు కారణాలున్నాయి.



అగ్రరాజ్యంలో రాజకీయ హీట్..

అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5వ తేదీన జరగనుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లపై ఇది ప్రభావం చూపించే అంశంగా నిలిచింది. ట్రంప్ విజయం సాధిస్తే సూచీల తాత్కాలిక ర్యాలీకి దారితీసినా.. అది కొనసాగటం కష్టమనే అంచనాలున్నాయి. అదే డెమొక్రటిక్ పార్టీ విజయం సాధిస్తే మాత్రం సూచీల్లో సర్దుబాటు కొనసాగుతుంది. కనీసం భారత మార్కెట్ సూచీల్లో 5శాతం విలువ మారే అవకాశం ఉందన్న అంచనాలున్నాయి.

ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య ఘర్షణలు పెరుగుతుండటంతో పీపా చమురు ధర సోమవారం రెండు శాతం వరకు పెరిగి 74 డాలర్లకు చేరింది. ఒపెక్ం దేశాలు ఉత్పత్తి పెంచే విషయమై పెదవి విరుస్తున్నాయి.

జీవితకాల స్వల్ప విలువ దగ్గర రూపాయి

మన రూపాయి విలువ భారీగా పతనమైన జీవితకాల స్వల్ప ధర వద్ద ట్రేడవుతోంది. తాజాగా రూ.84.1 వద్దకు అది చేరింది. ముఖ్యంగా ఎఫ్‌పీఐలు భారత మార్కెట్‌ను వీడుతుండటంతో డాలర్లకు డిమాండ్ పెరిగి.. ఆ ప్రతికూల ప్రభావంతో రూపాయి విలువ పడిపోతోంది. మరోవైపు ఈ పరిణామాల ఎఫెక్ట్ భారత విదేశీ కరెన్సీ రిజర్వులపై కూడా పడనుంది. చమురు ధరల పెరుగుదల, రూపాయి పతనం వెరసి ఆర్‌బీఐ వద్ద ఉన్న డాలర్ల నిల్వలను తగ్గించే అవకాశం ఉంది.

రెండో త్రైమాసిక ఫలితాల్లో నిరాశ..

రెండో త్రైమాసిక ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం కూడా మార్కెట్ సూచీల పతనానికి కారణంగా నిలిచింది. ముఖ్యంగా బీపీసీఎల్ 2025 ఆర్థిక సంవత్సరం ఈపీఎస్ అంచనాలను తగ్గించడం భయాలను పెంచింది. మరోవైపు ఇండస్ ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, కోల్ ఇండియా ఇదే బాట పట్టాయి. ఈ ట్రెండ్‌తో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారు.

ఎఫ్‌పీఐల వలసలు..

విదేశీ పోర్టుఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ) భారీగా పెట్టుబడులను ఉపసంహరిస్తుండటం సూచీలు పడిపోవడానికి మరో కారణంగా నిలిచింది. ఒక్క అక్టోబర్ నెలలోనే వీరు రూ.1,13,858 కోట్లను ఉపసంహరించుకొన్నారు. ఇప్పటికే సూచీలు భారీ విలువతో ట్రేడ్ అవుతున్నాయి. మరోవైపు కంపెనీల ఆదాయాలు బలహీనంగా ఉంటున్నాయి. దీంతో ఇటీవల కొంతకాలం నుంచి దాదాపు 8శాతం మేరకు సూచీలు పడిపోయాయి.

# పండగల జోరు.. పెళ్లిళ్ల సీజన్‌లోనూ

దిల్లీ: పండగల సీజన్‌లో ఎగుమతులతో కలిపి, మంచి విక్రయాలు నమోదు చేసిన మారుతీ సుజుకీ ఇండియా.. ఈ నెలలో పెళ్లి ముహూర్తాలు అధికంగా ఉన్నందున అమ్మకాల జోరు కొనసాగించాలనుకుంటోంది. ఈ విషయాన్ని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి (మార్కెటింగ్, విక్రయాలు) పార్థో బెనర్జీ వెల్లడించారు. గత నెలలో మారుతీ మొత్తం 2,02,402 వాహనాలను విక్రయించింది. పండగ సీజన్ విక్రయాల్లో ఇప్పటి వరకు ఇదే అత్యధికం. 2020 అక్టోబరులో విక్రయించిన 1,91,476 వాహనాలే ఇప్పటివరకు రికార్డుగా ఉంది. ఆ రికార్డును ఈ ఏడాది అధిగమించింది. 'దేశ వ్యాప్తంగా ఈ నెలలో కొన్ని లక్షల పెళ్లిళ్లు జరగబోతున్నాయి. ఈ సమయంలో కార్ల రిటైల్ విక్రయాలు పుంజుకుంటాయన్న ఆశావాదంతో ఉన్నామ'ని పార్థో వెల్లడించారు. ఈ నెలలో 11-12 రోజులు పెళ్లిళ్లకు శుభ ముహూర్తాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వాహనాలు ముఖ్యంగా కార్ల కొనుగోళ్లు పెరుగుతాయని మారుతీ ఆశిస్తోంది. పండగ సీజన్‌లో లభించిన ప్రోత్సాహంతో, 2023-24తో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తంమీద కార్ల అమ్మకాల్లో 4-5% వృద్ధి నమోదవుతుందని పార్థో తెలిపారు. ఏప్రిల్-అక్టోబరు వరకు జరిగిన రిటైల్ విక్రయాల్లో వృద్ధి 4 శాతంగా నమోదైందని, ఒక్క అక్టోబరులో చూస్తే ఇది 22.4 శాతమని పేర్కొన్నారు. డీలర్ల వద్ద ఉన్న కార్ల నిల్వల్లో 40,000కు పైగా పండగ సీజన్‌లో విక్రయమయినందున, ఒక నెలకు సరిపోయే వాహనాలే మిగిలాయని వెల్లడించారు. కార్లపై రాయితీల విషయానికొస్తే ప్రాంతం, మార్కెట్ ఆధారంగా ప్రధాన కార్యాలయం నుంచి నిర్ణయాలు ఉంటాయని వివరించారు.




# టెక్ వ్యయాల్లో మందగమనం లేదు

దిల్లీ: మన దేశంలో సంస్థల టెక్నాలజీ వ్యయాల్లో ఎటువంటి మందగమనం కనిపించడం లేదని మైక్రోసాఫ్ట్ అధ్యక్షుడు (ఇండియా, దక్షిణాసియా) పునీత్ చందోక్ వెల్లడించారు. కృత్రిమ మేధ (ఏఐ)కు ఆదరణ పెరగడంతో, మైక్రోసాఫ్ట్ ఏఐ అసిస్టెంట్ 'కోపైలట్'కు మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. మార్కెట్‌లో ఈ సాంకేతికతలను వినియోగించే పరిశ్రమల సంఖ్య పెరిగిందని, దీంతో మైక్రోసాఫ్ట్ వేగంగా విస్తరిస్తున్న విపణుల్లో భారత్ ఒకటిగా ఉందని తెలిపారు. ఇంతకు ముందు ఏఐ వినియోగంపై కంపెనీలు భయపడేవని, కానీ ఇప్పుడు ఇందులోని అవకాశాలను గుర్తిస్తున్నాయని అన్నారు. కృత్రిమ మేధకు మైక్రోసాఫ్ట్ కోపైలట్ చిరునామాగా మారిందని పునీత్ అభిప్రాయపడ్డారు. భారత్‌లో పెట్టుబడులు కోసం మైక్రోసాఫ్ట్ చూస్తోందని, టెక్నాలజీ, వినూత్నతలతో మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు.



ప్రపంచంలో టెక్నాలజీలు తీసుకొచ్చే మార్పులు బాధ్యతాయుతంగా ఉండాలని, నియంత్రణపరమైన నిబంధనలను పాటించడానికి మైక్రోసాఫ్ట్ పూర్తిగా కట్టుబడి ఉందని పునీత్ స్పష్టం చేశారు.

భారత్‌లో ప్రతిఒక్కరికీ ఏఐను చేరువ చేసే లక్ష్యంతో మైక్రోసాఫ్ట్ పనిచేస్తోందని, భారత్‌లో టెక్నాలజీ వ్యాపారానికి మించి రాణించాలని కంపెనీ భావిస్తోందన్నారు. వచ్చే రెండేళ్లలో భారత్‌లో 20 లక్షల మందికి ఏఐ శిక్షణ ఇవ్వడానికి అడ్వాంటేజ్ ఇండియా కార్యక్రమాన్ని తెచ్చామని, కోడ్ విత్ బ్యారియర్స్‌లో భాగంగా 75,000 మంది మహిళలకు శిక్షణ ఇస్తామన్నారు.

# రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్..
## త్వరలో సూపర్ యాప్

: రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్. రైల్వేకు సంబంధించి అన్నిరకాల సేవలను ఒకేచోట అందించే ఓ సూపర్ యాప్ ( త్వరలో అందుబాటులోకి రానుంది. డిసెంబర్ చివరికి దీన్ని తీసుకొచ్చేందుకు భారతీయ రైల్వే సన్నాహాలు చేస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

ప్రస్తుతం రైల్వేకు సంబంధించి వివిధ సేవల కోసం వేర్వేరు యాప్స్, వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ టికెట్ల బుకింగ్ కోసం ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్, అన్‌రిజర్వుడు టికెట్ల కోసం యూటీఎస్ యాప్, ఫుడ్ ఆర్డర్ కోసం ఐఆర్‌సీటీసీ ఈ కేటరింగ్ ఫుడ్ ఆన్ ట్రాక్, ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ కోసం రైల్ మదద్ వంటి యాప్స్ ఉన్నాయి. ఇదికాకుండా రైల్వే ప్రయాణ స్థితిని తెలుసుకోవడానికి నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్ ఉంది. ఇలా వేర్వేరుగా ఉన్న సేవలన్నీ ఈ సూపర్ యాప్ ద్వారా ఒకచోట చేర్చనున్నారు.



ఎఫ్‌ఎంసీజీ ధరల పెంపు తప్పదేమో!

రైల్వేకు సంబంధించిన సూపర్ యాప్‌ను సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ అభివృద్ధి చేస్తోంది. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ తో దీన్ని అనుసంధానం చేసే ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందని సంబంధిత ఉన్నతాధికారి ఒకరు ఆంగ్ల మీడియాకు వెల్లడించారు. ఈ యాప్ అందుబాటులోకి వస్తే ట్రైన్ టికెట్ బుకింగ్‌తో పాటు ప్లాట్‌ఫామ్ టికెట్, అన్‌రిజర్వ్‌డ్ టికెట్లనూ ఒకేచోట బుక్ చేసుకోవచ్చు. ట్రైన్ రన్నింగ్ స్టేటస్ కూడా తెలుసుకోవచ్చు. ప్రస్తుతం దీనికోసం చాలామంది థర్డ్ పార్టీ యాప్‌లపై ఆధారపడుతున్నారు.

# పకడ్బందీగా పాస్‌వర్డ్
## ఆర్థిక మోసాలకు చెక్ పెట్టండిలా

పాస్‌వర్డ్‌లు అనేవి ఎంతో కీలకం. ముఖ్యంగా ఆర్థికపరమైన లావాదేవీల్లో వీటి ప్రాధాన్యత చాలా ఎక్కువ. అలాంటి ఈ పాస్‌వర్డ్‌ల విషయంలో ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా భారీ నష్టాలు తప్పవు. అందుకే పాస్‌వర్డ్‌ల నిర్మాణం, దాని భద్రత అంశంలో ఈ జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. అవేంటో చూస్తే..

మొబైల్/ఇంటర్నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులకు చెప్పాల్సి వస్తే.. సదరు లావాదేవీ పూర్తయిన వెంటనే కొత్త పాస్‌వర్డ్‌ను మార్చుకోవాలి.

అత్యంత క్లిష్టతరంగా, ఎవరి ఊహలకు అందనివిధంగా ఈ పాస్‌వర్డ్‌ల నిర్మాణం ఉంటే మంచిది. డిక్షనరీ వర్డ్స్‌ను వాడటం వల్ల పాస్‌వర్డ్‌లను సైబర్ మోసగాళ్లు ఊహించే వీలున్నది.

మాతృ భాషకు చెందిన అక్షరాలు లేదా మీకు మాత్రమే తెలిసిన తేదీలు, రకరకాల చిహ్నాలను పెట్టుకోవాలి. అప్పుడే డీకోడింగ్‌కు కష్టమవుతుంది.

ప్రతీ 3 లేదా 6 నెలలకోసారి పాస్‌వర్డ్‌లను మారిస్తే ఉత్తమం. సుదీర్ఘకాలంపాటు ఒకే పాస్‌వర్డ్‌ను వాడటం వల్ల సైబర్ మోసగాళ్లబారినపడే ప్రమాదం పొంచి ఉంటుంది.

కనీసం 16 అక్షరాలతో పాస్‌వర్డ్ ఉండాలి. పాస్‌వర్డ్ ఎంత పెద్దదైతే దాన్ని కనిపెట్టడం మోసగాళ్లకు అంత కఠినమవుతుందనే విషయం గుర్తుంచుకోండి.



ఉచిత వైఫైలను వాడరాదు. ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్, హోటళ్లలో ఫ్రీగా వస్తుందని ఉపయోగిస్తే మీ ఇంటర్నెట్ బ్రౌజింగ్ ఇతరులకు తెలిసే వీలున్నది. ఈ సమయంలో ఆర్థిక లావాదేవీలను అస్సలు జరుపవద్దు. పిన్ నెంబర్లను హ్యాకర్స్ సులభంగా పసిగట్టగలరు.

పాస్‌వర్డ్‌లను మొబైల్ ఫోన్లలో సేవ్ చేసుకోవద్దు. ఫోన్ హ్యాక్ అయినప్పుడు అందులోని విలువైన డాటా కూడా దొంగతనానికి గురవుతుంది.

### కొత్తగా.. కొనుగోళ్ల దిశగా!

దేశీయ స్టాక్ మార్కెట్లలో కొత్త ఏడాది (సంవత్ 2081) మొదలైంది. గత శుక్రవారం జరిగిన మూరత్ ట్రేడింగ్‌లో నూతన సంవత్సరానికి మదుపరులు లాభాలతోనే స్వాగతం పలికారు. అప్పటిదాకా నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న సూచీలు.. ఈ ప్రత్యేక ట్రేడింగ్‌తో లాభాలను సంతరించుకున్నాయి. ఫలితంగానే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 321.83 పాయింట్లు పెరిగి 79,724.12 వద్ద నిలిచింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 123.55 పాయింట్లు అందుకుని 24,304.35 దగ్గర స్థిరపడింది. ఈ క్రమంలో ఈ వారం ఇన్వెస్టర్లు పెట్టుబడులకే మొగ్గుతారన్న అంచనాలైతే వస్తున్నాయి.

బ్యాంకింగ్, ఐటీ, ఆటో రంగాల షేర్లపై ఫోకస్‌కు ఛాన్స్ ఉన్నది. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,900 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,700 స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,600-24,800 మధ్యకు వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు. గమనిక..: స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి.

# ఎఫ్‌ఎంసీజీ ధరల పెంపు తప్పదేమో

దిల్లీ: రోజువారీ వాడుకునే ఉత్పత్తుల ధరలు పెరిగే పరిస్థితులు కనపడుతున్నాయి. ఆహార ద్రవ్యోల్బణం అధికం కావడం, ముడి పదార్థాల వ్యయాలు పెరగడం, పట్టణ వినియోగం నెమ్మదించడం వల్ల దిగ్గజ ఎఫ్‌ఎంసీజీ కంపెనీల మార్జిన్లు సెప్టెంబరు త్రైమాసికంలో తగ్గాయి. పామాయిల్, కాఫీ, కోకోవా వంటి కమొడిటీల ధరలు పెరగడంతో, తమ ఉత్పత్తుల ధరలు పెంచుతామని కొన్ని ఎఫ్‌ఎంసీజీ కంపెనీలు సూచనప్రాయంగా తెలిపాయి. హెచ్‌యూఎల్, గోద్రేజ్ కన్జూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (జీసీపీఎల్), మారికో, ఐటీసీ, టాటా కన్జూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (టీసీపీఎల్) వంటి దిగ్గజ కంపెనీల మొత్తం విక్రయాల్లో పట్టణాల వాటాయే 65-68 శాతం ఉంటోంది. నగరాలు, పట్టణాల్లో ఎఫ్‌ఎంసీజీ ఉత్పత్తుల వినియోగం తగ్గడం ఆందోళన కలిగిస్తోందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.



'ప్రస్తుత పరిస్థితి స్వల్పకాలమే ఉంటుంది. ఉత్పత్తుల ధరలు పెంచి, స్థిరమైన వ్యయ నియంత్రణ చర్యలతో మార్జిన్లు పెంచుకుంటామ'ని జీసీపీఎల్ ఎండీ, సీఈఓ సుధీర్ సీతాపతి పేర్కొన్నారు.

గిరాకీ వాతావరణం సవాలు భరితంగా మారిందని డాబర్ ఇండియా పేర్కొంది. అధిక ఆహార ద్రవ్యోల్బణంతో పట్టణ గిరాకీ సన్నగిల్లిందని తెలిపింది. సెప్టెంబరు త్రైమాసికంలో ఈ సంస్థ నికర లాభం తగ్గింది.

నెస్లే ఇండియా ఛైర్మన్, ఎండీ సురేశ్ నారాయణన్, టీసీపీఎల్ ఎండీ, సీఈఓ సునీల్ డిసౌజా, హెచ్‌యూఎల్ సీఈఓ, ఎండీ రోహిత్ జావా తదితరులు కూడా గిరాకీ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు.

# స్టార్ హీరోతో పొలిటికల్ సినిమా: నాగవంశీ

దుల్కర్ సల్మాన్, మీనాక్షి చౌదరి జంటగా నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్' వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కింది. నాగవంశీ నిర్మాత. దీపావళి కానుకగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఈనేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పాల్గొన్న నాగవంశీ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో తానొక పొలిటికల్ సినిమా చేయనున్నట్లు చెప్పారు. 'లక్కీ భాస్కర్'తోపాటు విడుదలైన కిరణ్ అబ్బవరం 'క' గురించి ఆయన మాట్లాడారు. అన్ని సినిమాలను ప్రేక్షకులు మంచిగా ఆదరిస్తున్నారని చెప్పారు. "ఏడాదిన్నర కష్టపడి కిరణ్ మంచి సినిమా తీశాడు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లోనూ తన బాధను వ్యక్తపరిచాడు. ప్రస్తుతం అది పాజిటివ్ టాక్ అందుకుంది. మంచి రెవెన్యూ రాబడుతోంది. అందుకు సంతోషించాల్సింది పోయి.. పోటీ పెట్టుకొని ఏం సాధిస్తాం. భవిష్యత్తులో మేమిద్దరం సినిమా చేయమని ఎవరైనా చెప్పారా? మా ఇద్దరి మధ్య ఏమైనా గొడవలు ఉన్నాయా?" అని అన్నారు.

ఈ కథ రాయాలనే ఆలోచన ఎలా వచ్చింది?

వెంకీ: బ్యాంకింగ్ సెక్టార్‌పై సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. తరచూ లవ్ స్టోరీలు చేసేవాడిని. దానిని బ్రేక్ చేస్తూ ఒక సందేశాత్మక చిత్రం చేయాలనుకున్నా. అలా వచ్చిందే 'సార్'. ఆ సినిమా తర్వాత వెంటనే మరో సందేశాత్మక చిత్రం చేస్తే అదే ట్యాగ్ పడిపోతుందని భావించా. ఆమేరకు విభిన్నంగా సినిమా చేయాలనుకున్నా. ఆ క్రమంలోనే ఈ ఆలోచన వచ్చింది.

ప్రేక్షకుల రెస్పాన్స్ చూస్తే ఏమనిపించింది?

వెంకీ: ఫస్ట్ టైమ్ ఈ కథ అనుకున్నప్పుడు కొంతమందినే టార్గెట్ ఆడియన్స్‌గా భావించాం. మ్యూజిక్ సిట్టింగ్స్‌లో జీవీ ప్రకాశ్ ఇది తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతుందని చెప్పాడు. ఆ మాట చెప్పిన తొలి వ్యక్తి ఆయనే. సినిమా తీస్తున్నప్పుడు ప్రేక్షకులు దీనిని ఎలా తీసుకుంటారు? అనే భయం ఉండేది. ఫైట్లు, ఐటెం సాంగ్స్ ఏమీ లేనప్పటికీ బీ లేదా సీ సెంటర్ల ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేస్తున్నారు. అందుకు ఆనందంగా ఉంది. అన్నిచోట్ల నుంచి పాజిటివ్ టాక్ వచ్చింది. భగవంతుడి దయ వల్లే ఇది సాధ్యమైంది.

పొలిటికల్ డ్రామా ఏదైనా చేస్తారా?



నాగవంశీ: 2029 ఎన్నికల ముందు స్టార్ హీరోతో ఒక భారీ సినిమా చేయాలని ఉంది. ప్లాన్ ఇప్పుడే చెప్పలేం.

డైలాగ్స్ పరంగా త్రివిక్రమ్ స్టైల్ కనిపించింది. ఆయన ఏమైనా ఇన్‌పుట్స్ ఇచ్చారా?

వెంకీ: ఆయన స్ఫూర్తి నాపై ఉంది. నేను పరిశ్రమకు రావడానికి కారణం మణిరత్నం, త్రివిక్రమ్. ఆయన రైటింగ్ అంటే నాకెంతో ఇష్టం. ఇతరుల సినిమాల విషయంలో సాధారణంగా ఆయన జోక్యం చేసుకోరు. ఎడిట్ టేబుల్‌పై ఏదైనా చిన్న సలహాలు ఇస్తారు అంతే.

బాలకృష్ణ టైటిల్ ఎప్పుడు చెబుతారు? మ్యాడ్ 2 రిలీజ్ ఎప్పుడు?

నాగవంశీ: సుమారు వారం రోజులు సమయం పట్టొచ్చు. మ్యాడ్ 2 షూట్ చివరకు వచ్చింది. డేట్ కోసం చూస్తున్నాం.

విజయ్ దేవరకొండ సినిమా టైటిల్ ఎప్పుడు ప్రకటిస్తారు?

# రిషభ్ శెట్టికి థాంక్స్ చెప్పిన ప్రశాంత్‌వర్మ

హైదరాబాద్: 'శ్రీ రాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏమిటి?' అనే ప్రశ్నకు సమాధానంగా తెరకెక్కుతోన్న చిత్రం 'జై హనుమాన్'. ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో ఇది రూపుదిద్దుకుంటోంది. ఆంజనేయ స్వామి పాత్రలో కన్నడ నటుడు రిషభ్ శెట్టి కనిపించనున్నారు. దీపావళి కానుకగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల చేయగా దానికి విశేష ఆదరణ లభించింది. ఈనేపథ్యంలో తన ప్రాజెక్ట్‌లో భాగమైన రిషభ్ శెట్టికి ధన్యవాదాలు చెప్పారు ప్రశాంత్ వర్మ. శుక్రవారం పోస్ట్ పెట్టారు. "ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన, జాతీయ అవార్డు అందుకున్న నటుడు రిషభ్ శెట్టికి ధన్యవాదాలు. హనుమాన్‌పై ఆయనకున్న



భక్తి మరియు అసమానమైన అంకితభావం ఈ పాత్రకు నిజంగా జీవం పోశాయి. అద్భుతమైన పరివర్తన, పరిపూర్ణత, తిరుగులేని నిబద్ధత 'జై హనుమాన్'ని అసాధారణమైనదిగా ఆయన మార్చారు. ప్రపంచవ్యాప్తంగా తన అభిమానులకు మరపురాని అనుభూతిని అందించడానికి ఆయన అన్నివిధాలా ప్రయత్నిస్తున్నారు. మీతో కలిసి ఈ ప్రయాణాన్ని ఆరంభించినందుకు ఆనందంగా ఉంది" అని రాసుకొచ్చారు. ఫస్ట్ లుక్ ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోని ఆయన పంచుకున్నారు.

తేజ సజ్జా హీరోగా దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్'. సంక్రాంతి కానుకగా ఈ ఏడాది విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. దీనికి కొనసాగింపుగా ఇప్పుడు 'జై హనుమాన్' సిద్ధమవుతోంది. 'హనుమాన్'కు మించి ఈ సినిమా ఉంటుందని ఇప్పటికే దర్శకుడు చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఆంజనేయ స్వామి పాత్రలో ఎవరు నటించనున్నారనే విషయంలో ఎంతోమంది స్టార్ హీరోల పేర్లు తెరపైకి వచ్చాయి. చివరకు ఈ అవకాశం రిషభ్ శెట్టికి దక్కింది. ఇందులో తేజ సజ్జా హనుమంతు పాత్రలో కనిపించనున్నారు. మరోవైపు 'హనుమాన్'తో 'ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్'ను క్రియేట్ చేశారు. 'జై హనుమాన్'తోపాటు 'అధీర', 'మహాకాళి' కూడా అందులో భాగం కానున్నాయి.

# 'సంక్రాంతికి వస్తున్నాం' అంటోన్న వెంకటేశ్




'ఎఫ్ 2', 'ఎఫ్ 3' తర్వాత హీరో వెంకటేశ్ – దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. శ్రీవేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు దీనిని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'సంక్రాంతికి వస్తున్నాం' అనే పేరు ఖరారు చేసింది. 2025లో సంక్రాంతి పండుగకు దీనిని ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్నట్లు తెలిపింది. అనిల్ రావిపూడి మార్క్ ఫన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఇది సిద్ధమవుతోంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

'భగవంత్ కేసరి' తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిదే. ముక్కోణపు క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఈ సినిమాలో వెంకటేశ్ మాజీ పోలీసు అధికారిగా కనిపించనున్నారు. ఇప్పటికే చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. టాకీ పార్ట్ కూడా మొదలుపెట్టేశారు. రాజేంద్రప్రసాద్, సాయికుమార్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

సంక్రాంతి రేసులో ఏమున్నాయి..?

టాలీవుడ్‌లో ఈసారి సంక్రాంతి పోటీ గట్టిగానే కనిపిస్తోంది. స్టార్ హీరోల సినిమాలు పండుగ మార్కెట్‌పై దృష్టి పెట్టాయి. జనవరి 10న తాము రానున్నామని 'గేమ్ ఛేంజర్' టీమ్ ఇప్పటికే ప్రకటించింది. రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో సినిమా కావడం.. పొలిటికల్ యాక్షన్ జానర్.. చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపిండచం వంటి అంశాలతో ఈసినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. డిసెంబర్‌లో విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని కొన్ని కారణాలతో జనవరికి వాయిదా వేస్తున్నట్లు ఇప్పటికే దిల్ రాజు ప్రకటించిన విషయం తెలిసిందే. బాలకృష్ణ – బాబీ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న సినిమా కూడా సంక్రాంతికి రానున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ తెలిపింది. 'తండేల్' కూడా పండుగకే వస్తుందని వార్తలు వస్తున్నాయి. దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# ఎట్టకేలకు ఆ వ్యక్తిని కలిసిన హృతిక్ రోషన్.. ఫొటో వైరల్

ముంబయి: బాలీవుడ్ నటుడు హృతిక్‌రోషన్ పై తనకున్న ప్రేమను విభిన్నంగా చాటుకున్నాడు ఓ వ్యక్తి. కొన్నిరోజుల పాటు ఎదురుచూసి చివరకు అభిమాన హీరోతో ఫొటో దిగాడు. దీనికి సంబంధించిన ఫొటోను ఇన్‌స్టాలో షేర్ చేస్తూ ఆనందం వ్యక్తంచేశాడు. హరియాణాలోని ఫరియాబాద్‌కు చెందిన జాదు (ఇన్‌స్టా ఖాతా పేరు) అనే వ్యక్తికి హృతిక్ అంటే ఎంతో ఇష్టం. ఈ విషయాన్ని తెలియజేసేలా తరచూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతుండేవాడు. ఈ క్రమంలోనే హృతిక్‌ను కలవాలని నిర్ణయించుకున్నాడు.



కొన్ని రోజుల క్రితం తన స్వగ్రామం నుంచి ముంబయికి సైకిల్‌పై ప్రయాణించాడు. దాదాపు 1000 కిలోమీటర్లు ప్రయాణించిన అతడు హీరోని కలవడం కోసం ఆయన ఇంటి ముందు నాలుగు రోజులుగా పడిగాపులు కాశాడు. ఈ విషయం తెలుసుకున్న హృతిక్ తాజాగా అతడిని కలిశారు. కారులో ప్రయాణిస్తోన్న ఆయన.. ఇంటి బయట ఎదురుచూస్తోన్న అభిమానిని దగ్గరకు పిలిచి కాసేపు మాట్లాడి ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. హృతిక్ సూపర్‌హిట్ మూవీ 'కోయిమిల్‌గయా'లో ఏలియన్ లుక్‌ను తాను రీ క్రియేట్ చేశానని అభిమాని తెలిపాడు.

ఇక సినిమాల విషయానికి వస్తే.. 'ఫైటర్'తో ఈ ఏడాది ప్రేక్షకులను అలరించారు నటుడు హృతిక్ రోషన్. ఆయన 'వార్ 2' కోసం వర్క్ చేస్తున్నారు. అయాన్ ముఖర్జీ దర్శకుడు. ఎన్టీఆర్ కీలకపాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. వచ్చే ఏడాది విడుదలయ్యే అవకాశం ఉంది.

# 'లక్కీ భాస్కర్'.. తొలిరోజు వసూళ్లు ఎన్ని కోట్లంటే..?

హైదరాబాద్: దుల్కర్ సల్మాన్ (హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'లక్కీ భాస్కర్' ( ). మీనాక్షి చౌదరి కథానాయిక. దీపావళి కానుకగా గురువారం ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కథ, కథనం, దుల్కర్ యాక్టింగ్‌ను సినీప్రియులు మెచ్చుకున్నారు. ఈనేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా తొలిరోజు కలెక్షన్స్ వివరాలు తెలియజేసింది. ఈమేరకు చిత్ర నిర్మాణసంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పోస్టర్ షేర్ చేసింది. ప్రపంచవ్యాప్తంగా తొలిరోజు రూ. 12.7 కోట్లకు పైగా గ్రాస్ వసూలుచేసిందని తెలిపింది. దీపావళి బ్లాక్‌బస్టర్ అని పేర్కొంది. 1980–90ల్లో బ్యాంకింగ్ సెక్టార్ నేపథ్యంలో దీనిని తీర్చిదిద్దారు. భాస్కర్ అనే మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఓ సాధారణ బ్యాంక్ ఉద్యోగి.. కుటుంబ బాధ్యతలు నెరవేర్చడం కోసం ఎలాంటి రిస్క్ చేశాడనే కథతో దీనిని రూపొందించారు. భాస్కర్ సతీమణి సుమతి పాత్రలో మీనాక్షి చౌదరి ఆకట్టుకున్నారు.

'క' ఎన్ని కోట్లంటే:

కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన చిత్రం 'క'. సుజీత్ – సందీప్ సంయుక్త దర్శకత్వంలో ఇది తెరకెక్కింది. సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపుదిద్దుకున్న చిత్రమిది. ఎన్నో అంచనాల మధ్య దీపావళి కానుకగా ఈ సినిమా




విడుదలైంది. సినిమా అద్భుతంగా ఉందని సినీప్రియులు పేర్కొన్నారు. కిరణ్ అబ్బవరం విజయాన్ని అందుకున్నారని చెప్పారు.

ఈమేరకు తొలిరోజు వసూళ్లను చిత్రబృందం ప్రకటించింది. రూ. 6.18 కోట్లకు పైగా గ్రాస్ సొంతం చేసుకుందని చెప్పింది. పాన్ ఇండియా మూవీగా ఒకేసారి దీనిని విడుదల చేయాలని చిత్రబృందం భావించింది. అయితే వివిధ రాష్ట్రాల్లో థియేటర్లు దొరక్కపోవడంతో తెలుగులో మాత్రమే విడుదల చేస్తున్నామని కిరణ్ అబ్బవరం ప్రకటించారు.

# పుష్ప-2 నుంచి శ్రీవల్లి, పుష్పరాజ్ రొమాంటిక్ పోస్టర్..



అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కతున్న పుష్ప–2 మూవీ కోసం బన్నీ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. డిసెంబర్ 5న ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు మేకర్ ప్రకటించారు. గతంలో డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీపావళి పండగ సందర్భంగా రష్మిక, అల్లు అర్జున్ రొమాంటిక్ పోస్టర్‌ను మేకర్ వదిలారు. ప్రస్తుతం పోస్టర్ వైరల్‌గా మారింది. పుష్ప ది రైజ్ చిత్రం పాన్ ఇండియా స్థానంలో బిగ్గెస్ట్ బ్లాక్ బాస్టర్‌గా నిలిచింది. ఆ తర్వాత పుష్ప–2 ది రూల్‌పై మూవీపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ మూవీని ఆరు భాషల్లో కలిపి 11,500 స్క్రీన్స్‌లో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఓవర్సీస్‌లో 5వేల స్క్రీన్స్, భారత్‌లో 6500 స్క్రీన్స్‌లో విడుదల కాబోతున్నట్లుగా తెలుస్తున్నది.

ఈ మూవీ భారతీయ సినీ చరిత్రలో బిగ్గెస్ట్ రిలీజ్ ఇండియన్ సినిమాగా నిలుస్తుందని పేర్కొంటున్నారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, ఒడియా భాషలో ఒకేసారి విడుదల చేయనున్నారు. ఇక ఈ మూవీలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తున్నది. ఫహాద్ ఫాజిల్, రావు రమేశ్, అనసూయ భరద్వాస్, జగపతిబాబు కీలకపాత్రలు పోషిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తుండగా.. డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ బాధ్యతలు పోలెండ్ కెమెరామెన్ కూబాకు అప్పగించారు. ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ స్పెషల్ సాంగ్‌లో కనిపించనుందని టాక్ వినిపిస్తున్నది. ఈ సాంగ్‌ను నవంబర్ 4 నుంచి షూటింగ్ జరుపుకోనందని.. ఇక రెండోవారంలో మరో ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత నుంచి మూవీ ప్రమోషన్స్‌ను మొదలుపెట్టనున్నట్లు తెలుస్తున్నది.

# మనసు మీదా భారం

ఊబకాయంతో మధుమేహం, అధిక రక్తపోటు, గుండెజబ్బులు, ఎముకలు గుల్లబారటం, కింద పడిపోవటం వంటి సమస్యలు ముంచుకొస్తాయన్నది తెలిసిన విషయమే. కానీ అధికబరువు మానసిక, భావోద్వేగ ఆరోగ్యం మీదా ప్రభావం చూపుతుంది. ఊబకాయులు శరీరపరంగా ఎదురయ్యే సవాళ్లతో పాటు తరచూ మూడ్, ఆందోళన సమస్యలతోనూ సతమతమవుతుంటారు. అధిక బరువుతో కుంగుబాటు ముప్పు పెరుగుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. అతిగా తినటం, ఆందోళన వంటి ఇతరత్రా సమస్యలూ సరేసరి. కాబట్టి ఇలాంటి మానసిక సమస్యల మీద ఓ కన్నేసి ఉంచటం మంచిది.



ఊబకాయానికి రకరకాల అంశాలు కారణమవుతుంటాయి. కొందరు జన్యుపరంగా, వంశపారంపర్యంగా చిన్నప్పటి నుంచే లావుగా ఉండొచ్చు. కొందరు మధ్యలో బరువు పెరగొచ్చు. శారీరక శ్రమ చేయకపోవటం, అనారోగ్యకర ఆహారం తినటం, కంటి నిండా నిద్రపోకపోవటం, థైరాయిడ్ జబ్బు వంటి రకరకాల అంశాలు దీనికి దోహదం చేయొచ్చు. ఏ కారణంతో ఊబకాయం వచ్చినా చాలామంది మానసికంగా బాధపడుతుండటం చూస్తుంటాం. అన్నింటికన్నా ప్రధానమైంది తమ ఆకారం మీద అసంతృప్తి చెందటం. కొందరు తమను తాము నిందించుకుంటుంటారు కూడా. ఫలితంగా తమ మీద తమకే విశ్వాసం సన్నగిల్లుతుంది. స్నేహితులను, బంధువులను కలవటం తగ్గించొచ్చు. పిల్లలు బడిలో వేధింపులకు గురికావొచ్చు. ఊబకాయం, దీర్ఘకాల సమస్యలతో పనులు చేసుకోలేక ఇబ్బంది పడొచ్చు. కొందరిని దీర్ఘకాల నొప్పులూ వేధిస్తుంటాయి. ఇలాంటి సమస్యలు, తమకు తాము ఏర్పరచుకునే అభిప్రాయాలు, ఎదురయ్యే అనుభవాలతో మానసిక ఒత్తిడికి గురవుతుంటారు. ఇది రోజురోజుకీ ఎక్కువవుతూ ఒకరకమైన నిస్సహాయత, నిస్పృహలకు లోనవుతుంటారు. క్రమంగా ఇతరత్రా మానసిక సమస్యల బారినపడుతుంటారు.

### సమస్యలు రకరకాలు

మానసిక సమస్యలతో ఆసుపత్రికి వచ్చేవారిలో చాలామంది ఊబకాయం కలిగుండటం గమనార్హం. ముఖ్యంగా మరీ లావుగా ఉన్నవారిలో సుమారు 20-60% శాతం మంది మానసిక సమస్యల బారినపడతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యమైన విషయం ఏంటంటే- మానసిక సమస్యలతోనూ ఊబకాయం పెరగటం. ఇవి రెండూ పరస్పరం ప్రోత్సహించుకుంటూ వస్తుంటాయి. చివరికిదో విష వలయంగా తయారవుతుంది.

కుంగుబాటు: ఊబకాయంతో మెదడులో హార్మోన్ల మధ్య సమతుల్యత లోపిస్తుంది. ఫలితంగా ఏకాగ్రత కొరవడుతుంది. నిస్సహాయత మొదలవుతుంది. మరోవైపు ఇతరులు చేసే వ్యాఖ్యానాలు మనసును తొలుస్తుంటాయి. ఇది కుంగుబాటుకు కారణమవుతుంది. సగటు బరువు గలవారితో పోలిస్తే మరీ ఎక్కువగా ఊబకాయం గలవారికి కుంగుబాటు ముప్పు సుమారు 5 రెట్లు ఎక్కువ. ఇది మగవారిలో కన్నా ఆడవారిలో మరింత ఎక్కువగానూ ఉంటోంది. సన్నగా ఉండటం అందానికి చిహ్నంగా భావించటం దీనికి కారణం కావొచ్చు. కుంగుబాటుతోనూ ఊబకాయం పెరుగుతుంది. ఊబకాయంతో కుంగుబాటు ముప్పు 55% పెరుగుతుండగా.. కుంగుబాటుతో బాధపడేవారికి ఊబకాయం వచ్చే అవకాశం 58% ఎక్కువని ఒక అధ్యయనం సూచిస్తోంది.

తిండి సమస్యలు: ఊబకాయుల్లో తరచూ కనిపించే మరో సమస్య భావోద్వేగాలతో ఎక్కువగా తినటం. ప్రతికూల ఆలోచనలను తగ్గించుకోవటానికి ఆహారం వైపు చూస్తుంటారు. ఆకలి వేయకపోయినా ఎక్కువెక్కువగా తింటుంటారు. హార్మోన్ల సమతుల్యత లోపించటం వల్ల అదే పనిగా తింటుంటారు. ముఖ్యంగా ఎలాంటి పోషకాలు లేని జంక్ ఫుడ్, వేపుళ్ల వంటివి తినటానికే ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ఇది చివరికి మరింత బరువు పెరగటానికీ కారణమవుతుంది.

ఆందోళన: ఊబకాయంతో ఆందోళన తలెత్తొచ్చు. ఆందోళనతోనూ బరువు పెరగొచ్చు. ఎందుకంటే చిరాకు, అస్థిరత్వం, కడుపులో ఏదోలా అనిపించటం, తల తేలిపోవటం వంటి ఆందోళన లక్షణాల నుంచి బయటపడటానికీ కొందరు అతిగా తింటుంటారు కూడా. మరోవైపు ఆందోళనతో కార్టిజోల్ హార్మోన్ మోతాదులూ పెరుగుతాయి. ఆకలి, సంతృప్తిని కలగజేసే హార్మోన్ల మధ్య సమతుల్యత లోపించి బరువు పెరిగేలా చేస్తుంది. ఆందోళనతో నిద్ర సరిగా పట్టకపోవటమూ అధిక బరువుకు దారితీస్తుంది.

వ్యసనాలు: ఊబకాయుల్లో కొందరు వ్యసనాలకూ లోబడుతుంటారు. మద్యం తాగటం, మాదక ద్రవ్యాలు తీసుకోవటం వంటివి ఉపశమనం కలిగించకపోగా మరింత బరువు పెరిగేలా చేస్తాయి కూడా.

### చికిత్స తప్పనిసరి

ఊబకాయంతో పాటు మానసిక సమస్యలతో బాధపడేవారు తాత్సారం చేయరాదు. నిపుణుల సలహాతో తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. మానసిక సమస్యలు తగ్గితే బరువు కూడా తగ్గుముఖం పడుతుందని గుర్తించాలి.

కౌన్సెలింగ్ ప్రధానం: మానసిక సమస్యల నుంచి బయటపడటానికి కౌన్సెలింగ్ బాగా ఉపయోగపడుతుంది. బాల్యం నుంచి ఎదుర్కొన్న పరిస్థితులు, తమ గురించి తాము ఏమనుకుంటున్నారు? అది ఎంత ఒత్తిడికి దారితీస్తుంది? ఇలాంటి అంశాలను నిపుణులు క్షుణ్నంగా విశ్లేషిస్తారు. అవసరమైన మార్పులు సూచిస్తారు. ప్రేమతో, అనునయంతో మాట్లాడుతూ నమ్మకం, భరోసా కలిగించేందుకు ప్రయత్నిస్తారు. దీంతో ఆత్మవిశ్వాసం ఇనుమడిస్తుంది.

కాగ్నిటివ్ బిహేవియర్ థెరపీ: మానసిక సమస్యలు గలవారు చెడు, విపరీత ఆలోచనలు వచ్చినప్పుడు వాటి గురించి అదే పనిగా చింతిస్తుంటారు. నిజానికది వారి తప్పేమీ కాదు. రసాయనాల ప్రభావంతో ఇలాంటి ధోరణి తలెత్తుతుంటుంది. ఇలాంటివారికి ఆయా సమస్యలను ఎలా అధిగమించాలి? ప్రతికూల ఆలోచనలను సానుకూల ఆలోచనలుగా ఎలా మలచుకోవాలి? అనేవి నేర్పిస్తారు. ఉదాహరణకు- పరిమితికి మించి తినేవారిలో దానికి గల కారణాలను తెలుసుకొని, వాటి నుంచి బయటపడే మార్గాలను సూచిస్తారు. కొందరికి అప్పుడే అన్నీ కావాలనే మనస్తత్వ ధోరణి ఉండొచ్చు. వీరికి ఆయా విషయాల పట్ల ఎక్కువ ఆరాటం, ఉబలాటం ఉంటాయి. ఇలాంటివారికి ఆయా కోరికలను తగ్గించుకునే విధానాలను, వ్యక్తిత్వాన్ని మార్చుకునే పద్ధతులను నేర్పిస్తారు.

అవసరమైతే మందులు: కుంగుబాటుకు చికిత్స చేయకుండా ఊబకాయాన్ని తగ్గించటం సాధ్యం కాదు. ఆహార, వ్యాయామ నియమాలు పాటించినా అంతగా ఫలితం ఉండకపోవచ్చు. ఇలాంటివారికి అసిటొలొప్రామ్, బ్యుప్రొప్రియాన్ వంటి యాంటీడిప్రెసెంట్ రకం మందులు బాగా ఉపయోగపడతాయి. వీటిని కనీసం రెండు వారాలు వాడితే మనసు కుదుటపడుతుంది. ఇవి ఆందోళననూ తగ్గిస్తాయి. ఊబకాయంలో తినటం ఒక వ్యసనంగానూ మారొచ్చు. కాబట్టి వ్యసనాల మాదిరిగానే దీనికీ చికిత్స అవసరం. కొన్నిరోజులు ఎక్కువ కేలరీలు తినకుండా చూడటాన్ని, మంచి అలవాట్లను అలవరచుకోవటాన్ని, వ్యాయామం చేయటాన్ని ప్రోత్సహిస్తారు. వీటితో అంతగా ఫలితం లేకపోతే మందులూ వేసుకోవాల్సి ఉంటుంది. నాల్ట్రిక్సాన్, బ్యుప్రొప్రియాన్ వంటి మందులు తిండి యావను తగ్గిస్తాయి.

### జీవనశైలిని మార్చుకోవాలి

మానసిక సమస్యలను తగ్గించుకోవటానికి ఆలోచనా సరళిని మార్చుకోవటం, పరిస్థితులకు అనుగుణంగా నడచుకోవటం మంచిది. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు వాటి నుంచి తప్పించుకోవటం కన్నా ఎదుర్కొంటూనే పరిష్కరించటం నేర్చుకోవాలి. అప్పుడే ధైర్యం చేకూరుతుంది. ఉదాహరణకు- బాధలో, కోపంతో ఉన్నప్పుడు ఎక్కువగా తింటున్నారనుకోండి. అది నిజమైన ఆకలా? మానసిక పరమైందా? అనేది తెలుసుకోవాలి. నీరు తాగితే ఆకలి తగ్గిందనుకోండి. అది నిజమైన ఆకలి అనుకోవచ్చు. ఒకవేళ నీరు తాగినా, పండు వంటివి తిన్నా ఆకలి తగ్గకపోతే అది చాలావరకూ మానసిక పరమైందని భావించొచ్చు. దీని ఆధారంగా నిజంగా తినాల్సిన అవసరముందా? లేదా? అనేది నిర్ణయించుకోవచ్చు.

ఎప్పుడెప్పుడు ఒత్తిడికి గురవుతున్నారో గుర్తించాలి. దీనికి ఉద్యోగం, కుటుంబ పరిస్థితుల వంటివేవైనా కారణమవు తున్నాయేమో తెలుసుకోవాలి. ఆయా కారణాలను గుర్తిస్తే, వాటికి దూరంగా ఉండటం తేలికవుతుంది. ఒకవేళ వాటికి దూరంగా ఉండలేకపోతే ఎలా ఎదుర్కోవాలో, ఉన్న పరిస్థితులను ఎలా తట్టుకోవాలో నేర్చుకోవాలి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీంతో మనసుకు ఉల్లాసం కలిగించే ఎండార్ఫిన్లు విడుదలవుతాయి.

ఆలోచనలు చాలా ఎక్కువగా ఉన్నవారికి, ఇబ్బందులు ఎక్కువగా ఉన్నవారికి యోగా మేలు చేస్తుంది. ఆలోచనలు తక్కువగా ఉన్నవారికైతే ధ్యానంతో ఎక్కువ ప్రశాంతత లభిస్తుంది. ఆయా వ్యక్తులను బట్టి ఇలాంటి ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించాల్సి ఉంటుంది.

ఎప్పుడెప్పుడు ఎంతెంత తింటున్నారో రాసుకోవటమూ మేలు చేస్తుంది. కొందరు స్నేహితులను కలిసినప్పుడు ఎక్కువగా తింటుండొచ్చు. ఇలాంటివారు భోజనం వేళల్లో స్నేహితులను కలవకుండా చూసుకోవాలి. ఉదయం అల్పాహారం లేదా మధ్యాహ్నం భోజనం చేశాక కలిసేలా చూసుకోవచ్చు. చిన్న జాగ్రత్తలయినా ఎంతో మేలు చేస్తాయి.

## మధుమేహ మందులు మానెయ్యొద్దు

మధుమేహం (డయాబిటిస్) దీర్ఘకాల సమస్య. ఆహార, విహారాల్లో జాగ్రత్తలు పాటించటంతో పాటు క్రమం తప్పకుండా మందులేసుకోవటమూ తప్పనిసరి. కానీ కొందరు అంతా బాగానే ఉందనే భావనతో మందులు మానేస్తుంటారు. మందులు తీసుకోవటం వల్లనే గ్లూకోజు మోతాదులు నియంత్రణలో ఉన్నాయని తెలుసుకోలేరు. మధుమేహం వెనక్కి మళ్లిందనీ భావిస్తుంటారు. నిజానికి మధుమేహం వెనక్కి మళ్లటమనేది కొద్దిమందిలోనే.. అదీ జబ్బు నిర్ధరణ అయిన తొలి సంవత్సరాల్లోనే



కచ్చితంగా జీవనశైలిని పాటించటం, బరువు తగ్గటం, మందులు వేసుకోవటం మూలంగా సాధ్యమవుతుంది. గ్లూకోజు నియంత్రణలో లేకపోయినా చాలామందిలో పైకి ఎలాంటి ఇబ్బందులూ కనిపించవు. దీంతో అంతా బాగానే ఉందనుకోవటం పొరపాటు. ఉన్నట్టుండి మందులు ఆపేస్తే గ్లూకోజు మోతాదులు వేగంగా పెరుగుతాయి. ఇన్‌ఫెక్షన్లు, రక్తంలో ఆమ్లాలు పోగుపడే (డయాబిటిక్ కీటోఅసిడోసిస్) ముప్పు పెరుగుతుంది. మధుమేహం చడీ చప్పుడు లేకుండా శరీరాన్ని దెబ్బతీస్తుంది. చూపు పోవటం, కిడ్నీ వైఫల్యం, కాళ్లకు పుండ్లు పడి తొలగించే పరిస్థితి రావటం వంటి దీర్ఘకాల విపరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇలాంటి సమస్యలను గుర్తించే సరికే బాగా ఆలస్యమైపోతుంది కూడా. కండర మోతాదు, బరువు, ఒంట్లో నీటిశాతం తగ్గుతాయి.

## కళ్లు హాయిగా..

కళ్లు అలసినట్టు, పొడిబారినట్టు అనిపిస్తోందా? నొప్పి పుడుతున్నాయా? ఇలాంటి లక్షణాలకు చాలా కారణాలే ఉండొచ్చు. అన్నింటికన్నా ముఖ్యమైంది కళ్లను అతిగా వాడటం. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్ల వంటి పరికరాల తెరలను మరీ ఎక్కువసేపు చూడటం కళ్లను ఒత్తిడికి గురిచేస్తాయి. వయసు మీద పడుతుండటమూ కారణం కావొచ్చు. మరి ఉపశమనం పొందటమెలా?



కళ్లకు అసౌకర్యం కలిగించే ముఖ్య కారణాల్లో ఒకటి రెప్పలు ఆడించకపోవటం. చదవటం, కంప్యూటర్‌తో పనిచేయటం వంటి సందర్భాల్లో తదేకంగా చూస్తుంటాం. రెప్పలు ఆడించటమూ తగ్గుతుంది. తగినంతగా రెప్పలు ఆడకపోతే కళ్లు పొడి బారతాయి. అసౌకర్యం కలుగుతుంది. కొందరికి కళ్లు పొడిబారే ముప్పు కాస్త ఎక్కువగానూ ఉంటుంది. ముఖ్యంగా 50 ఏళ్లు పైబడ్డవారికి, మహిళలకు, కాంటాక్టు లెన్సులు వాడేవారికిది వచ్చే అవకాశం అధికం. యాంటీహిస్టమిన్ల వంటి కొన్ని రకాల మందులు, కొన్ని జబ్బులూ కళ్లు పొడిబారేలా చేయొచ్చు.

ఫ్యాను నుంచి లేదా కారులో గొట్టాల నుంచి ముఖానికి నేరుగా గాలి తగలటం మూలంగానూ కళ్లు పొడిబారొచ్చు. పొగ, ఈదురుగాలుల వంటివీ ఇందుకు దోహదం చేయొచ్చు. కాబట్టి ఇలాంటి వాటికి దూరంగా ఉండగలిగితే కళ్లు హాయిగా ఉంటాయి.

వయసు మీద పడటమూ కంటి ఒత్తిడికి దారితీస్తుంది. వృద్ధాప్యం ముంచుకొస్తున్నకొద్దీ దగ్గరి వస్తువుల మీద దృష్టి కేంద్రీకరించే సామర్థ్యం తగ్గుతుంది. దీన్నే చత్వారం అంటారు. ఇందులో దృష్టి కేంద్రీకరించటానికి కళ్లు ఎక్కువ శ్రమ పడాల్సి వస్తుంది. దేన్నయినా దగ్గరి నుంచి చూస్తున్నప్పుడు మన కళ్లలోని కండరాలు సంకోచిస్తాయి. ఇతర కండరాల మాదిరిగానే ఇవి ఎక్కువసేపు సంకోచిస్తూ ఉన్నట్టయితే అలసిపోతాయి. క్రమంగా 40ల్లో దగ్గరి వస్తువులను చూడలేని స్థితి వస్తుంది.

పిల్లల్లోనూ: కళ్లు ఒత్తిడికి గురికావటం పెద్దలకే పరిమితం కాదు. అతిగా కళ్లను వాడటం వల్ల పిల్లలోనూ ఇది తలెత్తుతుంది. ఈ విషయాన్ని పిల్లలు చెప్పకపోవచ్చు. బదులుగా బలవంతంగా రెప్పలు కొట్టటం లేదా కళ్లు రుద్దుకోవటం చేస్తుంటారు. ఇప్పుడు ఎక్కువసేపు డిజిటల్ పరికరాల తెరలను చూడటమూ పిల్లల్లో హ్రస్వదృష్టికి కారణమవుతోంది. గత కొన్ని దశాబ్దాలుగా పిల్లల్లో హ్రస్వదృష్టి పెరుగుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఉపశమనమెలా?: కొన్ని తేలికైన జాగ్రత్తలతో కళ్ల అసౌకర్యాన్ని తగ్గించుకోవచ్చు. నిపుణులు 20-20-20 సూత్రాన్ని పాటించాలని చెబుతుంటారు. అంటే ప్రతి 20 నిమిషాలకోసారి కళ్లకు విశ్రాంతి నిచ్చి, 20 మీటర్ల దూరంలో ఉన్న వస్తువులను 20 సెకండ్ల పాటు చూడాలన్నమాట.

డిజిటల్ పరికరాలు, టీవీలను చూస్తున్నప్పుడు తరచూ రెప్పలు ఆడించేలా చూసుకోవాలి.

అరచేతులను కాసేపు రుద్దుకొని, వెంటనే కళ్ల మీద పెట్టుకుంటే కొద్దిగా అలసట తగ్గుతుంది.

పిల్లలను ఆరుబయట ఆడుకోనివ్వటమూ మేలే. దీంతో దూరంగా ఉండే వస్తువులను ఎక్కువగా చూస్తారు. కళ్లకు హాయి కలుగుతుంది. ఇది హ్రస్వదృష్టి తగ్గటానికీ తోడ్పడుతుంది.

కళ్లు పొడిబారినప్పుడు కృత్రిమ కన్నీటి చుక్కలను వేసుకోవచ్చు. దీంతో కళ్లలో తడి మెరుగవుతుంది.

ఇంట్లో గాలి మరీ పొడిబారకుండా చూసుకోవాలి. వీలైతే హ్యూమిడిఫయర్ పెట్టుకోవాలి.

## తల్లీ.. గుండె పదిలం

మానసిక ఒత్తిడి, అనారోగ్యకర ఫాస్ట్‌ఫుడ్ తినటం పెరగటం, శారీరక శ్రమ లేకపోవటం, వ్యాయామం చేయకపోవటం వంటివి ఇటీవల ఆరోగ్యానికి పెద్ద శత్రువులుగా మారు తున్నాయి. ముఖ్యంగా గుండె ఆరోగ్యం దెబ్బతిని ఎంతోమంది హఠాత్తుగా గుండె పోటు బారినపడుతున్నారు. అదీ 30ల్లో, 40ల్లోనే. ఈ నేపథ్యంలో జీవనశైలికి ప్రాధాన్యం పెరుగుతోంది. దీన్ని మెరుగుపరచుకోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవటమనేది అసాధ్యం.

గుండె పోటు మాత్రమే కాదు, అకస్మాత్తుగా గుండె స్తంభించటమూ (కార్డియాక్ అరెస్ట్) మహిళలకు శాపంగా మారుతోంది. నలభై ఏళ్లలోపు అకస్మాత్తుగా గుండె జబ్బుతో మరణిస్తున్న మహిళల్లో మూడింటి ఒకరికి గుండె స్తంభించటమే కారణమవుతోంది. గుండె కొట్టుకోకపోవటం వల్ల రక్త సరఫరా నిలిచిపోయి స్పృహ తప్పుతారు. ఇది నిమిషాల్లోనే ప్రాణం మీదికి తెస్తుంది. అదృష్టం కొద్దీ కొందరికి కొన్ని గంటల ముందుగా ఛాతీనొప్పి, ఆయాసం, వికారం, వాంతి, తల తేలినట్టు అనిపించటం, నిస్సత్తువ వంటి హెచ్చరిక సంకేతాలు కనిపిస్తుంటాయి. వీటిని నిర్లక్ష్యం చేయటానికి లేదు. మహిళల విషయంలోనైతే మరింత జాగ్రత్త అవసరం. ఎందుకంటే మగవారిలో, ఆడవారిలో ఈ హెచ్చరిక సంకేతాలు భిన్నంగా ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. మగవారు చాలావరకూ ఛాతీనొప్పికి గురవుతుంటే ఆడవారిలో ప్రధానంగా ఆయాసం తలెత్తుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. కొందరికి వికారం, వాంతి, నిస్సత్తువ వంటివీ ఉండొచ్చు. ఇవి అస్పష్టంగా ఉండటం వల్ల చాలామంది నీరసమనో, బలహీనతనో పొరపడు తుంటారు. మహిళల్లో గుండెజబ్బును తొలిదశలో గుర్తించలేపోవటానికి ఇదీ ఒక కారణమే. అందువల్ల గుండె ఆరోగ్యం విషయంలో మహిళల్లో మరింత అప్రమత్తత అవసరం.



### జీవనశైలికి ప్రాధాన్యం

ఇంటి, ఆఫీసు పనుల్లో పడిపోయి చాలామంది మహిళలు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోరు. ఇది తగదు. జీవనశైలికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. సమతులాహారం తినాలి. పండ్లు, తాజా కూరగాయలు, ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవాలి. దంపుడు బియ్యం వంటి నిండు గింజ ధాన్యాలు వాడుకోవాలి. ఇంటి పనిని వ్యాయామంగా పరిగణించరాదు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇటీవల మహిళల్లోనూ పొగ, మద్యం అలవాట్లు ఎక్కువవుతున్నాయి. పొగ తాగే అలవాటుంటే వెంటనే మానెయ్యాలి. మద్యం జోలికి వెళ్లకపోవటం ఉత్తమం. ఒకవేళ అలవాటుంటే పరిమితి మించనీయొద్దు. దీర్ఘకాల ఒత్తిడి, ఆందోళన గుండె మీద విపరీత ప్రభావం చూపుతాయి. కాబట్టి మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. యోగా, ధ్యానం మేలు చేస్తాయి.

వాయు కాలుష్యం, వాతావరణ వేడి కూడా గుండెజబ్బు ముప్పు పెరిగేలా చేస్తున్నాయని గుర్తించాలి. హైబీపీ గలవారికైతే అధిక ఉష్ణోగ్రతలు మరింత చేటు చేస్తాయి. వాతావరణంలో ఉష్ణోగ్రత పెరిగినప్పుడు శరీరం ఒంట్లోంచి వేడిని వెళ్లగొట్టటానికి రక్తనాళాలను విప్పారేలా చేస్తుంది. దీంతో గుండె మీద అదనపు భారం పడుతుంది. అప్పటికే అధిక రక్తపోటు వంటి సమస్యలుంటే ఇంకా హాని కలుగుతుంది. అందువల్ల ఒంట్లో నీటి శాతం తగ్గకుండా తగినంత నీరు తాగాలి. ద్రవాలు తీసుకోవాలి. వీలైనంత వరకూ ఎక్కువ వేడికి గురికాకుండా చూసుకోవాలి.

అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, అధిక బరువు, మధుమేహం వంటి గుండెజబ్బు ముప్పు కారకాలను కచ్చితంగా అదుపులో ఉంచుకోవాలి.

మొత్తమ్మీద గుండెజబ్బు, ముప్పు కారకాలు, హెచ్చరిక సంకేతాల విషయంలో మహిళలు అవగాహన పెంచుకోవటం తప్పనిసరని గుర్తించాలి. ముఖ్యంగా నలభై ఏళ్లలోకి అడుగుపెట్టిన తర్వాత అంతా బాగానే ఉంది కదా అనుకోవద్దు. తరచూ డాక్టర్‌ను సంప్రదించి, అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి.

## పొగ మానితే ఆయుష్షు

గుండె జబ్బు గలవారు పొగ తాగటం మానేస్తే మరణంతో పాటు గుండెపోటు ముప్పు 44% వరకూ తగ్గుతున్నట్టు ఫ్రెంచి పరిశోధకులు గుర్తించారు. గుండె రక్తనాళాల్లో పూడికల జబ్బు నిర్ధరణ అయ్యాక ఎప్పుడు పొగ అలవాటు మానేసినా ఈ ఫలితం కనిపిస్తుండటం గమనార్హం. పొగ తాగే అలవాటు గలవారికి ఏటా



అదనంగా 8% గుండెపోటు ముప్పు పెరుగుతోందని పరిశోధకులు చెబుతున్నారు. అయితే పొగ తాగటం తగ్గిస్తే మాత్రం పెద్దగా ఫలితం కనిపించడం లేదు. అందువల్ల వీలైనంత త్వరగా పొగ మానెయ్యటమే మంచిదని.. జబ్బు నిర్ధరణ అయిన తొలి ఏడాదిలోనే మానేసేలా కౌన్సెలింగ్ ఇవ్వటం మంచిదని పరిశోధకులు సూచిస్తున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy